


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 220 | శనివారం 15 - 08 -2026 | పేజీలు : 12 | వెల-3 | No: KNL/3-77(D)/2026-2028


## రాష్ట్రపతి ప్రసంగం దేశ బలానికి నిదర్శనం: ప్రధాని మోదీ



## హద్దులు దాటొద్దు, భాష జాగ్రత్త!



- సోషల్ మీడియా వాడకంపై జనసేన శ్రేణులకు పవన్ కల్యాణ్ మార్గదర్శకాలు
- వ్యక్తిగత దూషణలు, అసభ్య పదజాలం వాడొద్దని స్పష్టం
- కూటమి ప్రభుత్వ స్ఫూర్తికి అనుగుణంగా వ్యవహరించాలని సూచన
- పార్టీ క్రమశిక్షణ, అంతర్గత విషయాలపై 9 కీలక మార్గదర్శకాలు జారీ

2లో

సోషల్ మీడియా వేదికగా తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు అనుసరించాల్సిన వైఖరిపై జనసేన పార్టీ అధ్యక్షుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మరోసారి కీలక మార్గదర్శకాలు జారీ చేశారు.

## రాహుల్ గాంధీకి భారీ ఊరట..

- క్రిమినల్ కేసు, దిగువ కోర్టు సమన్లు రద్దు
- యూపీ ప్రభుత్వం అనుమతి తీసుకోలేదని గుర్తించిన సుప్రీం - 2022 భారత్ జోడో యాత్రలో రాహుల్ వ్యాఖ్యలు
- 153ఏ, 505 సెక్షన్ల కింద దిగువ కోర్టు సమన్లు
- ప్రభుత్వ అనుమతి తీసుకోలేదంటూ కేసును కొట్టివేసిన సుప్రీంకోర్టు

2లో



## 'ఇంకా ఎప్పుడు ఎదుగుతావ్ రాహుల్?

### కాంగ్రెస్ అగ్రనేత 'హగ్' జోక్‌పై బీజేపీ ఫైర్

- మోదీ విదేశాంగ విధానం 'ఆలింగనాలకే' పరిమితమైందన్న రాహుల్
- రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ తీవ్ర విమర్శలు
- 'ఎప్పుడు ఎదుగుతావ్?' అంటూ ప్రహ్లాద్ జోషి కౌంటర్
- ప్రతిపక్ష నేత హోదాకు ఆ భాష తగదన్న బాన్సురీ స్వరాజ్
- రాహుల్ వ్యాఖ్యలు రాజకీయ చర్చ స్థాయిని దిగజార్చాయన్న బీజేపీ

2లో





## పోలవరం పనులు వేగవంతం చేయాలి

### 89.9 శాతం సివిల్ పనులు పూర్తి

- పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటికి ప్రాధాన్యత
- వాటర్ మూమెంట్ ప్లాన్ ప్రకారమే నీటి నిర్వహణ
- నెలవారీ లక్ష్యాలతో ప్రాధాన్యతా ప్రాజెక్టులు పూర్తి
- డేటా సెంటర్లకు నీటి సరఫరాపై దుష్ప్రచారం
- అన్నమయ్య ప్రాజెక్టు ఆయకట్టుకు నీరిచ్చే అంశంపై అధ్యయనం
- జలవనరుల శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

2లో

అమరావతి, ఛీఫ్‌బ్యూరో నందిపత్రిక

రాష్ట్రంలో వాటర్ మూమెంట్ ప్లాన్ ప్రకారమే నీటి నిర్వహణ చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి అవసరాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం లోటు వర్షపాతం పరిస్థితుల నేపథ్యంలో రిజర్వాయర్లు, చెరువుల్లో నీటి నిల్వల్ని, భూగర్భ జలాలను సద్వినియోగం చేసుకునేలా కార్యాచరణ ఉండాలని సూచించారు. రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం జల వనరుల శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. పోలవరం, వెలిగొండ ప్రాజెక్టు పనుల పురోగతి, ప్రాధాన్యతా క్రమంలో చేపట్టనున్న 36 ప్రాజెక్టులు, రాష్ట్రంలోని రిజర్వాయర్లలో నీటి నిల్వలు, నీటి విడుదల, తాగు నీటి సరఫరా నిర్వహణ ప్రణాళిక, జలధార–జలహారతి కార్యక్రమాల అమలుపై సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. పోలవరం ప్రాజెక్టులో ఇప్పటి వరకూ 89.9 శాతం మేర సివిల్ పనులు పూర్తి అయ్యాయని అధికారులు వివరించారు. పోలవరం ఎడమ కాలువ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నట్టు

## ఫైర్ ఫైటర్స్‌కు ఆధునిక వాహనాలు



సీడ్ యాక్సెస్ రోడ్డులో ప్రారంభించిన సీఎం చంద్రబాబు

- రూ.40 కోట్ల విలువైన 58 అధునాతన ఫైర్ వాహనాలకు జెండా ఊపిన సీఎం చంద్రబాబు
- వీటిలో ఫైర్ ఫైటింగ్ వాహనాలు, వాటర్ బౌజర్లు, క్విక్ రెస్పాన్స్ వెహికల్స్ ఉన్నాయి
- మూడు దశల ఆధునీకరణ ప్రణాళికలో భాగంగా రెండో విడతలో ఈ వాహనాల కొనుగోలు
- ప్రమాదాలకు వేగంగా స్పందించి ఆస్తి, ప్రాణనష్టాన్ని తగ్గించడమే ప్రధాన లక్ష్యం

2లో



ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక శాఖను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. రాజధాని అమరావతిలోని సీడ్ యాక్సెస్ రోడ్డులో శుక్రవారం నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు రూ.40 కోట్ల విలువైన 58 అధునాతన అగ్నిమాపక వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. రాష్ట్రంలో అగ్నిప్రమాదాలు, ఇతర అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు మరింత వేగంగా, సమర్థవంతంగా స్పందించడమే లక్ష్యంగా ఈ ఆధునీకరణ చేపట్టారు.

## రేషన్ కార్డులపై 'స్మార్ట్' రాజకీయం..



### మోదీ ఫొటో ఎందుకు లేదంటూ బీజేపీ ఫైర్!

- ఆగస్టు15నస్మార్ట్‌రేషన్‌కార్డులపంపిణీ
- సంగారెడ్డిలో కార్యక్రమాన్ని ప్రారంభించనున్న సీఎం రేవంత్‌రెడ్డి
- కార్డుపై రేవంత్, ఉత్తమ్ ఫొటోలు మాత్రమే
- మోదీ ఫొటో లేకపోవడంపై బీజేపీ ఆగ్రహం
- కేంద్రం బియ్యం ఇస్తున్నప్పుడు ప్రధాని ఫొటో ఎందుకు లేదని ప్రశ్న

2లో

తెలంగాణలో కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి రంగం సిద్ధమైంది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15న సంగారెడ్డి వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో మంత్రులు, ప్రజాప్రతినిధులు కార్డులు పంపిణీ చేయనున్నారు. అయితే పంపిణీకి ముందే కార్డులపై

## అంతరిక్షంలో భారత్ దూకుడు..



- ప్రపంచ అంతరిక్ష మార్కెట్‌లో భారత్ వాటా 10 శాతానికి చేరే అవకాశం - ఐదేళ్ల నుంచి ఏడేళ్లలో ఐదు రెట్లు వృద్ధి అంచనా - ప్రైవేటు అంతరిక్ష రంగం వేగంగా ఎదుగుతోందన్న అమెరికా నివేదిక
- శాటిలైట్, కనెక్టివిటీ రంగాల్లో భారీ అవకాశాలున్నట్లు వెల్లడి
- భారత్-అమెరికా అంతరిక్ష సహకారం మరింత బలోపేతం

2లో

## సీఎం రేవంత్ రెడ్డి భూ కుంభకోణం

### సోదరుడి కంపెనీకి ఐదెకరాలు కేటాయింపు

### లోకాయుక్తలో బిఆర్ఎస్ నేతల ఫిర్యాదు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ భూ కుంభకోణం పై బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు లోకాయుక్తకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ , ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ఎమ్మెల్యే ముఠాగోపాల్ , ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ , ఎమ్మెల్సీ కోటి రెడ్డి , కార్పొరేషన్ మాజీ చైర్మన్ కృష్ణక్, లీగల్ సెల్ అడ్వకేట్ లలిత రెడ్డి, విశ్వేశ్వర్ , కళ్యాణ్ తదితరులు లోకాయుక్త జస్టిస్ ఏ.రాజశేఖర్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. సీఎం తమ్ముడు కొండల్ రెడ్డి 'టెస్సెరాక్ట్' కంపెనీకి నిబంధనలకు విరుద్ధంగా రూ. 200 కోట్ల విలువైన భూములను కేటాయించారని ఆరోపించారు. రంగారెడ్డి జిల్లా రావిర్యాలలో 5 ఎకరాల ప్రజా భూమిని కేవలం రూ. 7 కోట్లకు దారాదత్తం చేశారని విమర్శించారు. ఏరోస్పేస్ కంపెనీ అని చెప్పుకుంటున్న టెస్సెరాక్ట్ చెల్లించిన మూలధనం కేవలం 2లో

## కేంద్ర మంత్రి నడ్డాకి అస్వస్థత..



- ఛాతీలో అసౌకర్యంతో ఎయిమ్స్‌లో చేరిన నడ్డా
- కరోనరీ యాంజియోగ్రఫీ చేసిన వైద్యులు
- ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని వెల్లడి
- కార్డియాలజీ విభాగంలో వైద్యుల పర్యవేక్షణలో ఉన్నట్లు ప్రకటన

2లో

కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా అస్వస్థతకు గురయ్యారు. దీంతో గురువారం సాయంత్రం ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చేరారు. వైద్యులు ఆయనకు కరోనరీ యాంజియోగ్రఫీ నిర్వహించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని ఎయిమ్స్ వెల్లడించింది.

## నీరే మాకు ఆధారం.. భారత్ ఏకపక్ష నిర్ణయాలను అడ్డుకుంటాం



- సింధు నదీ జలాల వివాదంపై షెహబాజ్ షరీఫ్ ఘాటు వ్యాఖ్యలు
- పాకిస్థాన్‌కు వచ్చే నీటి ప్రవాహాన్ని అడ్డుకుంటే తమ దేశం సహించదని వ్యాఖ్య

2లో

## బీసీసీఐలో భారీ మార్పులు.. డైరెక్టర్ ఆఫ్ క్రికెట్‌గా వీవీఎస్ లక్ష్మణ్?

- సెప్టెంబర్ ఏజీఎంలో అధికారిక ప్రకటనకు అవకాశం
- చీఫ్ సెలక్టర్ అగార్కర్ పదవీకాలంపైనా త్వరలో నిర్ణయం
- గతంలో హెడ్ కోచ్ పదవిని తిరస్కరించిన లక్ష్మణ్

2లో



# రేషన్ కార్డులపై 'స్మార్ట్' రాజకీయం..

రాజకీయ వివాదం మొదలైంది.కార్డుపై ఇద్దరి ఫొటోలే.. ప్రభుత్వం విడుదల చేసిన స్మార్ట్ రేషన్ కార్డు నమూనాలో సీఎం రేవంత్‌రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఫొటోలు ఉన్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ ఫొటో లేకపోవడంపై బీజేపీ నేతలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. రేషన్ బియ్యంలో కేంద్రం కీలకంగా నిధులు సమకూరుస్తున్నప్పుడు ప్రధాని ఫొటో ఎందుకు పెట్టలేదని ప్రశ్నిస్తున్నారు.

**బీజేపీ నేతల ఆగ్రహం** ఎంపీ ధర్మపురి అర్వింద్ తీవ్ర విమర్శలు చేశారు. కేంద్రం అందిస్తున్న రేషన్ బియ్యంపై రాష్ట్ర ప్రభుత్వం తమ ప్రచారం కోసం సీఎం, మంత్రి ఫొటోలు పెట్టుకోవడం ఏంటని ప్రశ్నించారు. పేదలకు ఉచిత బియ్యం అందించడంలో కేంద్రం పాత్రను గుర్తించాలని డిమాండ్ చేశారు.

**'కార్డుల పంపిణీ ఆపాలి'** మరో ఎంపీ ఈటల రాజేందర్ కూడా కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. భవిష్యత్తులో ప్రభుత్వం మారితే మళ్లీ కొత్త కార్డులు ఇవ్వాల్సిన పరిస్థితి వస్తుందని వ్యాఖ్యానించారు. ఎంపీ రఘునందన్‌రావు సైతం ప్రధాని ఫొటో లేకుండా కార్డుల పంపిణీ నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

**సంగారెడ్డి సభపై ఉత్కంఠ** ఒక్కో లబ్ధిదారుడికి అందే ఆరు కిలోల బియ్యంలో ఐదు కిలోలు కేంద్రం ఇస్తోందని రఘునందన్‌రావు పేర్కొన్నారు. మోదీ ఫొటో లేకపోవడం కేంద్రాన్ని అవమానించడమేనని ఆరోపించారు. సంగారెడ్డి సభలో నిరసనల నేపథ్యంలో ఏదైనా అవాంఛనీయ ఘటన జరిగితే బీజేపీని బాధ్యులను చేయొద్దని హెచ్చరించారు. దీంతో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం రాజకీయంగా ఆసక్తి రేపుతోంది.

# అంతరిక్షంలో భారత్ దూకుడు..

అంతరిక్ష రంగంలో భారత్ దూసుకెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం ప్రపంచ అంతరిక్ష మార్కెట్‌లో భారత్ వాటా రెండు శాతం కంటే తక్కువగా ఉంది. వచ్చే ఐదేళ్ల నుంచి ఏడేళ్లలో ఇది ఏకంగా 10 శాతానికి చేరొచ్చని అమెరికా వాణిజ్య శాఖ అంచనా వేసింది. అంటే ప్రస్తుత వాటాతో పోలిస్తే దాదాపు ఐదు రెట్లు పెరగనుంది. అమెరికా వాణిజ్య శాఖకు చెందిన 'ఇంటర్నేషనల్ ట్రేడ్ అడ్మినిస్ట్రేషన్' విడుదల చేసిన ఆగస్టు 'ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ ఎక్స్‌పోర్టర్ అలర్ట్'లో ఈ వివరాలను వెల్లడించింది. భారత్ అంతరిక్ష రంగాన్ని 'మార్కెట్ ఆఫ్ ద మంత్'గా గుర్తించింది. దేశంలో ప్రైవేటు అంతరిక్ష రంగం వేగంగా విస్తరిస్తోందని పేర్కొంది. ప్రైవేటు రంగానికి మరిన్ని అవకాశాలు కల్పించేలా భారత్ తీసుకుంటున్న విధానపరమైన చర్యలు ఈ వృద్ధికి దోహదపడతాయని అమెరికా వాణిజ్య శాఖ తెలిపింది. ఉపగ్రహ వ్యవస్థలు, ఆధునిక అంతరిక్ష ప్రయోగాలు, కనెక్టివిటీ, తయారీ, ఇతర సాంకేతిక రంగాల్లో అమెరికా సంస్థలకు భారత్‌లో భారీ అవకాశాలు ఉన్నాయని పేర్కొంది. అంతరిక్ష రంగంలో భారత్-అమెరికా సహకారం కూడా వేగంగా పెరుగుతోంది. 1963లో భారత్ తొలి రాకెట్ ప్రయోగించినప్పటి నుంచే ఈ బంధం కొనసాగుతోంది. ప్రస్తుతం శాస్త్రీయ మార్పిడి, సంయుక్త ప్రాజెక్టులు, సాంకేతిక సహకారం వరకు విస్తరించింది. నాసా, అమెరికా సంస్థలు ఇస్రోకు సాంకేతికత, పరికరాల పరంగా సహకరిస్తున్నాయి. భారత్‌కు చెందిన అంతరిక్ష స్టార్టప్‌లు కూడా అమెరికాలో తమ కార్యకలాపాలు, తయారీ సామర్థ్యాన్ని విస్తరించేందుకు ప్రయత్నిస్తున్నాయని నివేదిక తెలిపింది. మార్కెట్ ప్రవేశం, ప్రభుత్వ కొనుగోళ్లు, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, ఎగుమతి నియంత్రణలపై ఉన్న అడ్డంకులను తొలగించేందుకు ఇరు దేశాలు కలిసి పనిచేస్తున్నాయి. సెప్టెంబర్ 7 నుంచి 9 వరకు బెంగళూరులో జరగనున్న స్పేస్ ఎక్స్‌పోలో అమెరికా సంస్థలు పాల్గొనాలని ఆ దేశ వాణిజ్య శాఖ సూచించింది. ఈ కార్యక్రమం ద్వారా అంతరిక్ష రంగంలో భారత్-అమెరికా వాణిజ్య సంబంధాలు మరింత బలపడే అవకాశం ఉంది.

# సిఎం రేవంత్ రెడ్డి భూ కుంభకోణం

రూ. లక్ష మాత్రమేనని, టెస్సెరాక్ట్ కంపెనీ అధికారిక బోర్డు నివేదిక ప్రకారం కంపెనీలో ఉద్యోగుల సంఖ్య 'సున్నా' అని తేలిందని దాసోజు శ్రావణ్ ఆరోపించారు. నివాస ఎ÷-లాట్ అడ్రస్‌తో నడుస్తున్న కంపెనీకి రూ. 200 కోట్ల విలువైన డిఫెన్స్ భూములు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలదీయడంతో రాత్రికి రాత్రే వెబ్‌సైట్‌లో వివరాలను మార్చేశారని తెలిపారు. సీఎం సోదరుడు కొండల్ రెడ్డి చైర్మన్‌గా, సీఎం మేనల్లుడు నయన్ రెడ్డి సీఈవోగా ఉన్నారని లోకాయుక్తకు ఆధారాలు సమర్పించామ ని వెల్లడించారు. మంత్రి శ్రీధర్ బాబు అసెంబ్లీలో అబద్దాలు చెబితే, కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ భూ కేటాయింపులను స్వయంగా ఒప్పుకున్నారని వివరించారు. రికార్డుల్లో కొండల్ రెడ్డి పేరు లేకుండా బినామీలను పెట్టారని ఆరోపించారు. కర్ణాటక 'ముడా' తరహాలోనే తెలంగాణలో టెస్సెరాక్ట్ భూ కుంభకోణం సాగిందని దుయ్యబట్టారు. టెస్సెరాక్ట్ భూ కేటాయింపులను వెంటనే నిలిపివేసి రద్దు చేయాలని , సీఎం రేవంత్ రెడ్డి పాత్రపై విచారణ కోసం నివేదికను గవర్నర్‌కు పంపాలని డిమాండ్ చేశారు. మంత్రి శ్రీధర్ బాబు, టీజీఐఐసీ అధికారులపై అవినీతి నిరోధక చట్టం, బీఎన్ఎస్ సెక్షన్ల కింద విచారణకు బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.

# కేంద్ర మంత్రి నడ్డాకి అస్వస్థత..

ఎయిమ్స్ కార్డియాలజీ విభాగంలో నడ్డా చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం ఆయన వైద్యుల పర్యవేక్షణలోనే ఉన్నారు. అస్వస్థతకు కారణాలపై వైద్యులు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి తెలిపింది. ఆగస్టు 13 సాయంత్రం నడ్డాకు అస్వస్థతగా అనిపించడంతో పరీక్షలు నిర్వహించినట్లు ఎయిమ్స్ అధికారిక ప్రకటనలో పేర్కొంది. ఇందులో భాగంగానే కరోనరీ యాంజియోగ్రఫీ చేసినట్లు తెలిపింది. ప్రస్తుతం నడ్డా ఆరోగ్యం నిలకడగా ఉందని స్పష్టం చేసింది. మరికొంత సమయం వైద్యుల పర్యవేక్షణలో ఉంచిన తర్వాత తదుపరి నిర్ణయం తీసుకుంటామని తెలిపింది.

# నీరే మాకు ఆధారం.. భారత్ ఏకపక్ష నిర్ణయాలను అడ్డుకుంటాం

సింధు నదీ జలాల ఒప్పందం వివాదంపై భారత్‌ను ఉద్దేశించి పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మరోసారి ఘాటు వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్‌కు నీరే ప్రధానమైన జీవనాధారమని, నదీ జలాల విషయంలో తమ దేశానికి వర్తించే హక్కులపై రాజీ పడే ప్రసక్తి లేదని ఆయన తేల్చి చెప్పారు. ఇస్లామాబాద్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో షెహబాజ్ షరీఫ్ మాట్లాడుతూ... సింధు నదీ జలాల ఒప్పందంలో మార్పులు చేయడం కానీ, పాకిస్థాన్‌కు వచ్చే నీటి ప్రవాహాన్ని అడ్డుకోవడం లేదా డైవర్ట్ చేయడం కానీ చేస్తే దాన్ని తమ దేశం ఏమాత్రం సహించదని స్పష్టం చేశారు. తమకు 'నీరే రెడ్ లైన్' అని, ఈ విషయంలో భారత్ ఏకపక్ష నిర్ణయాలు తీసుకోకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం భారతదేశం సింధు నదీ జలాల ఒప్పందాన్ని సవరించాలని లేదా పునఃసమీక్షించాలని కోరుతూ పాకిస్థాన్‌కు నోటీసులు పంపిన నేపథ్యంలో ఈ పరిణామాలు చోటుచేసుకున్నాయి. 60 ఏళ్ల నాటి ఈ ఒప్పందంలో మార్పులు తెచ్చేందుకు భారత్ చేస్తున్న ప్రయత్నాలను పాకిస్థాన్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. తమ నీటి హక్కులను కాపాడుకోవడానికి దౌత్యపరంగా, చట్టపరంగా అన్ని వేదికలపైనా పోరాడతామని షరీఫ్ పేర్కొన్నారు.

# మహనీయుల స్ఫూర్తితోనే కాంగ్రెస్ ప్రభుత్వ పాలన

బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, పూలే దంపతుల ఆశయాల సాధనకు కంకణబద్ధులై పని చేస్తున్నామని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్‌లో మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రసంగించారు. సామాజిక అసమానతలను పారద్రోలి, అనగారిన వర్గాలు ఆత్మగౌరవంతో బతకాలనే లక్ష్యంతో జీవితాంతం కృషి చేసిన మహానుభావులు పూలే దంపతులని ఆయన కొనియాడారు. వారి విగ్రహాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఆవిష్కరించుకోవడం మనందరి అదృష్టమని పేర్కొన్నారు. ఈ విగ్రహాల ఆవిష్కరణ ద్వారా బలహీన వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్న స్పష్టమైన సందేశాన్ని ఇచ్చామన్నారు. పూలే ఆశయాలను కేవలం మాటలకే పరిమితం చేయకుండా ఆచరణలో అమలు చేస్తున్న ఏకైక ప్రజా ప్రభుత్వం తమదేనని ఆయన ఉద్ఘాటించారు. బీసీల రిజర్వేషన్ల అమలుకు శాస్త్రీయమైన గణాంకాలు అవసరమని గతంలో అనేకసార్లు న్యాయస్థానాలు చెప్పినప్పటికీ, గతంలో ఏ ప్రభుత్వమూ ఆ సాహసం చేయలేదన్నారు. కానీ, దేశంలో మరే రాష్ట్రం చేయని విధంగా తెలంగాణలో శాస్త్రీయంగా కులగణన (సోషియో, ఎకనామిక్, పొలిటికల్ సర్వే) చేపట్టి దేశానికే ఆదర్శంగా నిలిచామని గుర్తుచేశారు. ఈ సర్వే ద్వారా రాష్ట్రంలో బలహీన వర్గాలు 56 శాతం ఉన్నారని తేల్చామని, ఈ శాస్త్రీయ గణాంకాల ఆధారంగానే స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయబోతున్నామని స్పష్టం చేశారు. త ప్రభుత్వ హయాంలో జ్యోతిరావు పూలే ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లను కేవలం 300 మందికే ఇస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఆ సంఖ్యను 700లకు పెంచినట్లు తెలిపారు.

# బీసీసీఐలో భారీ మార్పులు.. డైరెక్టర్ ఆఫ్ క్రికెట్‌గా వీవీఎస్ లక్ష్మణ్?

భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) పాలనా వ్యవస్థలో కీలక మార్పులకు రంగం సిద్ధమవుతోంది. భారత మాజీ క్రికెటర్, ప్రస్తుతం బెంగళూరులోని 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' (సీవోఈ) అధిపతిగా ఉన్న వీవీఎస్ లక్ష్మణ్‌కు పదోన్నతి లభించనుంది. అతడిని 'డైరెక్టర్ ఆఫ్ క్రికెట్' అనే కొత్త, శక్తిమంతమైన పదవిలో నియమించేందుకు బోర్డు కసరత్తు చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. సెప్టెంబర్‌లో జరగనున్న బీసీసీఐ వార్షిక సర్వసభ్య సమావేశంలో (ఏజీఎం) దీనిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశాలున్నాయి. ప్రస్తుతం లక్ష్మణ్ సీవోఈ (గతంలో జాతీయ క్రికెట్ అకాడమీ) హెడ్‌గా ఆటగాళ్ల పునరావాసం, శిక్షణ వంటి బాధ్యతలు చూస్తున్నాడు. 'డైరెక్టర్ ఆఫ్ క్రికెట్'గా నియమితులైతే, ఆయన పరిధి మరింత విస్తృతం కానుంది. సీనియర్ పురుషుల, మహిళల జట్ల వ్యూహరచన, జాతీయ సెలక్షన్ కమిటీతో సమన్వయం, జూనియర్ స్థాయి నుంచి సీనియర్ స్థాయి వరకు ఆటగాళ్ల ప్రగతిని పర్యవేక్షించడం వంటి కీలక అధికారాలు ఆయన చేతికి వస్తాయి. ఇదే సమయంలో, చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ పదవీకాలం కూడా సెప్టెంబర్‌తో ముగియనుంది. ఆయన పదవీకాలాన్ని 2027 జూన్ వరకు పొడిగించాలా? లేక కొత్త వారిని నియమించాలా? అనే అంశంపై కూడా బీసీసీఐ చర్చిస్తోంది. గౌతమ్ గంభీర్ నేతృత్వంలోని కొత్త కోచింగ్ బృందంతో సమన్వయం కోసం లక్ష్మణ్ లాంటి అనుభవజ్ఞుడి సేవలు అవసరమని బోర్డు భావిస్తున్నట్లు సమాచారం. గతంలో రాహుల్ ద్రవిడ్ తర్వాత టీమిండియా హెడ్ కోచ్ పదవిని చేపట్టాలని బీసీసీఐ కోరినప్పటికీ, లక్ష్మణ్ సున్నితంగా తిరస్కరించాడు. బెంగళూరులోని నూతన సీవోఈ ప్రాజెక్టుపై దృష్టి సారించేందుకే ఆయన ఆ నిర్ణయం తీసుకున్నాడు. ఇప్పుడు ఆ ప్రాజెక్టు గాడిన పడటంతో, ఆయన అనుభవాన్ని విస్తృత స్థాయిలో ఉపయోగించుకునేందుకు బీసీసీఐ సిద్ధమైంది.

# దేశవిభజన ఒక చీకటి అధ్యాయం !

స్వాతంత్ర్యం తెచ్చామని కాంగ్రెస్ నేతలు ఇప్పటికీ చంకలు గుద్దుకుంటుంటారు. స్వాతంత్ర్య పోరాటంలో తామే పాల్గొన్నామన్న భావన వ్యాప్తి చేయడం ద్వారా రాజకీయ లబ్ది పొందాలనుకుంటారు. నిజానికి ఎందరో మహానుభావులు ఉద్యమించారు. లక్షల మంది అసువులు బాసారు. అన్నింటికి మించి కాంగ్రెస్ చేసిన దుర్మార్గం కారణంగా దేశం రెండు ముక్కలయ్యింది. లక్షలాది మంది శవాల మీద జెండా ఎగరేశారు. ఓ రకంగా ఆగస్ట్ 14 , 1947 కాళరాత్రి అని చెప్పకతప్పదు. 1947 ఆగస్టు 14 ఉదయం. ఒకవైపు కరాచీలో పాక్ అనే కొత్త దేశం పురుడుపోసుకుంటోందన్న సంబరాలు, మరోవైపు ఢిల్లీలో దశాబ్దాల పారతంత్రం వీడి స్వాతంత్ర్యపు వెలుగులు విరజిమ్మబోతున్నాయన్న సంబరం..కానీ, పంజాబ్, బెంగాల్‌లలోని లక్షలాది ఇళ్లలో మాత్రం హర్షాతిరేకాలు లేవు.. కేవలం కంటిమీద కునుకు లేని భయం, గుండెల్ని పిండేసే అనిశ్చితి మాత్రమే అక్కడి ప్రజల్లో కనిపించింది. దానికి కారణం తెల్లారితే తమ ఊరు, తమ ఇల్లు ఏ దేశంలో ఉంటాయో అక్కడ ఎవరికీ తెలియని దుర్భరమైన పరిస్థితి. సరిహద్దులను నిర్ణయించే బాధ్యతను బ్రిటీష్ న్యాయవాది జాన్ రెడ్‌క్లిఫ్‌కు అప్పగించినప్పటికీ, ఆయన గీసిన ఆ వినాశకరమైన గీత ఆగస్టు 14న బయటకు రాలేదు. ఆ తుది నిర్ణయాన్ని ఆగస్టు 17 వరకు దాచిపెట్టారు. అంటే అర్ధరాత్రి రెండు దేశాలు స్వతంత్రంగా మారినప్పటికీ, వేలాది కుటుంబాలకు తమ సొంత ఇల్లు భారత్‌లో ఉందో, పాకిస్థాన్‌లో ఉందో తెలియని ఒక విచిత్రమైన, విషాదకరమైన పరిస్థితిలో7 ఉండిపోయారు. విభజన ప్రకటన ఇరు ప్రాంతాల ప్రజల్లో తీవ్ర ఆవేదన, ఆందోళన నింపింది. అందుకే ఆగస్టు 14 భారత దేశానికి ఒక చీకటి రోజుగా పరిగణిస్తారు. ఇది స్వాతంత్ర్యం తీసుకుని వచ్చిన దానికన్నా పెను విషాదాన్ని నింపింది. ఒక రకంగా చెప్పాలంటే 1947 ఆగస్టు 14 రాత్రి కేవలం భారత్‌ను చీల్చడానికి ఉద్దేశించిన రోజుగానే చూడాలి. దేశాలను విభజించడానికి గీసిన గీతకు ఆనాటి పెద్దలు అంగీకారం తెలపడం నేటికీ జీర్ణించుకోలేని చరిత్రగా మిగిపోతుంది. విభజనకు గీసిన ఒక గీత మధ్య అసలు మనిషి ఎక్కడ నిలబడ్డాడనేది అంతుచిక్కని ప్రశ్నగా మిగిలి పోయింది. ఈ చారిత్రక ఘట్టాన్ని అర్థం చేసుకోవాలంటే ముందుగా ఆగస్టు 14న కరాచీలో ఏం జరిగిందో చూడాలి. ఆ రోజు ఉదయం 9 గంటలకు సింధ్ అసెంబ్లీ భవనం బయట ఉత్సాహంతో జనం కిక్కిరిసిపోయారు. మహమ్మద్ అలీ జిన్నా, లార్డ్ మౌంట్‌బాటన్ ఒకే రాచరికపు బగ్గీలో అక్కడికి చేరుకున్నారు. కరాచీలోని రాజ్యాంగ పరిషత్ ప్రత్యేక సమావేశంలో అధికార మార్పిడి ప్రక్రియ అధికారికంగా ముగిసింది. అయితే, మౌంట్‌బాటన్‌కు అక్కడ ఎక్కువ సేపు గడిపే వ్యవధి లేదు. మధ్యాహ్నం 2 గంటలకే ఆయన ఢిల్లీకి పయనమయ్యారు. ఎందుకంటే అదే రోజు అర్ధరాత్రి భారత్ స్వాతంత్య వేడుకల్లో ఆయన పాల్గొనాల్సి ఉంది. ఇక, కరాచీలో సంబరాలు ముగిసి ఢిల్లీలో అర్ధరాత్రి వేడుకలకు వేదిక సిద్ధమవుతుంటే, పంజాబ్‌లో మాత్రం సరిహద్దు రక్తసిక్తమయ్యింది. విభజన వార్త కేవలం పత్రికలకే పరిమితం కాకుండా ప్రజల గుమ్మాల ముందుకు వచ్చింది. హిందువులు, ముస్లింలు, సిక్కులు తమ ఇళ్లను వదిలి వెళ్లాలో వద్దో తెలియక కొట్టుమిట్టాడారు. పంజాబ్‌లో రైళ్లు నడుస్తున్నాయి, కానీ అవి కేవలం ప్రయాణికులను మాత్రమే కాక, ముక్కలైన జీవితాలను మోసుకెళ్తున్నాయి. ఆగస్టు 15 నుంచి సెప్టెంబర్ 8 మధ్య దాదాపు ఏడు లక్షల మంది శరణార్థులు రైళ్ల ద్వారా సరిహద్దులు దాటారని అంచనా. కానీ, అసలు భయానక దృశ్యం ఆగస్టు 17 తర్వాత మొదలైంది. రెడ్‌క్లిఫ్ లైన్ బహిర్గతమయ్యాక, తమ ఊరు పరాయి దేశంలోకి వెళ్లిపోయిందని తెలిసిన దాదాపు 1.5 కోట్ల మంది ప్రజలు కాలినడకన, బస్సుల్లో, రైళ్లలో ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని సరిహద్దులు దాటడం ప్రారంభించారు. మార్గమధ్యంలో శరణార్థుల కాఫిలాలు, రైళ్లపై దాడులు జరిగాయి. దహనమైన, నిశ్శబ్దంగా శవాల దిబ్బగా మారిన రైళ్లు స్టేషన్లకు చేరుకున్నాయి. ఈ హింసలో 5 నుంచి 10 లక్షల మంది లేదా కొన్ని అంచనాల ప్రకారం 15 నుంచి 20 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 75 వేల మంది మహిళలు కిడ్నాప్‌లు, లైంగిక హింసకు గురయ్యారు. దేశమంతా ఒకవైపు పండుగ వాతావరణం, మరోవైపు రక్తపాతంతో అల్లకల్లోలంగా ఉంటే, మహాత్మా గాంధీ మాత్రం ఈ వేడుకలకు చాలా దూరంగా కలకత్తాలోని బెలియాఘాటాలో ఉన్న హైదరీ మంజిల్‌లో ఉన్నారు. కలకత్తాలో ఆగస్టు 16-18 మధ్య జరిగిన హింసలో 4,000 మందికి పైగా చనిపోయిన వేళ, గాంధీ అక్కడే ఉండి శాంతి కోసం నిరాహార దీక్షలు చేపట్టారు. బ్రిటిష్ పాలన అధికారికంగా అంతమై, కొత్త పతాకం ఎగిరింది. కానీ, ఆ వెలుగుల వెనుక దట్టమైన చీకటి దాగి ఉంది. ఒకవైపు అధికార మార్పిడి, మరోవైపు కోట్ల మంది నిరాశ్రయుల కాళ్ల నడకలు..శాల దిబ్బలు వంటివన్నీ కళ్లముందు కదలాడాయి. జిన్నా ఎత్తులకు లొంగిపోవడంతో దేశం భారీ మూల్యం చెల్లించుకుంది. గాంధీ, నెహ్రూలు ప్రేక్షకపాత్ర వహించారు. మారణహోమాన్ని ఆపలేక పోయారు. ప్రజలను నడివీధుల్లో నిరాశ్రయులను చేశారు. ఇప్పటికీ అనేక కుటుంబాలు ఆ క్షోభ నుంచి కోలుకోలేదు. స్వాతంత్ర్యం తెచ్చామని ప్రగల్భాలు పలుకుతున్న నేటి కాంగ్రెస్ నేతలు ఆనాటి మారణహోమానికి సమాధానం చెప్పగలరా? ఈ విభజన కేవలం కాంగ్రెస్ లొంగుబాటు తీరు వల్లే అని ప్రపంచానికి తెలియదా? దేశాన్ని ఐక్యంగా ఉంచడంలో విఫలమైన ఆనాటి కాంగ్రెస్ నాయకత్వాన్ని ఏమనాలి? ఇవన్నీ సమాధానం లేని ప్రశ్నలుగానే ఉన్నాయి.

# అసెంబ్లీకి రాకుండా సమస్యలపై ఎలా మాట్లాడుతారు?

అసెంబ్లీకి హాజరుకాని వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సమస్యలపై ఎలా మాట్లాడతారని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ప్రశ్నించారు. అసెంబ్లీకి రావడం, ప్రజా సమస్యలపై చర్చించడం ప్రతిపక్ష నాయకుడి బాధ్యత అని పేర్కొన్నారు. ఏపీపీఎస్సీ వ్యవహారంపై చర్చ జరుగుతున్న నేపథ్యంలోనే జగన్ అసెంబ్లీకి దూరంగా ఉంటున్నారని విమర్శించారు. విజయవాడ ఆటోనగర్‌లో ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయ నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన జరిగింది. జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు గద్దె రామమోహన్‌రావు, శ్రీరామ్ తాతయ్య, తంగిరాల సౌమ్యతో పాటు వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్ని మాట్లాడుతూ.. ఎన్టీఆర్ వంటి మహానుభావుడి పేరుతో ఏర్పడిన జిల్లాలో టీడీపీ జిల్లా కార్యాలయానికి శంకుస్థాపన చేయడం ఆనందంగా ఉందన్నారు. జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధతో పాటు పార్టీ ముఖ్య నాయకుల సమక్షంలో కార్యక్రమం నిర్వహించడం సంతోషకరమన్నారు. మరో ఏడు, ఎనిమిది నెలల్లో కార్యాలయాన్ని పూర్తిచేసి కార్యకర్తలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. ప్రతి జిల్లాలో తెలుగుదేశం పార్టీకి సొంత కార్యాలయం ఉండాలన్నది పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆశయమని చిన్ని తెలిపారు. పార్టీ కార్యాలయాలు కేవలం సమావేశాలకే పరిమితం కాకుండా కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉండాలని, నాయకులు ప్రతిరోజూ కార్యకర్తలతో మమేకమై పార్టీని బలోపేతం చేయాలన్నదే వారి ఉద్దేశమన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పార్టీ కార్యాలయాల నిర్మాణానికి శంకుస్థాపనలు జరుగుతున్నాయని చెప్పారు.

# ఫైర్ ఫైటర్స్‌కు ఆధునిక వాహనాలు

కొత్తగా సమకూర్చిన ఈ వాహనాల్లో గ్రామీణ, అటవీ ప్రాంతాల్లో సేవలు అందించేందుకు 25 అధునాతన ఫైర్ ఫైటింగ్ వాహనాలు, భారీ ప్రమాదాల సమయంలో నిరంతరాయంగా నీటిని సరఫరా చేసేందుకు 14,000 లీటర్ల సామర్థ్యం గల 20 వాటర్ బౌజర్లు ఉన్నాయి. వీటితో పాటు ఇరుకైన, రద్దీ ప్రదేశాల్లోకి వేగంగా చేరుకునేందుకు 13 క్విక్ రెస్పాన్స్ మల్టీపర్పస్ వాహనాలను కూడా అందుబాటులోకి తెచ్చారు. ఈ వాహనాలను 15వ ఆర్థిక సంఘం నిధులతో కొనుగోలు చేశారు. అగ్నిమాపక శాఖను ఆధునికీకరించేందుకు ప్రభుత్వం మొత్తం మూడు దశల్లో రూ.252.86 కోట్లతో ప్రణాళికను అమలు చేస్తోంది. తొలి దశలో భాగంగా ఇప్పటికే రూ.33 కోట్లతో 65 వాహనాలను అందుబాటులోకి తీసుకురాగా, తాజా ప్రారంభోత్సవం రెండో దశకు చెందింది. మూడో దశలో మరిన్ని వాహనాలతో పాటు అత్యాధునిక పరికరాలను కొనుగోలు చేయనున్నారు. వాహనాలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా 17 కొత్త ఫైర్ స్టేషన్ల నిర్మాణం, 36 పాత స్టేషన్ల ఆధునికీకరణ పనులు కూడా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో హోంమంత్రి వంగలపూడి అనిత, అగ్నిమాపక శాఖ డీజీ వెంకటరమణ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు వాహనాల పనితీరు, ప్రత్యేకతలను ముఖ్యమంత్రికి వివరించారు. ప్రమాదాలకు త్వరితగతిన స్పందించి, ప్రాణ, ఆస్తినష్టాన్ని నివారించడమే లక్ష్యంగా ఈ ఆధునికీకరణ చేపట్టినట్లు వారు తెలిపారు.

# పోలవరం పనులు వేగవంతం చేయాలి

జల వనరుల శాఖ సీఎంకు తెలియచేసింది. ఈసీఆర్ఎఫ్ గ్యాప్ 1, గ్యాప్ 2 పనులు శరవేగంగా చేపట్టామని వివరించారు. ఇటీవల 14 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహాలు గోదావరికి వచ్చినా ప్రాజెక్టు పనులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనసాగించినట్టు తెలిపారు. డ్యామ్ సైట్ వద్ద రహదారులతో పాటు డ్యామ్ నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాల పనులు కూడా చేపట్టాలని సీఎం సూచించారు. ప్రాజెక్టు సమీపంలో గండి పోశమ్మ ఆలయాన్ని పరిరక్షిస్తూ స్థానికుల సెంటిమెంట్ ను కాపాడేలా కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వచ్చే ఏడాది మార్చి కల్లా విశాఖ వరకూ ఎడమ కాలువ బ్యాలెన్సు పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈలోగా అనకాపల్లి వరకూ ఉన్న నీటి వనరులు, రిజర్వాయర్లు, చెరువుల్లో నీటిని నింపాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. పోలవరం కుడి ఎడమ కాలువల్లో 17,500 క్యూసెక్కుల నీటి ప్రవాహానికి అనుగుణంగా పనులు చేయాలని స్పష్టం చేశారు. రెండు కాలువలకూ మంచి పేర్లను సూచించాలని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు సమీపంలోని ప్రాంతాలను సద్వినియోగం చేసుకోవటంతో పాటు పర్యాటకం గానూ తీర్చిదిద్దాలన్నారు. డేటా సెంటర్లకు నీటి అవసరాలపై కొందరు లేనిపోని విమర్శలు చేస్తున్నారని.. మొత్తంగా వాటికి 3.5 టీఎంసీల నీరే సరిపోతుందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ అంశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. రాష్ట్రంలో లోటు వర్షపాతం పరిస్థితుల నేపథ్యంలో తాగు నీటికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలని ఆ తదుపరి పారిశ్రామిక అవసరాలకు ఇబ్బంది లేకుండా చూడాలని అన్నారు. ఈ సీజన్ లో ఆరు తడి పంటలు సాగు చేయకుండా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్రంలో భూగర్భ జలాలు పెరిగేలా జల ధార- జల హారతి పనుల్ని కొనసాగించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పుష్కలంగా నీటి వనరులు ఉన్న రాష్ట్రంగా గోదావరి నీటిని అటు ఉత్తరాంధ్రకు, ఇటు కృష్ణా డెల్టా ప్రాంతానికి అవసరమైనంత మేర నీరు తీసుకునే ఆస్కారం ఉందన్నారు. విశాఖ నుంచి అమరావతి వరకూ అంతర్గత జల రవాణా మార్గాలతో అనుసంధానించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా జలవనరుల శాఖ ఆధీనంలో ఉన్న భూముల్ని సద్వినియోగం చేసుకునే అవకాశాలను అధ్యయనం చేయాలని అన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పనులు పూర్తి చేయటంతో పాటు నిర్వాసితుల సమస్యల్ని కూడా మానవతా దృక్పథంతో పరిష్కరించాలన్నారు. 36 ప్రాధాన్యతా ప్రాజెక్టులను నిర్దేశిత గడువులోకా పూర్తి చేయాలన్నారు. దీనికోసం నెల వారీ లక్ష్యాలను నిర్దేశించు కోవాలన్నారు. అన్నమయ్య ప్రాజెక్టు దిగువన ఆయకట్టుకు నీరిచ్చే అంశాన్ని కూడా అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. ఈ సమీక్షకు జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఈఎన్సీ, సీఈలు హాజరయ్యారు.

# హద్దులు దాటొద్దు, భాష జాగ్రత్త!

పార్టీ నేతలు, జనసైనికులు, వీర మహిళలు పోస్టులు పెట్టేటప్పుడు, వివిధ అంశాలపై స్పందించేటప్పుడు భాష విషయంలో సంయమనం పాటించాలని, పరిధి దాటవద్దని ఆయన స్పష్టంగా దిశానిర్దేశం చేశారు. అనవసర విషయాలపై ఇష్టానుసారం మాట్లాడటం, అసభ్య పదజాలం ఉపయోగించడం సరికాదని స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో, ముఖ్యంగా కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న తరుణంలో పార్టీ ప్రతిష్ఠకు భంగం కలగకుండా వ్యవహరించాలని పవన్ కల్యాణ్ సూచించారు. ప్రసార మాధ్యమాలు, సోషల్ మీడియాలో మాట్లాడే సమయంలో పార్టీ నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు.

# రాహుల్ గాంధీకి భారీ ఊరట..

సావర్కర్‌పై వ్యాఖ్యలకు సంబంధించి కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. ఆయనపై కొనసాగుతున్న క్రిమినల్ పరువునష్టం కేసును సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. కేసు కొనసాగించేందుకు ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం నుంచి తప్పనిసరిగా తీసుకోవాల్సిన అనుమతి పొందలేదని కోర్టు స్పష్టం చేసింది.జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ షీల్ నాగు ధర్మాసనం శుక్రవారం ఈ మేరకు తీర్పు ఇచ్చింది. అవసరమైన ప్రభుత్వ అనుమతి లేకుండా కేసు కొనసాగించలేమని పేర్కొంటూ రాహుల్ గాంధీ పిటిషన్‌ను అనుమతించింది. దీంతో దిగువ కోర్టు జారీ చేసిన సమన్లను కూడా రద్దు చేసింది.2022లో మహారాష్ట్రలో సాగిన భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ సావర్కర్‌పై వ్యాఖ్యలు చేశారు. సావర్కర్ బ్రిటీషర్లకు సేవకుడిగా వ్యవహరించారని, బ్రిటీష్ ప్రభుత్వం నుంచి పెన్షన్ తీసుకునేవారని ఆరోపించారు.ఈ వ్యాఖ్యలపై న్యాయవాది నృపేంద్ర పాండే దిగువ కోర్టును ఆశ్రయించారు. రాహుల్ వ్యాఖ్యలు పరువునష్టం కలిగించడంతో పాటు వర్గాల మధ్య విభేదాలను రెచ్చగొట్టేలా ఉన్నాయని ఫిర్యాదు చేశారు.దీంతో దిగువ కోర్టు ప్రాథమికంగా కేసు విచారణకు అర్హమైనదేనని భావించింది. భారతీయ శిక్షాస్మృతిలోని 153ఏ, 505 సెక్షన్ల కింద రాహుల్‌కు సమన్లు జారీ చేసింది. అయితే సుప్రీంకోర్టు విచారణలో కీలక లోపం బయటపడింది. ఈ సెక్షన్ల కింద కేసు కొనసాగించేందుకు అవసరమైన ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వ అనుమతి తీసుకోలేదని తేలింది. దీంతో ఆ లోపాన్ని పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు మొత్తం క్రిమినల్ ప్రొసీడింగ్స్‌ను రద్దు చేసింది.

# 'ఇంకా ఎప్పుడు ఎదుగుతావ్ రాహుల్?'..

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విదేశాంగ విధానాన్ని విమర్శిస్తూ కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రంగా మండిపడింది. రాహుల్ గాంధీ బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తిగా వ్యవహరించాల్సిన తీరును మరిచిపోయారని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి విమర్శించారు.గురువారం నిర్వహించిన కాంగ్రెస్ జాతీయ సదస్సులో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. విదేశాంగ విధానంపై ప్రధాని మోదీకి ఉన్న అవగాహన విదేశీ నేతలను ఆలింగనం చేసుకోవడానికే పరిమితమైందన్నట్లుగా వ్యాఖ్యానించారు. వేదికపైనే కాంగ్రెస్ నేత సందీప్ దీక్షిత్‌ను ఆలింగనం చేసుకుని తన వ్యాఖ్యలను హాస్యంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా బీజేపీ, ఆర్ఎస్ఎస్‌ను 'జోకర్ల గుంపు'గా కూడా అభివర్ణించారు. ఈ వ్యాఖ్యలపై ప్రహ్లాద్ జోషి తీవ్రంగా స్పందించారు. "రాహుల్ గాంధీ.. ఎప్పుడు ఎదుగుతారు?" అని వ్యగ్యంగా ప్రశ్నించారు. దేశాన్ని నడిపించడానికి పరిణతి చెందిన నాయకత్వం అవసరమని, 'జోకర్స్, క్లౌన్స్' వంటి పదాలు ఉపయోగించడం ఆయన రాజకీయ అపరిపక్వతను చూపిస్తోందని అన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలు ఎన్నుకున్న నాయకుడని జోషి పేర్కొన్నారు. కుటుంబ వారసత్వం ద్వారా మోదీ ప్రధాని కాలేదని, రాహుల్ గాంధీ వ్యాఖ్యలు ప్రధానిని మాత్రమే కాకుండా దేశ ప్రజలను కూడా అవమానించేలా ఉన్నాయని విమర్శించారు.కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ కూడా రాహుల్ గాంధీపై తీవ్ర విమర్శలు చేశారు. ఆయన వ్యాఖ్యలు హద్దులు దాటుతున్నాయని అన్నారు. రాహుల్ ప్రవర్తనపై సోనియా గాంధీ జోక్యం చేసుకోవాలని వ్యాఖ్యానించారు.బీజేపీ ఎంపీ బాన్సురీ స్వరాజ్ కూడా రాహుల్ గాంధీపై మండిపడ్డారు. ప్రధాని మోదీపై ఆయన ఉపయోగించిన భాష లోక్‌సభ ప్రతిపక్ష నేత హోదాకు తగదన్నారు. దేశానికి నిర్మాణాత్మక ప్రతిపక్షం అవసరమని, సోషల్ మీడియా మీమ్స్, రీల్స్ కోసం చౌకబారు వ్యాఖ్యలు చేసే తీరు కాదని విమర్శించారు. కేంద్ర మంత్రి సుకాంత మజుందార్ సైతం రాహుల్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ప్రధాని మోదీ, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీపై చేసిన వ్యాఖ్యలు రాజకీయ చర్చ స్థాయిని మరింత దిగజార్చాయని పేర్కొన్నారు.

# దేశభక్తి స్ఫూర్తిని చాటిన హర్ ఘర్ తిరంగా ర్యాలీ





## జాతీయ స్ఫూర్తితో మార్మోగిన నంద్యాల పట్టణ వీధులు

## జాతీయ జెండాలతో కదం తొక్కిన నంద్యాల ప్రజలు

## తిరంగామయమైన నంద్యాల.. దేశభక్తితో ఉప్పొంగిన జనసందోహం

## 'జై హింద్', 'భారత్ మాతాకీ జై' నినాదాలతో మార్మోగిన నంద్యాల

**నంద్యాల బ్యూరో, ఆగస్టు 14(నంది పత్రిక):-** దేశభక్తి, జాతీయ సమైక్యత, దేశ సార్వభౌమత్వ స్ఫూర్తిని చాటుతూ శుక్రవారం నంద్యాల పట్టణంలో నిర్వహించిన 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీకి విశేష స్పందన లభించింది. జాతీయ జెండాలను చేతబూని, దేశభక్తి నినాదాలు చేస్తూ భారీ సంఖ్యలో ప్రజలు, విద్యార్థులు, యువత ఉత్సాహంగా పాల్గొనడంతో నంద్యాల పట్టణ వీధులు జాతీయ స్ఫూర్తితో మార్మోగాయి. రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ర్యాలీని టెక్కె మార్కెట్ యార్డ్ నుంచి ప్రారంభించారు. అక్కడి నుంచి పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా గాంధీ చౌక్ వరకు ర్యాలీ కొనసాగింది. అనంతరం గాంధీ చౌక్ నుంచి తిరిగి మార్కెట్ యార్డ్‌కు చేరుకుంది. 'జై హింద్', 'భారత్ మాతాకీ జై' నినాదాలతో ర్యాలీ సాగుతుండగా పట్టణంలో దేశభక్తి వాతావరణం నెలకొంది. దేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి: మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ ఈ సందర్భంగా మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ మాట్లాడుతూ, ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయడం ద్వారా దేశభక్తి స్ఫూర్తిని ప్రతి కుటుంబానికి చేరువ చేయడమే 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. జాతీయ పతాకం దేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. దేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించినప్పుడే భారత్ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా నిలుస్తుందని తెలిపారు. 2047 నాటికి వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాలను సాధించేందుకు సమష్టి కృషి అవసరమని అన్నారు. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం ప్రతి భారతీయుడికి అత్యంత గర్వకారణమైన రోజని, స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత మంచి నడవడిక, పట్టుదల, విద్యతో ఉన్నత లక్ష్యాలను సాధించి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. మహాత్మా గాంధీతో పాటు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందన్నారు.

**జాతీయ భావాన్ని ప్రతి ఒక్కరిలో పెంపొందించాలి: కలెక్టర్ జి. రాజకుమారి** జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులకు, జాతిపిత మహాత్మా గాంధీకి ఘన నివాళులు అర్పించారు. నంద్యాలలో నిర్వహించిన 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ ప్రజల్లో దేశభక్తి, జాతీయ సమైక్యత, దేశం పట్ల బాధ్యతాభావాన్ని మరింత బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి మనస్సులో దేశాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలనే సంకల్పం ఉండాలని పిలుపునిచ్చారు. వికసిత్ భారత్-2047, స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాల సాధనలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని తెలిపారు. దేశ నిర్మాణంలో ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని కలెక్టర్ కోరారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగఫలంగా లభించిన స్వేచ్ఛ విలువను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. యువత విద్యతో పాటు మంచి నడవడిక, క్రమశిక్షణ, పట్టుదల, జాతీయ సమైక్యతా భావంతో ముందుకు సాగాలని సూచించారు.

**మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ**

ర్యాలీ ప్రారంభానికి ముందు 'నశా ముక్త్ భారత్' కార్యక్రమంలో భాగంగా మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన, బాధ్యతాయుతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల సిబ్బంది, విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జాతీయ జెండాలను చేతబూని విద్యార్థులు, యువత ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దేశ సమైక్యత, సార్వభౌమత్వం, జాతీయ ఐక్యతను ప్రతిబింబిస్తూ నిర్వహించిన 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ నంద్యాలలో దేశభక్తి స్ఫూర్తిని చాటుతూ ఘనంగా, విజయవంతంగా కొనసాగింది.





# సిపిఐ ఆధ్వర్యంలో అంబాపురం గ్రామంలో పాదయాత్ర



**బేతంచెర్ల ఆగస్టు 14 ( నందిపత్రిక )** సిపిఐ ఆధ్వర్యంలో బేతంచెర్ల మండలం అంబాపురం గ్రామంలో సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి నాగేశ్వర రావు అధ్యక్షతన పాద యాత్ర కార్యక్రమం నిర్వహహించారు. ఈ పాదయాత్రలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రామాంజనేయులు, సిపిఐ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. రంగనాయుడు, బేతంచెర్ల మండల కార్యదర్శి భార్గవ్, సిపిఐ జిల్లా సీనియర్ నాయకులు సంజీవులు బేతంచెర్ల మండలం సహాయ కార్యదర్శులు తాలూకా తిరుమలేష్, దస్తగిరి సిపిఐ అంబాపురం గ్రామ నాయకులు సోమన్న, శ్రీరాములు,భాస్కర్, సురేష్,రామచంద్రుడు నాగతిమ్మయ్య,నగేష్, చంద్రమోహన్,నాగాంజనేయులు బేతంచెర్ల సిపిఐ నాయకులు ఉదయ్, మధురాముడు గోపి ధనుంజయ,నాగరాజు,ఖతీఝ ఉదయ్,ప్రవీణ్,ప్రదీప్,శివ అధిక సంఖ్యలో అంబాపురం గ్రామస్తులు యువకులు సానుభూతి పరులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించిన ఎడ్యుకేటర్ ధనలక్ష్మి



**నంది పత్రిక ఆత్మకూరు..** ప్రాథమిక ఆరోగ్య కేంద్రము కొట్టాల చెరువు పరిధిలోని శ్రీపతిరావుపేట గ్రామంలో మధుమేహం, రక్తపోటు మరియు క్యాన్సర్ వ్యాధుల లక్షణాలు చికిత్స మొదలైన అంశాల గురించి హెల్త్ ఎడ్యుకేటర్ ధనలక్ష్మి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో మారిన ఆహార ఉత్పత్తుల వినియోగం వలన మధుమేహము, రక్త పోటు మరియు క్యాన్సర్ వంటి వ్యాధులకు ప్రజలు ఎక్కువగా గురి అవుతున్నారని, వీటిని మొదటి దశలోనే గుర్తించడం ద్వారా వ్యాధి తీవ్రతను తగ్గించుకోవచ్చని తెలిపారు. ఆరోగ్య కార్యకర్త విశ్వనాథ్ మాట్లాడుతూ ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించడం ద్వారా, ఇంటి పరిసరాలలో నిలువ ఉన్న నీటిలో దోమల లార్వాలు పెరగకుండా చేయడం ద్వారా మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులను అరికట్టవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ ధనలక్ష్మి , సిహెచ్ఓ తులసి ఆరోగ్య కార్యకర్తలు వసుంధర, లక్ష్మీదేవి, విశ్వనాథ్, ఆశా కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలల్లో గెస్ట్ ఫ్యాకల్టీ నియామకానికి అవకాశం



**బండి ఆత్మకూరు నంది పత్రిక ఆగస్టు 14:** ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఉత్తర్వుల మేరకు, నంద్యాల జిల్లాలోని ఏపీ మోడల్ స్కూళ్లలో ఖాళీగా ఉన్న బోధనా పోస్టులను గెస్ట్ ఫ్యాకల్టీ ద్వారా తాత్కాలిక ప్రాతిపదికన భర్తీ చేయడానికి అనుమతి లభించింది. విద్యార్థులకు బోధనా ప్రక్రియలో అంతరాయం కలగకుండా, విద్యా సంవత్సరంలో అకడమిక్ నష్టాన్ని నివారించేందుకు అర్హత కలిగిన గెస్ట్ టీచర్ల సేవలను వినియోగించుకోవడానికి ఈ అవకాశం కల్పించారు. బండి ఆత్మకూరు ఆదర్శ పాఠశాలలో పీజీటీ ఎకనామిక్స్ పోస్ట్ భర్తీకి అనుమతి లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ ఆబుదుర్ రాఫీ తెలిపారు ఎంపికైన గెస్ట్ టీచర్లకు ప్రతి పీరియడ్‌కు 250/- చొప్పున గౌరవ వేతనం చెల్లిస్తారు. నెలకు గరిష్ఠంగా 48 పీరియడ్లు, అంటే నెలకు గరిష్ఠంగా 12,000/- వరకు చెల్లింపు ఉంటుంది. ఈ సదుపాయం ఆగస్టు 2026 నుండి ఏప్రిల్ 2027 వరకు వర్తిస్తుంది.

**ఎంపిక విధానం** : గెస్ట్ ఫ్యాకల్టీ ఎంపికను పాఠశాల స్థాయిలో ఏర్పాటు చేసిన కమిటీ నిర్వహిస్తుంది. ఇంటర్వ్యూ అనంతరం డెమో క్లాస్ నిర్వహించి, అర్హతలు కలిగి మెరిట్ సాధించిన అభ్యర్థులను ఎంపిక చేస్తారు.ఎంపిక పూర్తిగా తాత్కాలిక ప్రాతిపదికన జరుగుతుంది. ఈ సేవ ద్వారా భవిష్యత్తులో రెగ్యులర్ ఉద్యోగ నియామకంపై ఎటువంటి హక్కు ఏర్పడదు.విద్యార్థులకు అకడమిక్ నష్టం కలగకుండా ఎంపిక ప్రక్రియను ఉత్తర్వులు జారీ చేసిన తేదీ నుండి ఏడు రోజుల్లోపు పూర్తి చేయాలని పాఠశాల విద్యాశాఖ ఆదేశించిందని ప్రిన్సిపాల్ వివరించారు . అర్హత కలిగిన ఆసక్తి గల అభ్యర్థులు సంబంధిత ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌ను సంప్రదించి ఎంపిక ప్రక్రియకు సంబంధించిన వివరాలు తెలుసుకోవచ్చునని పేర్కొన్నారు.

# గోదావరి పుష్కర పనుల్లో అలసత్వం తగదు

'గోదావరి పుష్కరాలు-2027' నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని, ఎట్టి పరిస్థితుల్లోనూ సెప్టెంబర్ మొదటి వారంలో పనులను ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశించారు. ఆ మేరకు టెండర్ పక్రియను ఆగస్టు చివరి నాటికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు. డా.బీ.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ఆయన అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన 'గోదావరి పుష్కరాలు 2027' కేబినేట్ సబ్ కమిటీ సమావేశంలో మంత్రులు కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, సీతక్క పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా...కమిటీ సభ్యులు శాఖలవారీగా సన్నద్ధత, ఏర్పాట్ల పురోగతిని ప్రత్యేకంగా సమీక్షించి అధికారులకు దిశానిర్దేశర చేశారు. అనంతరం కేబినేట్ సబ్ కమిటీ ఛైర్మన్ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... గోదావరి పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.వేయి కోట్లు కేటాయించిందన్నారు.

# చిరస్మరణీయుడు షేక్ పీర్ షా

## కడప జిల్లాకు చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు షేక్ పీర్ షా



కడప జిల్లాకు చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు షేక్ పీర్ షా 1857 ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ధైర్యశాలి. పుట్టుకతోనే అంధుడైనప్పటికీ, స్వదేశంపై ఉన్న అపారమైన అభిమానం, పరాయి పాలనను అంతమొందించాలన్న దృఢ సంకల్పంతో బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా తిరుగుబాటుకు సిపాయిలను సమాయత్తం చేసిన యోధుడిగా చరిత్రలో నిలిచిపోయారు. పూర్వపు వైఎస్సార్ కడప జిల్లా సిద్ధవటం తాలూకాలోని యల్లంపేట గ్రామానికి చెందిన షేక్ పీర్ షా, 1857లో సిపాయిల తిరుగుబాటు ప్రారంభమైన సమయంలో సుమారు 20 మైళ్ల దూరంలోని కడపకు చేరుకున్నారు. అక్కడ స్థానికులతో పాటు బ్రిటిష్ సైన్యంలో ఉన్న 30వ పటాలానికి చెందిన స్వదేశీ సిపాయిలతో సంబంధాలు ఏర్పరచుకున్నారు. బ్రిటిష్ సైనికాధికారుల విధానాలను వివరిస్తూ హిందూ, ముస్లిం సిపాయిలలో బ్రిటిష్ పాలనపై వ్యతిరేక భావాలను పెంపొందించారు. బ్రిటిష్ పాలనకు మద్దతు ఇస్తున్న నైజాం నవాబు వైఖరిని కూడా షేక్ పీర్ షా తీవ్రంగా విమర్శించినట్లు చారిత్రక కథనాలు పేర్కొంటున్నాయి. స్వదేశీ పాలనను తిరిగి స్థాపించాలన్న లక్ష్యంతో హిందూ, ముస్లిం సైనికులను ఏకం చేసి తిరుగుబాటుకు సిద్ధం చేశారు. 1857 ఆగస్టు 28న మొహర్రం పర్వదినాన్ని తిరుగుబాటుకు ముహూర్తంగా నిర్ణయించినట్లు సమాచారం. 30వ సైనిక పటాలానికి చెందిన హవల్దార్ వరదరాజులు, లాన్స్ నాయక్ పరశురాం, సిపాయి వీరస్వామి, దలాయత్ యల్లప్ప, సుబేదార్ మేజర్ మహమ్మద్ అష్రఫ్, దలాయత్ సత్యాజి, జమేదార్ జగ్గయ్య, హవల్దార్ మహమ్మద్ గౌస్, మౌల్వి అబ్దుల్ అజీజ్ హుస్సేన్ తదితరులను తిరుగుబాటుకు సిద్ధం చేసినట్లు చారిత్రక వివరాలు చెబుతున్నాయి. అయితే తిరుగుబాటు పథకం అమలు కాకముందే బ్రిటిష్ గూఢచారులకు సమాచారం చేరింది. దీంతో అప్రమత్తమైన బ్రిటిష్ అధికారులు షేక్ పీర్ షాతో పాటు తిరుగుబాటుకు సిద్ధమైన సిపాయిలను అరెస్టు చేశారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన, పుట్టుకతో అంధుడైన వ్యక్తి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా హిందూ, ముస్లిం సైనికులను ఏకం చేసి తిరుగుబాటుకు వ్యూహం రచించడం అప్పటి బ్రిటిష్ అధికారులను సైతం ఆశ్చర్యానికి గురిచేసింది. బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటుకు కుట్ర పన్నారన్న ఆరోపణలపై షేక్ పీర్ షాపై విచారణ జరిపి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించినట్లు చారిత్రక ఆధారాలు పేర్కొంటున్నాయి. అనంతరం కడప జైలు నుంచి తమిళనాడులోని మధురై లేదా తిరునెల్వేలి జైలుకు తరలించినట్లు సమాచారం. అంగవైకల్యం తన సంకల్పానికి అడ్డుకాదని నిరూపిస్తూ, స్వదేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన షేక్ పీర్ షా త్యాగం నేటి తరానికి స్ఫూర్తిదాయకం. కడప గడ్డపై స్వాతంత్ర్య ఉద్యమానికి బీజాలు వేసిన యోధుల్లో ఆయనకు ప్రత్యేక స్థానం ఉందని చెప్పవచ్చు.

## ఫ్రైడే డ్రై డే ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ఖాజీపేట(ఆగష్టు 142026) సందర్భంగా అవగాహన కార్యక్రమం



**కడప నంది పత్రిక** ఈ రోజు 14-08-2026 న ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ఖాజీపేట పరిధిలోని పుల్లూరు పూసల కొట్టాలు గ్రామంలో ఫ్రైడే డ్రై డే" అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. పి. యుగంధర్ సార్ గారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, ప్రతి శుక్రవారం "ఖీతీఅఝఎ ఐతీఎ ఝఎ"ను తప్పనిసరిగా పాటించాలని, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, దోమల ఉత్పత్తి కేంద్రాలను పూర్తిగా నిర్మూలించాలని సూచించారు."దోమలపై దండయాత్ర పరిసరాల పరిశుభ్రత "నినాదం తో ప్రజలు తమ ఇళ్లు, కార్యాలయాలు మరియు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా డెంగ్యూ, చికున్‌గున్యా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను సమర్థవంతంగా నివారించవచ్చని తెలిపారు.మరియు సాయంత్రం 5గంటల నుండి 6 గంటల వరకు తలుపులు కిటికీలు మూసి ఉంచుకోవాలి, మలేరియా సిబ్బంది తో సహకరించి పిచ్చుకారి చేయించు కోవాలి, ఇంటి లోపల చెత్త ను ఉంచ కుండా చూసుకోవాలి,పరిసరాలలో పక్షులు, జంతువులు లేకుండా చూడాలి,చేతులు పరిశుభ్రత గురించి తెలిజేశారు ఈ కార్యక్రమంలో డా. ఎస్.కె. ఆరిఫుల్లా గారుజిల్లా మలేరియా ఆఫీసర్ , జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మహమ్మద్ తహ,డాక్టర్ అరవ ఇళయ రాణి గారు, వైద్య అధికారి . జి. వెంకటరెడ్డి గారు,ౕామీ ఈ. నరసింహారెడ్డి గారు, ౕఖా ఎం.వి.వి. ప్రసాద్ గారు, ఆరోగ్య విస్తరణ అధికారి బి. నాగభూషణం, సూపర్వైసర్స్ బి. కృష్ణ ప్రియా, శోభన్ బాబు, బి. శాంతమ్మ . ఓ. లక్ష్మీదేవి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్. ౕా. మౌలిక ఎం. విజయభాస్కర్, చెంద్రాయుడు, సుబ్బారాయుడు,,హెల్త్ అసిస్టెంట్ మరియు ఆశలు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూలర్లు, నీటి ట్యాంకులు, పూల కుండీలు, కొబ్బరి చిప్పలు, పాత టైర్లు మరియు ఇతర నీరు నిల్వ ఉండే వస్తువులను ప్రతి శుక్రవారం తప్పనిసరిగా శుభ్రపరచాలని, జ్వరం వచ్చిన వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఫ్రైడే డ్రై డే ప్రతి శుక్రవారం డ్రై డే పాటిద్దాం డెంగ్యూను నివారిద్దాం." అనే సందేశాన్ని ప్రతి ఇంటికి చేరవేసి, డెంగ్యూ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అధికారులు పిలుపునిచ్చారు.ఇంటి పరిసరాల లలో ఉండే పాత రోళ్లు, పాత ప్లాస్టిక్ వస్తువులు, నీరు నిలువ ఉండే పూల కుండీలు,ముఖ్యం గా పక్కన ఉంచిన కూలర్ స్ శుభ్రంగా ఉంచాలి దోమ లార్వ దశ పూర్తి చేసుకోవడానికి అనువైన ప్రదేశాలను శుభ్రం చేసుకోవాలని సూచించారు,

## కడప మున్సిపల్ కార్పొరేషన్ లో విచ్చలవిడి అవినీతి: ఇంజనీరింగ్ విభాగంలో పైసా కొట్టు.. పోస్ట్ పట్టు!

**నంది ప్రతినిధి, ఆగస్టు 14, కడప జిల్లా.** ఇంజనీరింగ్ భాగంలో జరిగిన అదనపు కార్మికుల నియమాకాలపై సమగ్ర విచారణ జరపాలి. పైసలు కొట్టు పోస్టు పట్టు అన్న రీతిలో ముందస్తుగా డబ్బులు చెల్లించిన వారికి పోస్టు కట్టబడుతున్నారని వాదనను బలంగా వినిపిస్తున్నాయి. కడప మున్సిపల్ కార్పొరేషన్ అవినీతి అక్రమ రోజు రోజుకు హద్దులు దాటుతున్నాయి పాలన చక్కదిద్దాల్సిన కొందరు అధికారులు చేతివాటం కారణంగా కార్పొరేషన్ అవినీతి నిలయంగా మారిందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న కొందరు ఉన్నతాధికారులు తమ అధికారాలను దుర్వినియోగం చేస్తూ అక్రమ సంపాదనకు తెరలేపినట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. నిరుద్యోగుల బలహీనతను ఆసరాగా చేసుకుని కొందరు అధికారులు లక్షల్లో లంచాలకు అలవాటు పడ్డారు.. లంచాలు తీసుకుని అక్రమ నియమా కా లకు పాల్పడిన అధికారులను తక్షణమే విధిలోంచి తొలగించి తట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిరుద్యోగ యువత కోరుతున్నారు

## జిల్లా ఎస్పీ నచ్చితే విశ్వనాథ్ ఐపీఎస్ వారి ఆదేశాల మేరకు స్వాతంత్ర దినోత్సవ వేడుకల పరిశీలించిన ఎడిషన్ ఎస్పి అడ్మిన్ కె. ప్రకాష్ బాబు, ఏ. ఆర్ అడిషనల్ ఎస్పీ బి రమణయ్య...

**నంది ప్రతినిధి, ఆగస్టు 14, కడప జిల్లా..** రేపు జరగబోయే స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా కట్టుదిట్టమైన గట్టి భద్రత ఏర్పాటు చేశామని కె. ప్రకాష్ బాబు, ఏ. ఆర్ ఐషల్ ఎస్పీ బి రమణయ్య తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ ప్రింట్ మైదానంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఉదయం నిర్వహించారు. వై . ఎ స్. ఆర్ కడప జిల్లా ఎస్పీ నచ్చితే విశ్వనాథ్ ఐపీఎస్ వారి ఆదేశాల మేరకు స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఎస్పీ అడ్మిన్ కె. ప్రకాష్ బాబు, ఏ. ఆర్ అడిషనల్ ఎస్పీ బి రమణయ్య హాజరై పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. స్వాతంత్ర వేడుకలకు ప్రముఖులు హాజరవుతున్న సందర్భంగా ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. శాంతి భద్రత దుష్ట పోలీసులు నిఘాను పటిష్టం చేయాలన్నారు పలు సూచనలు చేశారు. పోలీస్ జాగిలాలు గ్రౌండ్ నందు చేసిన విన్యాసాలు చూపురులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పెరేడ్ కమాండర్ గా ఏ ఆర్ డి ఎస్ పి పి నాగేశ్వరరావు రిహార్సల్స్ లో పాల్గొన్నారు. పెరేడ్ సెకండ్ ఇంచార్జి కమాండర్ ఆర్ ఎస్ ఐ కే వెంకటేశ్వర్లు పెరేడ్ మార్చింగ్ నిర్వహించారు. ఆ ర్ ఐలు సోమశేఖర్ నాయక్, పెద్దయ్య, సివిల్, ఏ ఆర్, పోలీసు, హోంగార్డ్స్, స్కౌట్ విద్యార్థులు, ఎ న్. సీ. సీ. విద్యార్థులు, పాల్గొన్నారు



# బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా జీ.ఎస్. నాగరాజు

**పార్టీ అధిష్టానానికి, జిల్లా అధ్యక్షుడికి కృతజ్ఞతలు**

**పార్టీ బలోపేతానికి నిరంతరం శ్రమిస్తానని వెల్లడి**

**నియామకం పట్ల సర్వత్రా హర్షాతిరేకాలు**



**నంది పత్రిక, కర్నూలు ప్రతినిధి** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ప్రముఖ నాయకుడు జీ.ఎస్. నాగరాజు నియమితులయ్యారు. పార్టీ పట్ల ఆయన కనబరుస్తున్న అంకితభావం, నిరంతర సేవలను గుర్తించిన అధిష్ఠానం ఈ కీలక బాధ్యతను అప్పగించింది. ఈ సందర్భంగా జీ.ఎస్. నాగరాజు ఒక అధికారిక పత్రికా ప్రకటన విడుదల చేస్తూ "పార్టీ రాష్ట్ర కార్యవర్గంలో స్థానం కల్పించి నాపై అమితమైన నమ్మకం ఉంచిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులకు, రాష్ట్ర కోర్ కమిటీ పెద్దలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. అలాగే నా ఎంపికకు మార్గదర్శనం చేసి ప్రోత్సహించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు అక్కంతోట రామకృష్ణ పరమహంస నా విజయానికి కారకులైన పార్టీ సీనియర్ నాయకులు, శ్రేయోభిలాషులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను" అని పేర్కొన్నారు.

**పార్టీ ఎదుగుదలే ప్రథమ లక్ష్యం:** పార్టీ సిద్ధాంతాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి, సంస్థాగత బలోపేతానికి మునుపటి కంటే మరింత రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తానని ఆయన స్పష్టం చేశారు. అధిష్ఠానం తనపై ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేయకుండా ప్రజా సమస్యల పరిష్కారంలో బీజేపీని ముందుంచేందుకు అహర్నిశలు శ్రమిస్తానని వెల్లడించారు.

**హర్షం వ్యక్తం చేసిన శ్రేణులు:**

జీ.ఎస్. నాగరాజు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమితులవడం పట్ల బీజేపీ జిల్లా, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఆయనకు ఈ బాధ్యతలు దక్కడం పట్ల పలువురు నేతలు అభినందనలు తెలియజేస్తూ, రాబోయే రోజుల్లో పార్టీ మరింత పటిష్టంగా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# మహిళలు వై ఎ స్సార్ సిపికి అసలైన మూల స్తంభాలు

**నంది ప్రతినిధి, ఆగస్టు 14, కడప జిల్లా.** రానున్న ఎన్నికల్లో జగనన్న మళ్లీ సీఎం చేయడమే లక్ష్యం. కడప నగరంలోని వై ఎ స్సార్ సిపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా మహిళా సమావేశం నిర్వహించబడింది. కడప జిల్లా మహిళా అధ్యక్షురాలు తెలుగు పులి వెంకటసుబ్బమ్మ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షు పి రవీంద్రనాథ్ రెడ్డి, రాష్ట్ర మాజీ డిప్యూటీ సీఎం ఎస్ బి అంజద్ భాషా, ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాచమల్ల శివప్రసాద్ రెడ్డి, కడప నగర అధ్యక్షులు దీప్తి రెడ్డి, ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా కమిటీ సభ్యులు, మహిళా కమిటీ సభ్యులు, నియోజకవర్గ అధ్యక్షు రాళ్లు, మహిళా అధ్యక్షు రాళ్లు, పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. మహిళలు శక్తి స్వరూపులు ఒక ప్రభుత్వానికి నిలబెట్టాల కుల్చోయ్యాలన్న అది కేవలం మహిళ శక్తితో సాధ్యమని నాయకులు పేర్కొన్నారు. జగనన్నపాలెంలో మహిళా సాధికారత వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మహిళలకు రాజకీయ ఆర్థిక రంగాల్లో 50% రిజర్వేషన్లు కల్పిస్తూ వారికి సమితి స్థానం కల్పించిన ఘనత మన పార్టీకే దక్కుతుంది. కూటమి ప్రభుత్వ వై పల్యాలపై నిలదీత రాష్ట్రంలో ప్రస్తుత కూటం ప్రభుత్వం చేస్తున్న తప్పులను మహిళలే స్వయంగా గడపగడపకు ఎండగట్టి ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. 2029 లక్ష్యంగా కదలిక రానున్న ఎన్నికల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి తిరిగి ముఖ్యమంత్రిని చేయడంలో మహిళలు కీలకపాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.

# వాల్మీకులను ఎస్టీల్లో చేర్చకపోతే తగిన మూల్యం తప్పదు!






**ప్యాపిలిలో ఉవ్వెత్తున ఎగిసిపడిన వాల్మీకుల నిరసన గళం**

**బనగానపల్లె అడ్డరోడ్డు నుండి వాల్మీకి విగ్రహం వరకు భారీ ర్యాలీ**

**నందిపత్రిక -ప్యాపిలి** వాల్మీకులను ఎస్టీల్లో చేర్చకపోతే తగిన మూల్యం తప్పదని రాష్ట్ర వాల్మీకి అధ్యక్షులు పులి కొండన్న, ప్రధాన కార్యదర్శి లాలు స్వామి, ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం తమ న్యాయబద్ధమైన డిమాండైన ఎస్టీ హోదాను సాధించుకోవడానికి వాల్మీకి సామాజిక వర్గం సమరశంఖం పూరించింది. ప్యాపిలి మండల కేంద్రంలో వాల్మీకులు కదం తొక్కారు. స్థానిక బనగానపల్లె అడ్డరోడ్డు నుండి వేలాదిగా తరలివచ్చిన వాల్మీకి బంధువులు, ప్రజా సంఘాల నాయకులు భారీ ర్యాలీగా బయలుదేరి పట్టణంలోని వాల్మీకి విగ్రహం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు.


**అనంతరం వాల్మీకి విగ్రహం వద్ద సభ నిర్వహించారు.**

మాట తప్పిన నాయకులు దగా పడ్డ వాల్మీకులు బహిరంగ సభను ఉద్దేశించి వాల్మీకి సంఘం నాయకులు మాట్లాడుతూ గతంలో ఎన్నికల ముందు నారా చంద్రబాబు నాయుడు, వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఇద్దరూ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చుతామని హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చాక మాట తప్పారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం పెద్ద పెద్ద హామీలు ఇచ్చి,గెలిచిన తర్వాత వాల్మీకుల హక్కులను, వారి ఆశలను గాలికొదిలేశారు.

**ఎస్టీ హోదా ఇచ్చే వరకు విశ్రమించేది లేదు!**

సామాజికంగా, విద్యాపరంగా, ఆర్థికంగా తీవ్రంగా వెనుకబడిన వాల్మీకులకు ఎస్టీ రిజర్వేషన్ కల్పించడం ద్వారానే సమన్యాయం జరుగుతుందని నాయకులు స్పష్టం చేశారు. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరిచి వాల్మీకులను తక్షణమే ఎస్టీ జాబితాలో చేర్చాలని, లేనిపక్షంలో రాబోయే రోజుల్లో అన్ని రాజకీయ పార్టీలకు వాల్మీకుల ఆగ్రహ జ్వాలలు తగలక తప్పదని హెచ్చరించారు. ఎస్టీ హోదా ప్రకటించకపోతే ప్రభుత్వాలు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఖరాకండిగా తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులుబాల రంగయ్య,నాగరాజు,కొండయ్య ,సుదర్శన్, రామాంజి వెంకటేషు, చెన్నకేశవులు జయరాం, రాజు,హనుమప్ప,జింకలప్రతాఫ్,మద్దయ్య,ఉగ్ర నరసింహ, రంగనాయకులు పాల్గొన్నారు.

# పెన్సిల్ మీద 40 మంది సమరయోధుల సూక్ష్మ చిత్రాలు





**నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 14 . (నంది పత్రిక ):**నంద్యాలకు చెందిన ప్రముఖ చిత్రకారుడు కళారత్న చింతలపల్లె కోటేష్ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఒక చిన్న పెన్సిల్ చుట్టూ 40 మంది స్వాతంత్ర సమరయోధుల సూక్ష్మ చిత్రాలను మైక్రో పెన్ను తో వేసి అబ్బురపరిచారు. ఈ చిత్రం వేయడానికి 2 గంటల సమయం పట్టిందన్నారు. ఈ సందర్భంగా కోటేష్ మాట్లాడుతూ భారత దేశానికి బ్రిటిష్ పాలన నుండి 1947 ఆగస్టు 15 న స్వాతంత్ర్యం వచ్చింది. 200 సవంత్సరాల బ్రిటిష్ పాలన అంతమయినది. ఈ చారిత్రక దినాన్ని ప్రతి ఏటా స్వాతంత్ర దినోత్సవం జాతీయ పండుగలా జరుపుకుంటాము. ఇది మన దేశంలో గర్వంగా జెండా ఎగురవేసే పవిత్రమైన రోజు. ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా మనకు స్వేచ్ఛ లభించింది. దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులను గుర్తు చేసుకోవాలి. దేశానికీ స్వాతంత్ర ఫలాలు అందించిన ఆ మహనీయులను స్మరించుకుంటూ ఇలా పెన్సిల్ మీద వినూత్నంగా వేసి ఆ మహానీయులకు చిత్ర నివాళులు అర్పించాను. ఈ చిత్రంలో భరతమాత తమ ముద్దు బిడ్డలైన సమర యోధులను దీవిస్తునట్లు వేసాను. భరతమాత తో కలిపి 40 సూక్ష్మ చిత్రాలను ఒకే పెన్సిల్ మీద చూపించాను. ఈ చిత్రంలో భగత్ సింగ్, చంద్ర శేఖర్ ఆజాద్, సుభాష్ చంద్రబోష్, అల్లూరి సీతారామరాజు, బంకిం చంద్ర చటర్జీ, ఝాన్సీ లక్ష్మీ భాయి,ఛత్రపతి శివాజీ, రాణా ప్రతాప్ సింగ్,సరోజినీ దేవి, బాల గంగాధర తిలక్, గాంధీ, నెహ్రూ, రాజా రామ్ మోహన్ రాయ్, తాంతీయ తోపే, రవీంద్ర నాధ్ ఠాగూర్, స్వామి వివేకానంద, జ్యోతిరావ్ పూలే ఇలా ఎంతో మంది మహా నీయుల సూక్ష్మ చిత్రాలువేసాను.సమరయోధులకు జోహార్లు. భారత్ మాతాకీ జై.

# జాతీయ ఐక్యత చాటాలని హర్ ఘర్ తిరంగా




**బండి ఆత్మకూరు నంది పత్రిక ఆగస్టు 14:** 80వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా బండి ఆత్మకూరులో శుక్రవారం హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారులు యశోద, మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాతో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుని సుస్మిత, ఫిజికల్ డైరెక్టర్ నాగరాజు, రఫీ తదితరులు విద్యార్థులతో భవిష్య పాఠశాల కూడలి వరకు ర్యాలీని చేపట్టారు. ఈ సందర్భంగా తాసిల్దార్ పద్మావతమ్మ పాల్గొని స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యాశాఖ అధికారులు యశోద,మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంట జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి జాతీయ ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ జాతీయ జెండాను గౌరవించాలని కోరారు. దేశానికి స్వాతంత్రం సాధించడంలో ఎందరో వీరులు అమరులైనారని వారందరికీ నివాళులర్పించాలని విద్యార్థులలో దేశభక్తి సామాజిక బాధ్యత పెంపొందించే నినాదాలు నిర్వహించారు. విద్యార్థులలో దేశం పట్ల గౌరవం బాధ్యత కలిగి క్రమశిక్షణ గల పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.

# మహానందిలో వైభవంగా శ్రావణ శుక్రవార పూజలు

**భక్తులు సమర్పించిన చీరలతో శ్రీ కామేశ్వరి అమ్మవారికి ప్రత్యేక అలంకరణ**

**మహానంది ఆగస్టు 14 (నంది పత్రిక):-** ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానందిలో శ్రావణమాసం మొదటి శుక్రవారం పురస్కరించుకుని శ్రీ కామేశ్వరీ అమ్మవారికి ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారు. భక్తులు సమర్పించిన 13 పట్టుచీరలతో శ్రీ కామేశ్వరి అమ్మవారి మూలమూర్తిని,మరో 100 చీరలతో ఆలయ మండపంను సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఈ నయనానందకరమైన రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారిని చూసి భక్తులు పరవశించిపోయారు. ఆలయ ఈవో శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వర శర్మ, హనుమంతు శర్మ, అర్చకులు మణికంఠ శర్మ, హరిహర కుమార శర్మల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. వారణాసి రామ్మోహన్ రావు,విజయలక్ష్మి దంపతులు ఈ పూజా కార్యక్రమానికి దాతలుగా వ్యవహరించారు. పూజల అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు,సిబ్బంది, పాల్గొన్నారు.



# సబ్జా గింజలు తో జాతి పిత గాంధీ చిత్రం



**నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 14 . (నంది పత్రిక ):**నంద్యాల లకు చెందిన డి మాణిక్య రావు ఒక ప్రవేట్ బ్యాంకు లో పనిచేస్తు శుక్రవారం 80 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మన జాతి పిత అయిన గాంధీ చిత్రం ను సబ్జా గింజలు తో చిత్రం ను వేయడం జరిగినది. చిత్రం ను వేయడానికి దాదాపు 2 గంటల సమయం పట్టినది వారు తెలిపారు.

# ఆచార వ్యవహారాలను కాపాడుకోవాలి

**డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తి.తి.దే.**

**తెర్నేకల్లులో ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు**





**దేవనకొండ. ఆగస్ట్ 14 . (నంది పత్రిక ):** మన భారతీయ సంస్కృతికి, సనాతన ధర్మానికి మన ఆచార వ్యవహారాలే పునాదని, మన పూర్వీకులు ఆచరించిన సంప్రదాయాలు, పండుగలు, పూజా విధానాలు, కుటుంబ విలువలు, సత్ప్రవర్తనలు మన జీవన విధానానికి మార్గదర్శకాలని, ఆధునికతను స్వీకరిస్తూనే మన సంస్కృతి, సంప్రదాయాలను విస్మరించకూడదని, ఆచార వ్యవహారాల వెనుక ఉన్న ఆధ్యాత్మిక, నైతిక, సామాజిక ప్రయోజనాలను తెలుసుకుని వాటిని ఆచరించాలని, ముఖ్యంగా యువతకు మన సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని తెలియజేసి, భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో దేవనకొండ మండలం, తెర్నేకల్ గ్రామంలోని శ్రీలక్ష్మి చెన్నమాధవ స్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం అర్చకులు పూదత్తు సూర్యనారాయణ స్వామి, జంగం భానోదయస్వామి భక్తులందరితో గోపూజ మరియు సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహింపచేశారు. మూడు రోజులు ఇస్కాన్ ధర్మ ప్రచారకులు నిత్యతృప్తదాస్ స్వామి చేసిన ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలి నిర్వహించిన భజన కార్యక్రమాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో మండల పెద్దలు కె.మధుసూదన్ రెడ్డి, తెర్నేకల్ ఎంపిటిసి నామాల శ్రీనివాసులు, మాజీ ఎంపిటిసి కె.వీరన్న, పాలాక్షి రెడ్డి, కోటిరెడ్డి, తాజా మాజీ ఉపసర్పంచ్ కనక వీరన్న, భజన మండలి అధ్యక్షులు, కె. చిదానందచారి, గడ్డం నాగరాజు, వడ్డె వెంకటరాముడు, శ్రీనివాసులు రాఘవేంద్ర, జి.నాగరాజు, దొడ్డెప్ప, కె. మల్లేష్, బి. వెంకట రాముడు, గోవర్ధనాచారి, ఎన్. రాజశేఖర్ రెడ్డితోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సూర్యన్ చిన్నపిల్లల ఆసుపత్రి ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం

**స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మూడు రోజులపాటు ఉచిత వైద్య శిబిరం నిర్వహణ**

**వైద్య శిబిరంలో సేవలందిస్తున్న డాక్టర్ నయన్ బాబా, డాక్టర్ సునీత్.**

**ప్రారంభించిన ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ**

**నవజాత శిశువులకు వినికిడి పరీక్షలు, పుట్టుకతో వచ్చే గుండె జబ్బుల స్క్రీనింగ్ తో 2500 విలువగల పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారు**



**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 14 ( నంది పత్రిక )** పద్మావతి నగర్ మెయిన్ రోడ్ లో స్టేడియం దగ్గరలో ఉన్న సూర్యన్ చిన్నపిల్లల ఆసుపత్రి లో శుక్రవారం నుండి ఆదివారం వరకు దేశ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని మూడు రోజులపాటు నిర్వహిస్తున్న ఉచిత నవజాత శిశువులు,చిన్న పిల్లల వైద్య శిబిరం శుక్రవారం ప్రారంభించారు. సూర్యన్ ఆసుపత్రి చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ నయన్ బాబా, డాక్టర్ సునీత్ లు ఏర్పాటుచేసిన ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, జాతీయ కేంద్ర కమిటీ సభ్యులు, లయన్స్ క్లబ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ రవి కృష్ణ, ఐఎంఏ నంద్యాల మాజీ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ నయన్ బాబా,డాక్టర్ సునీత్ మాట్లాడుతూ నవజాత శిశువులకు వినికిడి పరీక్షలు,పుట్టుకతో వచ్చే గుండె జబ్బుల స్క్రీనింగ్ ఉచితంగా చేస్తున్నామని,చిన్నపిల్లల్లో త్వరితగతిన వినికిడి లోపం గుర్తిస్తే సరిచేయడానికి ఆస్కారం ఉంటుందని, అదేవిధంగా గుండె జబ్బులు ఉన్నట్లయితే సరైన సమయంలో ధైర్యాన్ని చికిత్స ద్వారా వారు ఆరోగ్యంగా ఎదగడానికి దోహదపడుతుందని అన్నారు. 2500 విలువగల పరీక్షలు ప్రతి శిశువుకు చేస్తున్నామని తెలిపారు. ప్రతి శిశువు ఆరోగ్యంగా ఎదగాలన్నదే మా ఆశయమని తెలిపారు. ఆదివారం సాయంత్రం వరకు నిర్వహించే ఈ వైద్య శిబిరాన్ని నంద్యాల జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ మధుసూదన రావు మాట్లాడుతూ సూర్యన్ చిన్నపిల్లల ఆసుపత్రి లో నవజాత శిశువులు, చిన్నపిల్లల కోసం మూడు రోజులపాటు దేశ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకుని ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం, ఖరీదైన పరీక్షలు ఉచితంగా చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు డాక్టర్ నయన్ బాబా, డాక్టర్ సునీత్, డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ నాగమణి ,డాక్టర్ మణిదీప్ ,ఆసుపత్రి డైరెక్టర్లు నాగ కుమార్, సుధాకర్ ,ఆసుపత్రి సిబ్బంది,శిబిరంలో చూపించుకోవడానికి శిశువులను తీసుకొచ్చిన తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గొర్రెలు దొంగతనం కేసులో ముగ్గురు నిందితులు అరెస్ట్



**మహానంది ఆగస్టు 14 (నంది పత్రిక):–**మహానంది మండల పరిధిలో గొర్రెలను చోరీ చేసిన ముగ్గురు దొంగలను పోలీసులు అరెస్ట్ చేశారు.పోలీసుల కథనం ప్రకారం.. గత పది రోజుల క్రితం గాజులపల్లి ఆర్ ఎస్ గ్రామ పరిసర ప్రాంతాల్లో రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు 15 గొర్రెలను దొంగిలించారు. దీనిపై బాధితులైన కర్ణాటక రాష్ట్రానికి చెందిన సుబ్బారాయుడు, గౌడప్ప, ముత్తప్ప, కరెప్పలు మహానంది పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుల కోసం రూరల్ సీఐ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మహానంది పోలీసులు గాలింపు చేపట్టారు.ఈ క్రమంలో నంద్యాల ప్రాంతంలోని చాపిరేవుల ప్లై ఓవర్ బ్రిడ్జి వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న రమావత్ ధర్మా నాయక్ (42), జయంపు మహేష్ (23), తోట కోత్తూరయ్య(27) లను అదుపులోకి తీసుకుని విచారించారు. వారు తమ నేరాన్ని అంగీకరించడంతో నిందితులను అరెస్ట్ చేసి,కోర్టులో హాజరుపరచగా నిందితులకు 14 రోజులు రిమాండ్ విధించినట్లు ఎస్ ఐ రామ్మోహన్ రెడ్డి తెలిపారు.వారి వద్ద నుండి దొంగలించబడిన సుమారు రూ.1,50,000/- విలువ గల 15 గొర్రెలను,ఒక స్కోర్పియో కారు ను, ఒక వైర్ కట్టర్ ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.ఈ కేసును వేగంగా ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన మహానంది పోలీసులను జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, అడిషనల్ ఎస్పీ సుస్మితలు ప్రత్యేకంగా అభినందించారు.

# మట్టి టిప్పర్ ఢీకొని గొర్రె మృతి



**మహానంది, ఆగస్టు 14 (నంది పత్రిక):–** మట్టి టిప్పర్ ఢీ కొని గొర్రె మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.శుక్రవారం గాజులపల్లి ఆంజనేయ పురం గ్రామాల మధ్య వున్న తెలుగుగంగ కాలువ వద్ద రోడ్డు దాటుతుండగా మట్టి టిప్పర్ డీ కొట్టి వెళ్ళిపోయిందని యజమాని మాలప్ప, ముత్తప్ప, బీరప్పలు తెలిపారు.అధికారులు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

# దేశభక్తిని చాటుచూ భారీ ర్యాలీ..

### పురవీధులలో ర్యాలీ నిర్వహిస్తున్న, వివిధ శాఖ అధికారులు, సిబ్బంది



**చాగలమర్రి ఆగస్టు 14 నంది పత్రిక** స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని చాగలమర్రిలో శుక్రవారం మండల అధికారులు వివిధ శాఖ అధికారులు సిబ్బంది, తిరంగ జెండా చేతపట్టి ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి గాంధీ సెంటర్ మీదుగా విద్యార్థిని విద్యార్థులచే జాతీయ సమైక్యతను గూర్చిన నినాదాలు చేస్తూ పురవీధులలోని గాంధీ సెంటర్ మీదుగా పాత బస్టాండ్ వరకు దేశభక్తిని చాటుచూ ర్యాలీ నిర్వహించారు. మానవహారంగా నిలబడి జాతీయ జెండా ప్రాధాన్యత గురించి వివరించారు. ప్రతి ఒక్క రూ జాతీయ జెండాను గౌరవించాలని ఎంపీడీవో తాహిర్ హుస్సేన్, తహసిల్దార్ ఫణీంద్రుడు, వివిధ శాఖ మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీ నాయకులు తెలియజేశారు. ప్రతి కుటుంబం ప్రతి ఇంటి మీద జాతీయ జెండా ఎగురవేయాలని సూచించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు, అంగన్వాడి ఆరోగ్య,ఆశా కార్యకర్తలు రాజకీయ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 15న పట్టణంలో మాంసం విక్రయాలు బంద్.. కమిషనర్ పి కిషోర్



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 14 నంది పత్రిక** ఆళ్లగడ్డ పట్టణంలో ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా అన్ని మాంసం దుకాణాలను మూసివేయాలని అధికారులు ఆదేశించారు. శుక్రవారం మున్సిపల్ కమిషనర్ కిశోర్ మాట్లాడుతూ.. ఎక్కడ జంతువుల వధ, మాంస విక్రయం, హోటల్లో రెస్టారెంట్లలో మాంసం విక్రయించరాదని కమిషనర్ పేర్కొన్నారు. మాంసం వ్యాపారులకు ఈ మేరకు నోటీసులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ కిశోర్ హెచ్చరించారు.

# నంద్యాల జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సి.డబ్ల్యూ.సి) చైర్‌పర్సన్ గా దండే వెంకట్ నరేష్ నియామకం

### మంత్రి ఎన్ఎండి ఫరూక్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన వెంకట్ నరేష్



**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 14 ( నంది పత్రిక )** నంద్యాల జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సి.డబ్ల్యూ.సి) చైర్‌పర్సన్ గా కరుణామయ విద్యాసంస్థల కరస్పాండెంట్ దండే వెంకట్ నరేష్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించింది. ఈ నియామకం సందర్భంగా దండే వెంకట్ నరేష్ నంద్యాలలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు వారికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తును దిద్ది తీర్చడంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ పాత్ర అత్యంత కీలకమైనదని . విద్యావేత్తగా ఎంతో అనుభవం ఉన్న దండే వెంకట్ నరేష్ ఈ పదవికి పూర్తి న్యాయం చేస్తారని నమ్ముతున్నానన్నారు. "జిల్లాలో అనాథలు, వీధిబాలలు, ఆపదలో ఉన్న చిన్నారుల సంక్షేమం కోసం కమిటీ అంకితభావంతో పనిచేయాలని . బాలల హక్కుల పరిరక్షణకు, వారికి మెరుగైన పునరావాసం అందించడానికి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం ఉంటుందని తెలిపారుఈ సందర్భంగా దండే వెంకట్ నరేష్ మాట్లాడుతూ జిల్లాలోని పిల్లల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. అనాథ, అనాథరణకు గురైన చిన్నారులకు పునరావాసం కల్పిస్తూ, వారికి మెరుగైన భవిష్యత్తు అందించడమే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు . తన నియామకానికి సహకరించిన ప్రభుత్వం, మంత్రివర్యులు ఫరూక్ గారికి, జిల్లా నాయకులకు ఈ సందర్భంగా ఆయన మరోసారి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దండే దస్తగిరి, బింగు మల్లే శ్యాంసుందర్ గుప్తా, సూలం బుజ్జి, కొమ్ము శ్రీహరి తదితరులు పాల్గొన్నారు



# వైఎస్ఆర్ కడప జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్‌కు అరుదైన గౌరవం

**కడప బ్యూరో చీఫ్ ఆగస్టు 14 నంది పత్రిక** వైఎస్ఆర్ కడప జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఐపీఎస్, దేశంలోని అత్యుత్తమ పోలీసు నాయకత్వాన్ని గుర్తించే ఖీుఎవ ×అఽఱుూాంఱు ూశీర్ సంస్థల 2026 ఎంపికలో భారతదేశంలోని 100 మంది ఉత్తమ పోలీసు చీఫ్‌లలో ఒకరిగా స్థానం సంపాదించడం గర్వించదగిన విషయం. సమర్థవంతమైన పోలీసింగ్, శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, ప్రజా భద్రత, ప్రజలకు అనుకూలమైన పోలీసు పరిపాలన పట్ల ఆయన చూపుతున్న నిబద్ధతకు ఈ గుర్తింపు విశిష్టమైన ప్రశంస. పోలీసు నాయకత్వం, నేర నియంత్రణ, ప్రజల విశ్వాసం, పారదర్శకత, నూతన విధానాల అమలు, నిర్ణయాత్మక నాయకత్వం, సంక్షోభ నిర్వహణ మరియు ప్రజలకు పోలీసుల స్పందన వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ ఎంపిక జరిగినట్లు సంస్థలు పేర్కొన్నాయి.

**వృత్తి నైపుణ్యంతో కూడిన నాయకత్వం:** కడప జిల్లా ఎస్పీగా శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ వృత్తి నైపుణ్యం, క్రమశిక్షణ, సమర్థవంతమైన పర్యవేక్షణ మరియు క్షేత్రస్థాయి పోలీసింగ్‌కు ప్రాధాన్యతనిస్తూ విధులు నిర్వహిస్తున్నారు. పోలీస్ స్టేషన్ల పనితీరును నిరంతరం పర్యవేక్షించడం, సిబ్బంది విధులను సమర్థవంతంగా నిర్వహించేలా చూడటం, పెట్రోలింగ్‌ను బలోపేతం చేయడం, ప్రజల ఫిర్యాదులపై వేగంగా స్పందించడం వంటి చర్యల ద్వారా ప్రజలకు మరింత చేరువైన, బాధ్యతాయుతమైన పోలీసు వ్యవస్థను బలోపేతం చేస్తున్నారు.నివారణాత్మక పోలీసింగ్‌కు కూడా ఆయన ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు. పోలీస్ స్టేషన్ల ఆకస్మిక తనిఖీలు, సిబ్బంది పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించడం, పెట్రోలింగ్‌ను బలోపేతం చేయడం, అత్యవసర సేవలకు పోలీసుల స్పందనను పర్యవేక్షించడం వంటి చర్యలు జిల్లా పోలీసుల పనితీరును మెరుగుపరుస్తున్నాయి.

**మహిళలు, బాలలు మరియు బలహీన వర్గాల భద్రత:** ఆయన నాయకత్వంలో మహిళలు, బాలలు మరియు సమాజంలోని బలహీన వర్గాల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రజలకు అనుకూలమైన పోలీసింగ్ అంటే కేవలం నేరాలను నియంత్రించడం మాత్రమే కాకుండా, బాధితుల పట్ల సున్నితంగా వ్యవహరించడం, వారికి అందుబాటులో ఉండటం మరియు వారి సమస్యలపై తక్షణమే స్పందించడం కూడా.

**ఆధునిక సాంకేతికతతో సమర్థవంతమైన పోలీసింగ్** ప్రస్తుత కాలంలో పోలీసింగ్ ఎదుర్కొంటున్న కొత్త సవాళ్లను దృష్టిలో ఉంచుకుని సాంకేతిక పరిజ్ఞానం, ఇంటెలిజెన్స్ ఆధారిత పోలీసింగ్, సైబర్ నేరాల నియంత్రణ, కమ్యూనిటీ పోలీసింగ్ మరియు వృత్తిపరమైన దర్యాప్తు వంటి ఆధునిక విధానాలకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ విధంగా జిల్లా పోలీసింగ్‌ను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు ఆయన నాయకత్వం దోహదపడుతోంది.

**దేశవ్యాప్తంగా గుర్తింపు:** నిర్వహించిన ఈ ఎంపికలో అధికారిక సమాచారం, పరిపాలనా రికార్డులు, మీడియా కథనాలు, నిపుణుల అభిప్రాయాలు, ప్రజా సమాచారం మరియు క్షేత్రస్థాయి స్పందన వంటి అంశాలను పరిగణనలోకి తీసుకున్నట్లు సంస్థలు పేర్కొన్నాయి. కేవలం నేరాల గణాంకాలకే కాకుండా నాయకత్వ లక్షణాలు, ప్రజా అనుకూల పోలీసింగ్, నూతన ఆలోచనలు, పారదర్శకత, ప్రజల విశ్వాసం, ప్రతిష్ఠ మరియు క్లిష్ట పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనే సామర్థ్యానికి కూడా ప్రాధాన్యత ఇచ్చారు.

అందువల్ల, భారతదేశంలోని 100 మంది ఉత్తమ పోలీసు చీఫ్‌లలో ఒకరిగా శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఎంపిక కావడం ఆయన వ్యక్తిగత ప్రతిభకు మాత్రమే కాకుండా కడప జిల్లా పోలీసు శాఖకు, వైఎస్ఆర్ కడప జిల్లా ప్రజలకు కూడా గర్వకారణం.

**ప్రగతిశీల పోలీసు నాయకత్వానికి ప్రతీక:** సమర్థవంతమైన పోలీసింగ్ అనేది కేవలం నేర నియంత్రణ మరియు చట్ట అమలుకే పరిమితం కాదని, ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించడం, నేరాలను ముందుగానే అరికట్టడం, బలహీన వర్గాలను రక్షించడం, పోలీసు వ్యవస్థలో జవాబుదారీతనాన్ని పెంచడం మరియు ప్రజలకు పోలీసు శాఖను మరింత చేరువ చేయడం కూడా సమర్థవంతమైన పోలీసు నాయకత్వంలో భాగమేనని ఆయన తన విధానాల ద్వారా చాటిచెబుతున్నారు. ఈ గుర్తింపు ఆయన నాయకత్వ సామర్థ్యాలకు, వృత్తి నిబద్ధతకు, ప్రజా సేవ పట్ల అంకితభావానికి తగిన గౌరవం. అదే సమయంలో, కడప జిల్లా పోలీసు సిబ్బంది మరింత ఉత్సాహంతో, అంకితభావంతో ప్రజాసేవ చేయడానికి ఇది ప్రేరణగా నిలుస్తుంది. ఈ గౌరవం కేవలం శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ వ్యక్తిగత విజయమే కాకుండా, ఆయన నాయకత్వంలో పనిచేస్తున్న మొత్తం కడప జిల్లా పోలీసు శాఖ యొక్క సమిష్టి కృషికి లభించిన గుర్తింపుగా కూడా భావించవచ్చు.

**కడప జిల్లా ప్రజల అభినందనలు:** భారతదేశంలోని 100 మంది ఉత్తమ పోలీసు చీఫ్‌లలో ఒకరిగా ఎంపికైన వైఎస్ఆర్ కడప జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఐపీఎస్‌కు వైఎస్ఆర్ కడప జిల్లా ప్రజలు హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ప్రజల భద్రత, శాంతిభద్రతలు మరియు సమాజ శ్రేయస్సు కోసం ఆయన అందిస్తున్న సేవ లకు ఈ గుర్తింపు మరింత ప్రోత్సాహాన్ని అందించాలని,లీ వైఎస్ఆర్ కడప జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్‌కు అరుదైన వైఎస్ఆర్ కడప జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఐపీఎస్, దేశంలోని అత్యుత్తమ పోలీసు నాయకత్వాన్ని గుర్తించే ఖీుఎవ ×అఽఱుూాంఱు ూశీర్ సంస్థల 2026 ఎంపికలో భారతదేశంలోని 100 మంది ఉత్తమ పోలీసు చీఫ్‌లలో ఒకరిగా స్థానం సంపాదించడం గర్వించదగిన విషయం సమర్థవంతమైన పోలీసింగ్, శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, ప్రజా భద్రత, ప్రజలకు అనుకూలమైన పోలీసు పరిపాలన పట్ల ఆయన చూపుతున్న నిబద్ధతకు ఈ గుర్తింపు విశిష్టమైన ప్రశంస. పోలీసు నాయకత్వం, నేర నియంత్రణ, ప్రజల విశ్వాసం, పారదర్శకత, నూతన విధానాల అమలు, నిర్ణయాత్మక నాయకత్వం, సంక్షోభ నిర్వహణ మరియు ప్రజలకు పోలీసుల స్పందన వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ ఎంపిక జరిగినట్లు సంస్థలు పేర్కొన్నాయి.

**వృత్తి నైపుణ్యంతో కూడిన నాయకత్వం:** కడప జిల్లా ఎస్పీగా శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ వృత్తి నైపుణ్యం, క్రమశిక్షణ, సమర్థవంతమైన పర్యవేక్షణ మరియు క్షేత్రస్థాయి పోలీసింగ్‌కు ప్రాధాన్యతనిస్తూ విధులు నిర్వహిస్తున్నారు. పోలీస్ స్టేషన్ల పనితీరును నిరంతరం పర్యవేక్షించడం, సిబ్బంది విధులను సమర్థవంతంగా నిర్వహించేలా చూడటం, పెట్రోలింగ్‌ను బలోపేతం చేయడం, ప్రజల ఫిర్యాదులపై వేగంగా స్పందించడం వంటి చర్యల ద్వారా ప్రజలకు మరింత చేరువైన, బాధ్యతాయుతమైన పోలీసు వ్యవస్థను బలోపేతం చేస్తున్నారు.నివారణాత్మక పోలీసింగ్‌కు కూడా ఆయన ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు. పోలీస్ స్టేషన్ల ఆకస్మిక తనిఖీలు, సిబ్బంది పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించడం, పెట్రోలింగ్‌ను బలోపేతం చేయడం, అత్యవసర సేవలకు పోలీసుల స్పందనను పర్యవేక్షించడం వంటి చర్యలు జిల్లా పోలీసుల పనితీరును మెరుగుపరుస్తున్నాయి.

**మహిళలు, బాలలు మరియు బలహీన వర్గాల భద్రత:** ఆయన నాయకత్వంలో మహిళలు, బాలలు మరియు సమాజంలోని బలహీన వర్గాల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రజలకు అనుకూలమైన పోలీసింగ్ అంటే కేవలం నేరాలను నియంత్రించడం మాత్రమే కాకుండా, బాధితుల పట్ల సున్నితంగా వ్యవహరించడం, వారికి అందుబాటులో ఉండటం మరియు వారి సమస్యలపై తక్షణమే స్పందించడం కూడా.

**ఆధునిక సాంకేతికతతో సమర్థవంతమైన పోలీసింగ్** ప్రస్తుత కాలంలో పోలీసింగ్ ఎదుర్కొంటున్న కొత్త సవాళ్లను దృష్టిలో ఉంచుకుని సాంకేతిక పరిజ్ఞానం, ఇంటెలిజెన్స్ ఆధారిత పోలీసింగ్, సైబర్ నేరాల నియంత్రణ, కమ్యూనిటీ పోలీసింగ్ మరియు వృత్తిపరమైన దర్యాప్తు వంటి ఆధునిక విధానాలకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ విధంగా జిల్లా పోలీసింగ్‌ను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు ఆయన నాయకత్వం దోహదపడుతోంది.

**దేశవ్యాప్తంగా గుర్తింపు:** ఖీుఎవ ×అఽఱుూాంఱు ూశీర్ నిర్వహించిన ఈ ఎంపికలో అధికారిక సమాచారం, పరిపాలనా రికార్డులు, మీడియా కథనాలు, నిపుణుల అభిప్రాయాలు, ప్రజా సమాచారం మరియు క్షేత్రస్థాయి స్పందన వంటి అంశాలను పరిగణనలోకి తీసుకున్నట్లు సంస్థలు పేర్కొన్నాయి. కేవలం నేరాల గణాంకాలకే కాకుండా నాయకత్వ లక్షణాలు, ప్రజా అనుకూల పోలీసింగ్, నూతన ఆలోచనలు, పారదర్శకత, ప్రజల విశ్వాసం, ప్రతిష్ఠ మరియు క్లిష్ట పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనే సామర్థ్యానికి కూడా ప్రాధాన్యత ఇచ్చారు.అందువల్ల, భారతదేశంలోని 100 మంది ఉత్తమ పోలీసు చీఫ్‌లలో ఒకరిగా శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఎంపిక కావడం ఆయన వ్యక్తిగత ప్రతిభకు మాత్రమే కాకుండా కడప జిల్లా పోలీసు శాఖకు, వైఎస్ఆర్ కడప జిల్లా ప్రజలకు కూడా గర్వకారణం.

**ప్రగతిశీల పోలీసు నాయకత్వానికి ప్రతీక:** సమర్థవంతమైన పోలీసింగ్ అనేది కేవలం నేర నియంత్రణ మరియు చట్ట అమలుకే పరిమితం కాదని, ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించడం, నేరాలను ముందుగానే అరికట్టడం, బలహీన వర్గాలను రక్షించడం, పోలీసు వ్యవస్థలో జవాబుదారీతనాన్ని పెంచడం మరియు ప్రజలకు పోలీసు శాఖను మరింత చేరువ చేయడం కూడా సమర్థవంతమైన పోలీసు నాయకత్వంలో భాగమేనని ఆయన తన విధానాల ద్వారా చాటిచెబుతున్నారు. ఈ గుర్తింపు ఆయన నాయకత్వ సామర్థ్యాలకు, వృత్తి నిబద్ధతకు, ప్రజా సేవ పట్ల అంకితభావానికి తగిన గౌరవం. అదే సమయంలో, కడప జిల్లా పోలీసు సిబ్బంది మరింత ఉత్సాహంతో, అంకితభావంతో ప్రజాసేవ చేయడానికి ఇది ప్రేరణగా నిలుస్తుంది. ఈ గౌరవం కేవలం శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ వ్యక్తిగత విజయమే కాకుండా, ఆయన నాయకత్వంలో పనిచేస్తున్న మొత్తం కడప జిల్లా పోలీసు శాఖ యొక్క సమిష్టి కృషికి లభించిన గుర్తింపుగా కూడా భావించవచ్చు.

**కడప జిల్లా ప్రజల అభినందనలు:** భారతదేశంలోని 100 మంది ఉత్తమ పోలీసు చీఫ్‌లలో ఒకరిగా ఎంపికైన వైఎస్ఆర్ కడప జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఐపీఎస్‌కు వైఎస్ఆర్ కడప జిల్లా ప్రజలు హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ప్రజల భద్రత, శాంతిభద్రతలు మరియు సమాజ శ్రేయస్సు కోసం ఆయన అందిస్తున్న సేవ లకు ఈ గుర్తింపు మరింత ప్రోత్సాహాన్ని అందించాలని, భవిష్యత్తులో కూడా ఆయన మరెన్నో ఉన్నత విజయాలు సాధించాలని కడప జిల్లా ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. భవిష్యత్తులో కూడా ఆయన మరెన్నో ఉన్నత విజయాలు సాధించాలని కడప జిల్లా ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.




# మొక్క నాటడం అంటే.. భావితరాల భవిష్యత్తుకు భరోసా ఇవ్వడమే!

### 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సిరివెళ్లలో విస్తృతంగా పచ్చదనం కార్యక్రమాలు

### మొక్కలు నాటి సంరక్షించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత: ఎమ్మార్వో విజయ శ్రీ



**సిరివెళ్ల (నంది పత్రిక)** మొక్క నాటడం అంటే కేవలం పచ్చదనాన్ని పెంపొందించడం మాత్రమే కాదని,భావితరాలకు ఆరోగ్యకరమైన, సురక్షితమైన భవిష్యత్తును అందించడమేనని సిరివెళ్ల ఎమ్మార్వో విజయ శ్రీ అన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని,మొక్కలు నాటి వాటిని సంరక్షించడాన్ని సామాజిక బాధ్యతగా స్వీకరించాలని ఆమె పిలుపునిచ్చారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం సిరివెళ్ల గ్రామపంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో పచ్చదనం పెంపొందించే కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించారు. మండల అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో విజయ శ్రీ పాల్గొని మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో విజయ శ్రీతో పాటు ఎంపీడీవో శివ మల్లేశ్వరప్ప, గ్రామ పంచాయతీ కార్యదర్శి నరసింహ తదితరులు మొక్కలు నాటారు.

**పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించారు.** ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల పరిసరాలు, కార్యాలయాలు,ప్రభుత్వ భవనాల ప్రాంగణాల్లో వీలైనన్ని మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని సూచించారు. మొక్క నాటితే సరిపోదు..సంరక్షణే కీలకం మొక్కలు నాటడంతో కార్యక్రమం పూర్తయినట్లు కాదని ఎమ్మార్వో విజయ శ్రీ పేర్కొన్నారు. నాటిన మొక్కలు ఏపుగా పెరిగి భవిష్యత్తులో పెద్ద చెట్లుగా మారేలా నిరంతరం నీరు అందించడం,రక్షణ చర్యలు చేపట్టడం ఎంతో ముఖ్యమన్నారు. మొక్కను నాటిన వ్యక్తే దాని సంరక్షణ బాధ్యతను తీసుకున్నప్పుడే పచ్చదనం కార్యక్రమం ఆశించిన ఫలితాలను ఇస్తుందని తెలిపారు.పచ్చదనం పెరిగితే వాతావరణ సమతుల్యత మెరుగుపడటంతో పాటు కాలుష్యం తగ్గుతుందని, తద్వారా ప్రజలకు ఆరోగ్యకరమైన జీవన వాతావరణం ఏర్పడుతుందని అధికారులు తెలిపారు. స్వచ్ఛమైన గాలి,పరిశుభ్రమైన వాతావరణం,ప్రజల ఆరోగ్యం కోసం చెట్ల పెంపకం అత్యంత అవసరమని పేర్కొన్నారు.పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత పర్యావరణ పరిరక్షణ అనేది ప్రభుత్వం మాత్రమే చేపట్టాల్సిన కార్యక్రమం కాదని,ప్రతి పౌరుడు తన బాధ్యతగా భావించి ముందుకు రావాలని అధికారులు పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో పచ్చదనం విస్తరించేందుకు ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమన్నారు.సిరివెళ్ల మండలంలో పచ్చదనం పెంపొందించేందుకు అందుబాటులో ఉన్న మొక్కలు,నర్సరీల వివరాలను ప్రజలకు చేరువ చేయడంతో పాటు మొక్కల పెంపకం,సంరక్షణపై అవగాహన కల్పించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు. **ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలి**స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, అది పెద్ద చెట్టుగా ఎదిగే వరకు బాధ్యతగా సంరక్షించాలని అధికారులు పిలుపునిచ్చారు. నేడు నాటే ఒక్క మొక్క రేపటి తరాలకు నీడనిచ్చే చెట్టుగా మారుతుందని,నేటి పచ్చదనం భావితరాల ఆరోగ్యానికి,పర్యావరణ భద్రతకు బలమైన పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు,సచివాలయ సిబ్బంది,ఆశావర్కర్లు,వెలుగు సిబ్బంది,సంబంధిత శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రుద్రవరంలో ఘనంగా 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ

**రుద్రవరం ప్రతినిధి ఆగస్టు 14 (నంది పత్రిక):** స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మండల కేంద్రమైన రుద్రవరంలో 'హర్ ఘర్ తిరంగా'ర్యాలీ ఘనంగా నిర్వహించారు. డిప్యూటీ తహశీల్దార్ చంద్రశేఖరయ్యాఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం నుండి అమ్మవారి శాల సెంటర్ వరుకు మువ్వన్నెల జెండాలతో జాతీయ జెండా విశిష్టత నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. అమ్మవారి శాల సెంటర్ వద్ద నశా ముక్త్ భారత్ అధికారులు విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటి మీద జాతీయ జెండాను ఎగరేసి దేశభక్తిని మన ఐక్యతను చాటి చెప్పాలని, జాతీయ జెండా దేశ గౌరవానికి సమగ్రతకు సార్వభౌమాధికారానికి చిహ్నమని కుల మతాల కతీతంగా దేశభక్తిని చాటే జాతీయ జెండాను అందరూ ఎగురవేయాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాగ్యలక్ష్మి, ఎంఈఓ వెంకటస్వామి రెడ్డి, ఎస్సై జయప్ప, హెడ్మాస్టర్ వెంకటరమణ తోపాటు పలువురు అధికారులు విద్యార్థులు పోలీసులు పాల్గొన్నారు.



నంది పత్రిక



# గ్రామ సచివాలయ వ్యవస్థ కనుమరుగయ్యే పరిస్థితి

### పోతిరెడ్డి నాగార్జున రెడ్డి



**పోరుమామిళ్ల, ఆగస్టు 14: (నంది పత్రిక )** గ్రామ సచివాలయ వ్యవస్థను కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని మాజీ పంచాయతీరాజ్ & రూరల్ డెవలప్మెంట్ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి ఆరోపించారు. ముందుగా స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలుగు ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ఆచరణలోకి తీసుకువచ్చిందన్నారు. తాను ప్రభుత్వ సలహాదారుగా పనిచేసిన సమయంలో రాష్ట్రంలోని 17 జిల్లాల్లో పర్యటించి సచివాలయాల పనితీరును పరిశీలించానని, ప్రజలు సచివాలయ వ్యవస్థపై సంతృప్తి వ్యక్తం చేసేవారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 15,004 గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేసి, ఒకే నోటిఫికేషన్ ద్వారా దాదాపు 1.40 లక్షల ఉద్యోగాలను నిరుద్యోగ యువతకు కల్పించామని చెప్పారు. సుమారు 50 కుటుంబాలకు ఒక వాలంటీర్ చొప్పున 2.50 లక్షల మంది వాలంటీర్లను నియమించి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను నేరుగా ప్రజల వద్దకు చేర్చినట్లు పేర్కొన్నారు. సచివాలయాల ద్వారా 536 రకాల ప్రభుత్వ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. రైతు భరోసా కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు, డిజిటల్ లైబ్రరీలు, పాల సేకరణ కేంద్రాలు తదితర మౌలిక సదుపాయాలను వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని అన్నారు.రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ సలహాలు, సూచనలు అందించడంతో పాటు గిట్టుబాటు ధర లేని పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేసే విధానం అమలు చేశామని నాగార్జున రెడ్డి తెలిపారు. ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందించడంతో పాటు ఇంటింటికీ వెళ్లి బీపీ, షుగర్ వంటి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందించేవారని చెప్పారు.అదేవిధంగా సచివాలయాల ద్వారా బస్సు, రైల్వే, విమాన టికెట్ల బుకింగ్ వంటి సేవలు, భూముల రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన సదుపాయాలు కూడా ప్రజలకు అందుబాటులో ఉండేవని తెలిపారు.అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామ సచివాలయ వ్యవస్థలో అనేక సేవలు కనుమరుగయ్యాయని ఆరోపించారు. గతంలో ఒక్కో సచివాలయంలో 10 నుంచి 13 మంది వరకు సిబ్బంది ఉండగా, ప్రస్తుతం చాలా చోట్ల కేవలం నలుగురు లేదా ఐదుగురు సిబ్బందితోనే వ్యవస్థ నడుస్తోందని అన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే రాబోయే రోజుల్లో గ్రామ సచివాలయ వ్యవస్థ పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం ఉందని నాగార్జున రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. సచివాలయ వ్యవస్థకు పూర్వ వైభవం రావాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు.

# ఐఈసి క్యాంపియన్.



**బేతంచెర్ల ఆగస్టు 14 ( నంది పత్రిక ).** బేతంచెర్ల మండలం ఆర్ఎస్.రంగాపురం గ్రామంలో, ఏపీ సాక్స్ మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దిశ ఎల్ఈడి ఆద్వర్యంలో హెచ్ఐవి/ఎయిడ్స్ ,సుఖ వ్యాధుల లపై అవగాహన కార్యక్రమంను సిడబ్ల్యూ సి.రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హెచ్.ఐ.వి వ్యాధి పట్ల,యువతకు హెచ్.ఐ.వి పట్ల అవగాహన కలిగి ఉండడం వల్ల,హెచ్.ఐ.వికి గురి కాకుండా చూసుకోవచ్చని,చికిత్స కన్నా నివారణ మంచిదని తెలిపారు.హెచ్.ఐ.వి కేవలం అసురక్షిత లైంగిక సంబంధాలు ,హెచ్.ఐ.వి ఉన్న గర్భిణీ నుండి పుట్ట బోయే బిడ్డకు,హెచ్ఐవితో కలుషితమైన సూదులు,సిరంజీలు, పరీక్షింపబడని రక్తము ద్వారా మాత్రమే సంక్రమించే అవకాశం ఉందని తెలిపారు.ఇక ప్రభుత్వ ఆసుపత్రులలో హెచ్.ఐ.వి పరీక్షలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని, అలాగే పరీక్షలు చేయించు కున్న వారి వివరాలు గోప్యంగా ఉంచ బడతాయని తెలిపారు. అదే విదంగా హెచ్.ఐ.వి. ఉంది అని నిర్ధారణ అయితే,జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎఆర్ టి కేంద్రాలు, లింక్ ఎఆర్టి కేంద్రాల ద్వారా ఉచితంగా ఎఆర్టి మందులు అందుబాటులో ఉన్నాయని, మందులు వాడుతూ, వైద్యుల సలహాలు పాటించి నట్లయితే ఎటువంటి ఆరోగ్య పరమైన ఇబ్బందులు లేకుండా,జీవితం కొనసాగించ వచ్చునని తెలియచేశారు. హెచ్.ఐ.వి. ఉందనే కారణంతో వివక్ష చూపకూడదు అని, అది హెచ్.ఐ.వి./ ఎయిడ్స్ చట్టం -2017 ప్రకారం శిక్షార్హమైన నేరమని తెలియచేశారు. హెచ్.ఐ.వి. పట్ల ఎటువంటి సందేహాలు/ అనుమానాలు ఉన్నా,జాతీయ హెల్ప్ లైన్ 1097 కు ఫోన్ చేసి, నివృత్తి చేసుకోవచ్చని తెలియ చేశారు. కండోమ్ బాక్సు ఇబ్బందులు గురించి చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమం ఉమ్మడి కర్నూల్ జిల్లాలో గ్రామాల్లో అవగహన సదస్సులు మరియు సేవలు అందించడం జరుగుతుంది. ముఖ్యంగా యువత, మహిళలు, పొదుపు సంఘాలు, కార్మికులు ,గ్రామ ప్రజలను భాగస్వాములు చెయ్యాలి అని చేప్పడం జరిగింది, ఈ కార్యక్రమంలో,స్థానిక ప్రజలు పాల్గొనడం జరిగింది.

# బద్వేల్ మున్సిపాలిటీలో ఘనంగా మొక్కలు నాటే కార్యక్రమం



**బద్వేల్, ఆగస్టు 14: (నంది పత్రిక )** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న " పేరెంట్స్ ఇన్ నేషన్ బిల్డింగ్ అనే నేను" కార్యక్రమంలో భాగంగా బద్వేల్ మున్సిపాలిటీలో శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని మైదుకూరు రోడ్డులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీ ఏ. చంద్రమోహన్, టీడీపీ బద్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీ మంచూరు సూర్యనారాయణ రెడ్డి పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆర్డీవో చంద్రమోహన్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని క్రమం తప్పకుండా సంరక్షించడం కూడా ఎంతో ముఖ్యమని తెలిపారు. పచ్చదనం పెంపొందించేందుకు ప్రజలు పెద్ద ఎత్తున మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు.టీడీపీ బద్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మంచూరు సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ మొక్కలను పెంచడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ మున్సిపల్ కమిషనర్ శ్రీ కృష్ణ, అటవీ రేంజ్ అధికారి శ్రీ నయీమ్ అలీ, మండల రెవెన్యూ అధికారి శ్రీ ఏ. తిరుమల బాబు, యువ నిపుణులు శ్రీ ఎస్.కె. బాషాతో పాటు మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ఆసుపత్రుల ఆవరణలతో పాటు పట్టణ ప్రాంతాల్లో విస్తృతంగా మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం సూచించిన నేపథ్యంలో బద్వేల్ మున్సిపాలిటీలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# తిమ్మాపురంలో ఘనంగా 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ

### ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి



**మహానంది ఆగస్టు 14 (నంది పత్రిక):-** దేశభక్తిని చాటుకుంటూ ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని మహానంది తహశీల్దార్ రమాదేవి పిలుపునిచ్చారు. 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలో ఘనంగా ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయ పతాకాలను చేతపట్టుకుని గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక బస్టాండ్ ఆవరణలో విద్యార్థులు, అధికారులు కలిసి మానవహారంగా ఏర్పడి, దేశభక్తి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో శర్మ, డిప్యూటీ ఎంపీడీవో సంజీవ కుమార్,పాఠశాల సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

# మల్యాల గ్రామం లో టీడీపీ ఇంటింటి ప్రచారం.

**నందికొట్కూరు ఆగష్టు 14(నంది పత్రిక )**నందికొట్కూరు మండల పరిధిలోశుక్రవారం మల్యాల గ్రామం నందు టిడిపి మండల కన్వీనర్ మండ్రా సురేంద్రనాధ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల నమ్మకం -అభివృధి సంక్షేమ కార్యక్రమం లో భాగంగా ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ వారు ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి కార్యక్రమాల కరపత్రాలను ప్రజలకు అందిస్తూ వివరించారు. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న కుటమి ప్రభుత్వం సియం చంద్రబాబు నాయుడు పాలనను ఆశీర్వాదించాలని వారు ప్రజలను కోరారు. అనంతరం మండల కన్వీనర్ మండ్రా సురేంద్రనాధ్ రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ ని నెరవేర్చిన ఘనత సియం చంద్రబాబుకే దక్కినదాని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమములో టీడీపీ మండల నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

**మద్రిపాడు ఆగస్టు 14నంది పత్రిక :** మద్రిపాడు మండలంలోని ప్రాథమిక,ఉన్నత పాఠశాలలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల స్థానంలో తాత్కాలిక ప్రాతిపదికన అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారులు తిరుపతయ్య,ధనలక్ష్మి తెలియజేశారు.పాఠశాలలలో ఉపాధ్యాయుల కొరతను అధిగమించి విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించేందుకు విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ నియామకాలు చేపడుతున్నట్లు వారు తెలియజేశారు.అర్హత కలిగిన అభ్యర్థులు నిర్ణీత దరఖాస్తు నమూనాలో తమ దరఖాస్తులను 21.08.2026 లోపల మండల విద్యాశాఖ కార్యాలయంలో సమర్పించవలసి ఉంటుందనీ,ఎంపిక ప్రతిభ ఆధారంగా పూర్తి పారదర్శకంగా నిర్వహించబడుతుందనీ,స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందని వారు తెలియజేశారు. మండలంలోని కంప సముద్రం ఎస్సీ,కదిరినేనిపల్లి,పెద మాచనూరు,కొత్తూరు,భీమవరం వెస్ట్,పాత అల్లంపాడు,సన్నువారి పల్లి,రాజులపాడు,పెగళ్లపాడు ఎస్సీ,ఉమ్మాయపల్లి,పడమటి నాయుడు పల్లి,చుంచులూరు ఎస్సీ,రామానాయుడు పల్లి ప్రాథమిక పాఠశాలలలోనూ,కదిరినాయుడు పల్లి,కంపసముద్రం ఉన్నత పాఠశాలలలోనూ ఒక్కొక్క పోస్టు వంతున,పొంగూరు ఉన్నత పాఠశాలలో రెండు పోస్టులు వంతున మొత్తం 17 సెకండరీ గ్రేడ్ టీచర్ ఖాళీలలో ఈ నియామకాలు చేపడుతున్నట్టు వారు తెలియజేశారు.

# ప్రభుత్వ అధికారులు కూటమినేతలు హర్ ఘర్ తిరంగా

### 80 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కాలేజీలు ఉమ్మడిగా హర్ ఘర్ తిరంగా జాతీయ పతాక ర్యాలీ



**నంది పత్రిక ఆత్మకూరు...** నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండలంలో ప్రైవేట్ నారాయణ హై స్కూల్ శ్రీ చైతన్య హై స్కూల్ ప్రభుత్వ బాలుర హై స్కూల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రభుత్వ డిగ్రీ కాలేజీ విద్యార్థిని విద్యార్థులతో ప్రభుత్వ అధికారులు ఎన్డీఏ కూటమి నేతలు అందరూ కలిసి జాతీయ పతాకము దాదాపుగా 200 మీటర్ల పొడవునా గల జాతీయ పతాకంతో నంద్యాల టర్నింగ్ నుండి గౌడ్ సెంటర్ వరకు ర్యాలీతో స్వాతంత్ర్య సమరయోధుల పేర్లను భారత్ మాతాకీ జై అంటూ స్వాతంత్ర ఉద్యమంలో ఎందరో వీరులు అమరులైనారు వారిని స్మరించుకుంటూ విద్యార్థిని విద్యార్థులలో దేశం పట్ల గౌరవం బాధ్యత క్రమశిక్షణ గల పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మున్సిపల్ కమిషనర్ ఎంఆర్ఓ ఆత్మకూర్ అర్బన్ సీఐ కూటమి నాయకులు నారాయణ హై స్కూల్ యాజమాన్యం శ్రీ చైతన్య యాజమాన్యం ప్రభుత్వ బాలుర హై స్కూల్ యాజమాన్యం ప్రభుత్వ జూనియర్ కళాశాల యాజమాన్యం ప్రభుత్వ డిగ్రీ కాలేజీ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు



# పోరుమామిళ్లలో ఘనంగా అఖిల భారత విద్యార్థి పరిషత్ ( ఏబీవీపీ ) తిరంగా ర్యాలీ...

### అంబరాన్ని అంటిన విద్యార్థుల దేశభక్తి!

**పోరుమామిళ్ల,మార్చి 14 ( నంది పత్రిక)**అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ ) పోరుమామిళ్ల శాఖ ఆధ్వర్యంలో,భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం రోజున అత్యంత వైభవంగా 'తిరంగా ర్యాలీ' నిర్వహించారు. ఈ కార్యక్రమం స్థానికంగా అద్భుతమైన స్పందనను సంతరించుకుంది.దేశం కోసం ప్రాణాలర్పించిన మహానుభావుల త్యాగాలను స్మరించుకుంటూ, నేటి యువతలో దేశభక్తిని మరియు జాతీయ భావాలను మరింత పెంపొందించే ఉద్దేశంతో ఈ భారీ ర్యాలీ చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు వెయ్యి మందికి పైగా విద్యార్థిని ,విద్యార్థులు, యువకులు ఉత్సాహంతో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ర్యాలీ ప్రధాన ఆకర్షణగా నిలిచిన 80 మీటర్ల భారీ జాతీయ జెండా అందరినీ విశేషంగా ఆకట్టుకుంది. విద్యార్థులందరూ జెండాను అత్యంత గౌరవప్రదంగా చేబూని, "భారత్ మాతా కీ జై", "వందేమాతరం" అనే ప్రతిధ్వనులతో పట్టణ వీధులను హోరెత్తించారు.దేశభక్తి నినాదాలతో పోరుమామిళ్ల పట్టణమంతా దేశభక్తి వాతావరణంతో మార్మోగింది.ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకుడు అభిలాష్ మాట్లాడుతూ... "స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన అమరవీరుల త్యాగాలను ఎప్పటికీ మరువకూడదని, దేశం కోసం ప్రాణాలర్పించిన వీరుల స్ఫూర్తిని ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలి.రేపటి భారతదేశాన్ని మరింత బలమైన శక్తిగా తీర్చిదిద్దే గురుతర బాధ్యత నేటి యువతపై ఉంది" అని పిలుపునిచ్చారు.ఈ తిరంగా ర్యాలీ విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్క విద్యార్థికి, ఏబీవీపీ కార్యకర్తలకు, స్థానిక ప్రజలకు మరియు మీడియా మిత్రులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ పూర్వ రాష్ట్ర నాయకులు,బిజెపి రాష్ట్ర నాయకుడు బుసిరెడ్డి మనోహర్ రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్టి శ్రీనివాసులు, ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ గంగన్న . ఫణి రావు.మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ, నాగేంద్ర, రమణచారి,సిఐ హేమ సుందర్ రావు,ఎంఈఓ ఓబులేసు, ఎంపీడీవో ఉపేంద్ర, ఏబీవీపీ నాయకులు చంద్ర,కార్తీక్,హర్ష,శివ,బ్రహ్మయ్, ముని,సతీష్,జైచంద్ర,రవీంద్ర,యాసిన్,రితీష్,దినేష్ మరియు వివిధ పాఠశాలల కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులు పాల్గొన్నారు.




# కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి: పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి

**నంది పత్రిక ప్రతినిధి ఆగష్టు 14** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ టీయూసీ జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి నియోజకవర్గంలో వైఎస్ఆర్ టీయూసీ కార్యకలాపాలను మరింత బలోపేతం చేయాలని, కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని నాయకులు, ప్రతినిధులకు సూచించారు. పార్టీని గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ, జిల్లా స్థాయి వరకు బలోపేతం చేసేందుకు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.కార్మికులు, ప్రజలతో నిరంతరం మమేకమై పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని, 2029లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకునే లక్ష్యంతో ఇప్పటి నుంచే క్రమశిక్షణతో, ఐక్యంగా పనిచేయాలని సూచించారు.కార్మికుల సంక్షేమం, పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా వైఎస్ఆర్ టీయూసీ మరింత చురుగ్గా పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు. సమావేశంలో వైఎస్ఆర్ టీయూసీ జిల్లా అధ్యక్షులు జాషువా, సిటీ అధ్యక్షులు నాగరాజు, నగర మాజీ మేయర్ పాకా సురేష్, సిటీ వైస్ ప్రెసిడెంట్లు సీఎం రెడ్డి, షేర్ ఖాన్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, సభ్యులు పాల్గొన్నారు.




# చౌడేశ్వరి అమ్మవారికి పల్లకి సేవ

**బనగానపల్లె ఆగష్టు 14నందిపత్రిక** నందవరం చౌడేశ్వరి దేవస్థానం లో శుక్రవారం సందర్భంగా అమ్మవారికి ప్రాతః కాలమునుండి కుంకుమార్చానలతో విశేష పూజలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది.కార్యక్రమం లో ఆలయ సిబ్బంది, పూజారులు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# నాయకత్వమే ఆకర్షణ: 'కోట్ల' సమక్షంలో భారీగా టీడీపీలోకి చేరికలు





## ప్యాపిలి మండలంలో వైఎస్సార్‌సీపీకి బిగ్ షాక్ 60 కుటుంబాలకు కండువాలు కప్పిన ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి

**నందిపత్రిక -ప్యాపిలి** ప్యాపిలి మండలంలో తెలుగుదేశం పార్టీకి ప్రజల నుంచి, నాయకుల నుంచి రోజురోజుకూ ఆదరణ పెరుగుతోంది. డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి , యువ నాయకులు శ్రీ కోట్ల రాఘవేంద్ర రెడ్డి సమర్థవంతమైన నాయకత్వానికి ఆకర్షితులై మండలంలో భారీ చేరికలు చోటుచేసుకున్నాయి. ప్యాపిలి మండల రాజకీయాల్లో ఇది తీవ్ర సంచలనంగా మారింది.బూరుగుల గ్రామానికి చెందిన సుమారు 50 కుటుంబాలు, రామకృష్ణాపురం గ్రామానికి చెందిన 10 కుటుంబాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి ఐక్యంగా తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నాయి. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి, కోట్ల రాఘవేంద్ర రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్, ధోనియోగవర్గ పరిశీలకులు గోవర్ధన్ రెడ్డి కలిసి నూతనంగా పార్టీలో చేరిన వారికి పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

**ప్రజా సంక్షేమమే చంద్రబాబు ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే కోట్ల** ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పారదర్శకమైన పాలన, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజా సంక్షేమ పథకాలు ప్రజల్లో కొండంత విశ్వాసాన్ని నింపాయి. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తున్న టీడీపీ వైపు ఈనాడు అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా అడుగులు వేస్తున్నారు.“

రానున్న రోజుల్లో డోన్ నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ నుంచి మరిన్ని చేరికలు ఉంటాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా టీడీపీ పనిచేస్తోందని, కొత్తగా చేరిన ప్రతి ఒక్కరూ పార్టీ సిద్ధాంతాలను, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ యాదవ్, రాష్ట్రవాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ వలసల రామకృష్ణ,మాజీ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్

నారాయణ మూర్తి,సింగిల్ విండో చైర్మన్
సీమ సుధాకర్ రెడ్డి,
శ్రీనివాసులు,
సుదర్శన్,
నాగరాజు,
హేమంత్ రెడ్డి,
విష్ణువర్ధన్ రెడ్డి,
చిన్ని కృష్ణ,
పురుషోత్తం రెడ్డి,
వెంకట రామిరెడ్డి,
కంబగిరి స్వామి నాగిరెడ్డి,
నాగేశ్వరరెడ్డి,రామకోటిరెడ్డి,
రాజశేఖరరెడ్డి,నాగరాజు,
శివయ్య,కంబగిరి స్వామి,
సమర, రాముడు,
విజయ్, తిమ్మగురుడు,శివ,
రామాంజనేయులు,
రామచంద్రుడు,
సర్వేష్, వెంకటేశ్వర్లు,
రామ్మోహన్,
లక్ష్మీనారాయణ,
మల్లికార్జున,
నెట్టుకల్లు, రంగమణి
నాగిరెడ్డి,
నాగేశ్వరరెడ్డి,
రామకోటిరెడ్డి,
రాజశేఖరరెడ్డి,
నాగరాజు,
శివయ్య,
కంబగిరి స్వామి,
సమర, రాముడు,
విజయ్ పాల్గొన్నారు.





# వెలుగోడులో మిన్నంటిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





## 'లిటిల్ ఏంజెల్స్' విద్యార్థుల భారీ జాతీయ జెండా ర్యాలీ.. అబ్బురపరిచిన సాహస విన్యాసాలు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలతో ఆకట్టుకున్న విద్యార్థులు

**వెలుగోడు, ఆగస్టు 14 (నంది పత్రిక):** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని వెలుగోడు పట్టణంలోని లిటిల్ ఏంజెల్స్ పాఠశాలలో శుక్రవారం దేశభక్తి ఉట్టిపడేలా వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల కరస్పాండెంట్ ఇమ్మానియేల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని దేశభక్తిని చాటుకున్నారు. పట్టణ పురవీధుల్లో భారీ జాతీయ జెండా ర్యాలీ పాఠశాల ఆవరణ నుంచి ప్రారంభమైన భారీ జాతీయ జెండా ర్యాలీ పట్టణంలోని ప్రధాన పురవీధుల మీదుగా పొట్టి శ్రీరాములు సెంటర్ వరకు సాగింది. విద్యార్థులు క్రమశిక్షణతో ర్యాలీలో, జాతీయ జెండాలను చేతబూని విద్యార్థులు కలిసి పట్టుకున్న సుదీర్ఘమైన త్రివర్ణ పతాకం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భారీ జెండాతో సాగిన ర్యాలీని చూసేందుకు స్థానిక ప్రజలు ఆసక్తిగా తరలివచ్చారు. విద్యార్థుల ప్రదర్శనలను తిలకిస్తూ అభినందించారు. సాహస విన్యాసాలతో అబ్బురపరిచిన విద్యార్థులు పొట్టి శ్రీరాములు సెంటర్ వద్ద విద్యార్థులు నిర్వహించిన వివిధ సాంస్కృతిక, దేశభక్తి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా విద్యార్థులు ప్రదర్శించిన మానవ పిరమిడ్ విన్యాసాలు, సాహసోపేత ప్రదర్శనలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. క్రమశిక్షణ, సమన్వయంతో విద్యార్థులు చేసిన విన్యాసాలకు స్థానికుల నుంచి ప్రశంసలు లభించాయి.స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలు ప్రత్యేక ఆకర్షణదేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను గుర్తుచేస్తూ విద్యార్థులు వివిధ స్వాతంత్ర్య సమరయోధులు, జాతీయ నాయకుల వేషధారణల్లో ఉన్నారు.విద్యార్థులు మహాత్మా గాంధీ, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, భగత్ సింగ్, ఝాన్సీ లక్ష్మీబాయి, అల్లూరి సీతారామరాజు, స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్, భారతమాత తదితరుల వేషధారణలతో సందడి చేశారు. ఆయా మహనీయుల వేషధారణల్లో విద్యార్థులు ప్రదర్శించిన తీరు చూపులను ఆకట్టుకుంది.

**విద్యార్థుల్లో దేశభక్తి పెంచడమే లక్ష్యం** ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాలను అందించడంతోపాటు, వారిలో దేశభక్తి, జాతీయ భావాలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత పెంపొందించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల జీవితాలు, త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు పెద్దఎత్తున ఉన్నారు. విద్యార్థుల ర్యాలీ, జాతీయ జెండా ప్రదర్శన, సాహస విన్యాసాలు, మహనీయుల వేషధారణలు ప్రత్యేక శోభను తీసుకొచ్చాయి. వేడుకలు విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపారు.



## వైసీపీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడిగా జి. స్వాములు

### పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి అధికారిక ఉత్తర్వులు జారీ

### ఘనంగా సన్మానించిన వాల్మీకి సేవా సమితి, వైఎస్సార్‌సీపీ నాయకులు

### నియామకం పట్ల సర్వత్రా హర్షాతిరేకాలు



**నంది పత్రిక కర్నూలు ప్రతినిధి** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) కర్నూలు జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడిగా ప్రముఖ న్యాయవాది జి. స్వాములు నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి అధికారిక నియామక ఉత్తర్వులు వెలువడ్డాయి. ఆయన నియామకం పట్ల న్యాయవాద వర్గాలతో పాటు పార్టీ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

**ఘనంగా సన్మానం శుభాకాంక్షల వెల్లువ:**నూతనంగా లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన జి. స్వాములను పలువురు ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.సన్మానించిన వారిలో వాల్మీకి సేవా సమితి రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ మనోహర్, ప్రముఖ నాయకులు శ్రీరామ్‌నగర్ బాబు, ఇర్ఫాన్, సాయిశేఖర్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జి. స్వాములు సమర్థవంతమైన న్యాయవాదిగా, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసే నాయకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు. ఆయన నాయకత్వంలో లీగల్ సెల్ మరింత చురుగ్గా పనిచేస్తుందని, న్యాయపరమైన అంశాల్లో పార్టీ శ్రేణులకు అండగా ఉంటూ పార్టీ బలోపేతానికి ఆయన సేవలు ఎంతో దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## చుంచులూరు ఉన్నత పాఠశాలలో శుభదిన్ భోజన్ కార్యక్రమం



**మద్రిపాడు ఆగస్టు 14నంది పత్రిక :** చుంచులూరు ఉన్నత పాఠశాలలో శుభదిన్ భోజన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు రుచికరమైన విందు భోజనాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ భాస్కర్ మాట్లాడుతూ గ్రామానికి చెందిన జొన్నా రాగదీప్,మన్విత ల కుమార్తె నితీక్ష పుట్టినరోజు వేడుక సందర్భంగా విద్యార్థులకు మాంసాహార వంటకాలతో రుచికరమైన విందు భోజనాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి జొన్నా సత్యనారాయణ,విశ్రాంత ఉపాధ్యాయురాలు అరుణ,పాఠశాల ఉపాధ్యాయులు పెంచలరావు,బాలాజీ,మల్లికార్జున స్వామి,తిరుపాలు,రాఘవేంద్ర,ప్రసాద్,యలగాల శ్రీనివాసులు కలిశెట్టి.రాజేంద్రకుమార్,సునీత,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కడపలో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా సైలెంట్ క్యాండిల్ లైట్ మార్చిలో పాల్గొన్న టిడిపి జోనల్ కోఆర్డినేటర్ శ్రీనివాసరెడ్డి...




**నంది ప్రతినిధి, ఆగస్టు 14, కడప జిల్లా.** స్వాతంత్ర దినోత్సవ ని పురస్కరించుకుని కడప నగర్ లోని కోటిరెడ్డి సర్కిల్ నుండి ఎర్రముక్కపల్లి సర్కిల్ వరకు కడప మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సైలెంట్ కాండిల్ లైట్ మార్చి ర్యాలీలో టిడిపి జోనల్ డేటా రెడ్డప్ప శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఏసు స్వాతంత్రం కోసం ప్రాణత్యాగం చేసే మహనీయులు స్మరించుకుంటూ, దేశభక్తి, జాతీయ సమైక్యత, పట్ల గౌరవాన్ని చాటుతూ ఈ ర్యాలీ నిర్వహించారు. జాతీయ జెండాలు, కొవ్వొత్తులతో సాగిన ఈ నిశ్శబ్ద ర్యాలీలో నగర ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి స్వాతంత్ర సమయోధుల త్యాగాలను స్మరించుకుంటూ యువతతో దేశభక్తి జాతీయ భావాలను మరింతగా పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతిని కడప మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు నగర ప్రజలు పాల్గొన్నారు

## యూ-డైస్ ప్లస్ పై ప్రధానోపాధ్యాయుల సమావేశం



**మద్రిపాడు ఆగస్టు 14నంది పత్రిక :** మద్రిపాడు మండల విద్యాశాఖ కార్యాలయంలో యూ-డైస్ ప్లస్ 202627 వివరాల నమోదుపై మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు తిరుపతయ్య,ధనలక్ష్మిమాట్లాడుతూ యూ-డైస్ ప్లస్ లో నమోదు చేసే సమాచారం భవిష్యత్తు లో విద్యా ప్రణాళికలు,పాఠశాలల అభివృద్ధి,మౌలిక వసతుల కల్పన,ప్రభుత్వ పథకాల అమలు తదితర అంశాలకు ప్రామాణిక సమాచారంగా ఉపయోగపడుతుందని,కావున ఖచ్చితమైన సమాచారాన్ని నమోదుచేయాలని అన్నారు.ఈ సమావేశంలో రిసోర్స్ పర్సన్ కలిశెట్టి రాజేంద్రకుమార్ యూ డైస్ ప్లస్ నమోదుకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ప్రధానోపాధ్యాయులకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,సి.ఎంఆర్.టి లు,ఆఫీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బేతంచెర్ల మండలంలో ఉచితంగా వేరు శనగ విత్తనాలు పంపిణీ.



**బేతంచెర్ల ఆగస్టు 14 ( నందిపత్రిక ).** బేతంచెర్ల మండలానికి ఖరీఫ్ 2026 సంవత్సరానికి సంబంధించి, వేల్యూ చైన్ క్లస్టర్ క్రింద, వేరుశెనగ టిసి జిఎస్ - 1694, 100 % సబ్సిడీతో 150 క్వింటాల్ రావడం జరిగింది.హెచ్.కొట్టాల గ్రామానికి 45 క్వింటాల్లు,కొత్తపల్లె గ్రామానికి 45 క్వింటాల్లు మరియు ఆర్ఎస్.రంగాపురం గ్రామానికి 60 క్వింటాల్లు ఇవ్వడం జరిగింది.ఆర్ ఎస్.రంగాపురం గ్రామంలో 60 క్వింటాల్లు (200ప్యాకెట్లు) ఉచిత వేరుశెనగ పంపిణి పథకం క్రింద 130 మంది రైతులకు ఇవ్వడం జరిగింది.అలాగే కేవలం ఆర్ఎస్.రంగాపురం గ్రామానికి మాత్రమే బ్లాక్ డెమోన్స్ట్రేషన్ క్రింద సబ్సిడీ వేరుశెనగ విత్తనాలు క్వింటమ్ రూ 5100లు లాగా ( ఆట కేజీల బస్తా - 1530 లాగా ) 62 మంది రైతులకు ఇవ్వడం జరిగిందని బేతంచెర్ల మండల వ్యవసాయ అధికారి విజయ్ కుమార్ రెడ్డి శుక్రవారం తెలియ జేశా రు.అదే విధంగా ఆర్ఎస్. ఆర్ఎస్.రంగాపురం గ్రామా రైతులతో పంట స్థితిగతుల గురించి చర్చించి వ్యవసాయ శాఖలో జరుగుతున్న పథకాల గురించి తెలియ జేశారు.



# ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం





## ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆళ్లగడ్డ నియోజకవర్గ అభివృద్ధి కార్యకర్తల సంక్షేమం ప్రజల సమస్యల పరిష్కారం ఇవే మా అజెండా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 14 నంది పత్రిక**ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యమని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు శుక్రవారం నాడు ఆమె ఆళ్లగడ్డ పట్టణంలోని అమ్మవారి శాల వీధిలో తెలుగుదేశం పార్టీ రెండు సంవత్సరాల అభివృద్ధి పాలన మరియు "మన భూమా మన ధీమా" కార్యక్రమంలో భాగంగా డోర్ టు డోర్ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ప్రజలను, కార్యకర్తలను నేరుగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు సమస్యలను తెలుసుకోవడమే కాకుండా, సంబంధిత మున్సిపల్ అధికారులను కూడా వెంట తీసుకువచ్చి అక్కడికక్కడే సమస్యలను పరిశీలించారు లైటింగ్ సమస్యలు , డ్రైనేజీ సమస్యలు , రోడ్ల సమస్యలు కావచ్చు.. చిన్న సమస్య అయినా, పెద్ద సమస్య అయినా వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు ప్రజల సమస్యల పరిష్కారం కోసం మేము స్వయంగా ప్రజల వద్దకు వెళ్లి పనిచేస్తున్నా మనీ ఎమ్మెల్యే అన్నారు

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రతిరోజూ ప్రజల సమస్యలను తెలుసుకునే విధంగా పనిచేస్తున్నారని అదే సమయంలో పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేసుకుంటూ ముందుకు తీసుకెళ్తున్నామన్నారు

కూటమి ప్రభుత్వంలోనే ప్రజలకు న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని ప్రజల్లో కల్పించడమే మా లక్ష్యం. డీఎస్సీ, సాగునీటి ప్రాజెక్టులు, పరిశ్రమలు, విద్య, యువతకు ఉద్యోగ అవకాశాలు, అభివృద్ధి.. ఇలా ప్రతి అంశంలోనూ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని. వైఎస్ఆర్‌సీపీ నాయకులు చేస్తున్న ధర్నాలు, దీక్షలు ఎందుకో ప్రజలకు కూడా అర్థం కావడం లేదన్నారు ఇటీవల కర్నూలుకు మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి వచ్చారు. అయితే ప్రజల సమస్యలపై స్పష్టమైన కార్యాచరణను చెప్పడం కంటే కేవలం రాజకీయ ప్రచారం కోసమే వచ్చినట్లు కనిపించిందని అని అన్నారు ఒక వ్యక్తి తప్పు చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవడం సహజం. కానీ ఆ ఘటనలో బాధితురాలైన మహిళకు అండగా నిలబడటం, ఆమెకు ధైర్యం చెప్పడం కూడా అంతే ముఖ్యమైన విషయం. బాధితులకు అండగా నిలబడకుండా, కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం వ్యవహరించడం సరైన పద్ధతి కాదు అని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు

**డీఎస్సీ విషయంలో వైసీపీకి ప్రజలే సమాధానం చెబుతారు అని ఎమ్మెల్యే అన్నారు.** డీఎస్సీ విషయంలో కూడా వైసీపీ నాయకులు పెద్ద ఎత్తున దీక్షలు, ధర్నాలు చేస్తున్నామని చెబుతున్నారు. కానీ ఈ ఆందోళనల్లో నిజంగా డీఎస్సీ రాసిన యువత ఎంతమంది ఉన్నారు? ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువత ఎంతమంది ఉన్నారు?డీఎస్సీ విషయంలో గతంలో ఏం చేశారు? ఇప్పుడు అధికారంలో ఉన్న ప్రభుత్వం ఉద్యోగాల భర్తీకి చర్యలు తీసుకుంటుంటే, రాజకీయ ప్రయోజనాల కోసం ఆందోళనలు చేయడం ప్రజలకు అర్థం కావడం లేదన్నారునిజంగా యువతకు అన్యాయం జరిగి ఉంటే, ఆ యువతే ముందుకు వచ్చి మాట్లాడాలి. కానీ ప్రజలు, నిరుద్యోగులు, డీఎస్సీ అభ్యర్థులు వాస్తవ పరిస్థితులను గమనిస్తున్నారు. అందుకే వైసీపీ చేస్తున్న రాజకీయాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు అని ఎమ్మెల్యే అన్నారుమీరు ఎన్ని దీక్షలు చేసినా, ఎన్ని ధర్నాలు చేసినా.. ప్రజలకు వాస్తవాలు తెలుసు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు ఇక పనిచేయవని తెలిపారు

**జగన్ పర్యటనపై ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కామెంట్స్..** జగన్‌మోహన్ రెడ్డి పర్యటనకు పెద్ద సంఖ్యలో ప్రజలు వచ్చారని, అది గొప్ప విజయమని వైసీపీ నాయకులు చెప్పుకోవచ్చు. కానీ జనసమీకరణ చేయడం మాత్రమే రాజకీయ విజయం కాదనిప్రజల సమస్యలపై నిలబడటం, ప్రజలకు అందుబాటులో ఉండటం, అభివృద్ధి చేయడం, ప్రజల నమ్మకాన్ని పొందడం నిజమైన విజయం అన్నారుగతంలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను మర్చిపోలేదు. అందుకే ప్రజలు మళ్లీ ఎవరిని నమ్మాలి, ఎవరికి అవకాశం ఇవ్వాలి అన్నది చాలా స్పష్టంగా వేయించుకుంటున్నామని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**ప్రజలకు అందుబాటులో గ్రీవెన్స్ వ్యవస్థ** ప్రజల సమస్యలు చెప్పుకోవడానికి కూటమి ప్రభుత్వం అనేక మార్గాలను అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారుప్రతి శు క్రవారం ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నాం. ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో గ్రీవెన్స్ కార్యక్రమం జరుగుతోంది. అదేవిధంగా ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన వాట్సాప్ గ్రీవెన్స్ వ్యవస్థ ద్వారా కూడా ప్రజలు తమ సమస్యలను ఫోటోలతో సహా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లవచ్చున్నారు అంటే ప్రజలు తమ సమస్యలను చెప్పుకోవడానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అవకాశం కల్పిస్తుందని

కాబట్టి ప్రజల మధ్య లేని సమస్యలను సృష్టించి, రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నించడం మానుకోవాలి. నిజంగా ప్రజలకు ఏదైనా సమస్య ఉంటే, ఆ సమస్యపై మేమే ముందుండి పోరాడతాం.ఆళ్లగడ్డ ప్రజలకు ఏ సమస్య వచ్చినా మాకు నేరుగా తెలియజేయండి. ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి, పరిష్కరించడానికి మేము ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటామని ఎమ్మెల్యే తెలిపారు ప్రజల సమస్యల పరిష్కారం, నియోజకవర్గ అభివృద్ధి, కార్యకర్తల సంక్షేమం ఇవే మా ప్రధాన లక్ష్యాలు అని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ స్పష్టం చేశారు అమ్మవారి శాలలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు శుక్రవారం నాడు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ స్థానిక కన్యకాపరమేశ్వరాలయాన్ని సందర్శించారు ఎమ్మెల్యే ఆలయం చేరుకోగానే ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దేవిశెట్టి హరీష్ బాబు కమిటీ సభ్యులు స్వాగతం పలికారు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అమ్మవారిని మొక్కుకున్నారు ఆలయ ప్రధాన అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ఎమ్మెల్యేకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ ఎమ్మెల్యేకు శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి కిషోర్. బాలస్వామి అధికారులు మాజీ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు గుండా మనీ ,శబరిష్ సత్యం, శ్రీనివాసరెడ్డి నాగాంజనేయులు బీరువాల భాస్కర్ టిడిపి నాయకులు కార్యకర్తలు, భూమా అభిమానులు పాల్గొన్నారు,





## గ్రూప్ వన్ ఫలితాలపై సిబిఐ విచారణ ఎందుకు ఆగడం లేదు ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి...



**నంది ప్రతినిధి, ఆగస్టు 14, కడప జిల్లా.** అన్ని సక్రమంగా జరిగిన డీఎస్సీలో ఉద్యోగం సాధించిన విద్యార్థులను కించపరిచేలా వైసిపి నాయకులు సిబిఐ విచారణ కోరుతున్నారని జగన్ హయాంలో జరిగిన గ్రూప్ వన్ ఫలితాలపై ఎందుకు శివయ్య కోవడం లేదని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి ప్రశ్నించారు. శుక్రవారం నాడు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో విలేకరుల సమావేశం నిర్వహించిన ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 18 లో గ్రూపు 1 పరీక్షలు నోటిఫికేషన్ ఇచ్చారని. 200 19 లో మూల్యం క నం చేశారని. 20 20 లో ఉద్యోగం ఇచ్చారని పేర్కొన్నారు నిబంధనలకు విరుద్ధంగా మాన్యువల్ గా పరీక్షా పత్రాలు వృద్ధాల్సి ఉండగా డిజిటల్ ఎవల్యూషన్ చేశారని తెలిపారు. దీంతో 48 మంది అభ్యర్థులకు సందేహం రావడంతో కోర్టుకు వెళ్లారని చెప్పారు 169 మంది అభ్యర్థులకు గాను 45 అభ్యర్థుల జవాబు పత్రాలు పేపరింగ్ అయ్యాయని పేర్కొన్నారు. డీఎస్సీ పై సివి విచారణ కోరి వైసిపి నాయకులు గ్రూప్ వన్ లో చోటు చేసుకున్న కర్మాలపై సిబిఐ విచారణ ఎందుకు కోవడం లేదని ప్రశ్నించారు. 169 మంది అభ్యర్థుల నుంచి దాదాపు 5 కోట్లు చూడు చేశారని ఆరోపించారు. సీటు దర్యాప్తు చేసిందని నివేదన కోర్టుకు సమర్పించిందని పేర్కొన్నారు. గ్రూప్ వన్ పోస్ట్ లో ఉన్న వారిని ప్రస్తుతం ప్రాధాన్యత లేని పోస్టుల్లో వేశారని తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఉన్న నాడే ఏకైక కారణంతో డిఎస్సి పై అనవసర రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. జగన్ ధైర్యం ఉంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని చెప్పారు పార్లమెంటులో పరిమిత సీట్లు ఉండే కమ్యూనిస్టులు కేవలం రెండు సీట్లు మాత్రమే ఉన్న బిజెపి అప్పుడు పార్లమెంటుకి వెళ్తామా గళం వినిపించాలని గుర్తు చేశారు. ప్రస్తుతం వైసీపీకి నలుగురు ఎంపీలు ఉన్నారు వారు ఎందుకు వెళ్తున్నారని ప్రశ్నించారు సమావేశంలో మీడియా కోఆర్డినేటర్ జనార్ధన్ పాల్గొన్నారు

## అమ్మవారికి మొదటి శ్రావణ శుక్రవారం సహస్ర నామార్చనతో అభిషేకం.



**బేతంచెర్ల ఆగస్టు 14 ( నందిపత్రిక ).** బేతంచెర్ల పట్టణం నందుగల శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి దేవస్థానం ( అమ్మవారి శాల ) లో మొదటి శ్రావణ శు క్రవారం సందర్భంగా 27 కేజీల పసుపుతో శ్రీ శ్రీ అమ్మవారికి సహస్ర నామ అర్చనతో అభిషేకం కార్యక్రమంను మహిళలతో వైభవో పేతంగా నిర్వహించడం జరిగింది. శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవస్థానం కమిటి వారి పర్య వేక్షణలో మొదటి శ్రావణ శుక్రవార కార్యక్రమాలు భక్తి శ్రద్దలతో వైభవో పేతంగా, ఆనంద భరితంగా నిర్వహించారు.

## ప్రభుత్వ కార్యాలయాలపై జాతీయజెండా ఎగుర వేసిన అధికారులు

### - తహసీల్దార్ ఉమారాణి, ఎంపీడీఓ మేరిలు



**కొత్తపల్లి - నంది పత్రిక :** కేంద్ర ప్రభుత్వం పిలుపుమేరకు, హరర్ తీరంగా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్, మండల ప్రజా పరిషత్ కార్యాలయాలపై త్రీ వర్ణపతాన్ని అధికారులు ఎగుర వేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఉమారాణి, ఎంపీడీఓ మేరిలు మాట్లాడుతూ ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగుర వేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు దేశభక్తిని కలిగి ఉండాలన్నారు. జాతీయ జెండపై గౌరవం ఇచ్చి ప్రతి ఇళ్ళు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు కార్యాలయాలు, వ్యాపార సంస్థలు అందరు మువ్వన్నెల జెండాను ఎగుర వేసుకోవాలన్నారు.కార్యక్రమంలో పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరం మొక్కలు నాటుదాం

### - ఎంపీడీఓ దాసరి మేరి, తహసీల్దార్ ఉమారాణిలు



**కొత్తపల్లి - నంది పత్రిక :** ప్రతి ఒక్కరు మొక్కలు నాటి జీవ పరిణామ ప్రక్రియ అభివృద్ధికి తోడ్పాటునివ్వాలని ఎంపీడీఓ దాసరి మేరి, తహసీల్దార్ ఉమారాణిలు అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో ప్లాంటేషన్ ప్రక్రియలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు జీవకోటికి ప్రాణదాతలు అన్నారు. మొక్కలు వాతావరణాన్ని కాపాడడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయన్నారు. అదేవిధంగా గాలిలో ఆక్సీజన్ శాతాన్ని పెంచి, కార్బనైఆక్సైడ్ శాతాన్ని తగ్గించి స్వచ్ఛమైన గాలిని మనకు అందిస్తాయాన్నరు. వర్షాలు కురిసేందుకు మొక్కలు ముఖ్యపాత్ర పోషిస్తాయన్నారు. ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలని సూచించారు. కార్యక్రమంలో డీప్యూటీ తహసీల్దార్ అరుణ, ఏపీఓ విమలమ్మ, డీప్యూటీ ఎంపీడీఓలు సుబ్బారావు, కె.పీ.ఆర్.శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## 7 కోట్ల ఏళ్ల కిందట.. ఏడాదికి ఎన్ని రోజులు ఉండేవో తెలుసా?

భూమిపై ఒకప్పుడు ఏడాదికి 365 రోజులు కాదు, ఏకంగా 372 రోజులు ఉండేవని శాస్త్రవేత్తలు కనుగొన్నారు. సుమారు 7 కోట్ల ఏళ్ల క్రితం (క్రెటేషియస్ యుగం చివరిలో) ఒక రోజు నిడివి కేవలం 23 గంటల 31 నిమిషాలు మాత్రమే ఉండేదని, అంటే ఇప్పటికంటే దాదాపు అరగంట తక్కువని తేల్చారు. ఒమన్‌లోని అల్-హజర్ పర్వత ప్రాంతంలో లభ్యమైన ఒకే ఒక్క పురాతన నత్త శిలాజంపై జరిపిన పరిశోధనలో ఈ ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. పరిశోధకులు 'టొరైటెస్ సాంచెజీ' అనే జాతికి చెందిన ఈ నత్త శిలాజంపై అత్యంత అధునాతన లేజర్ టెక్నాలజీతో విశ్లేషణ జరిపారు. ఈ జీవి తన తొమ్మిదేళ్ల జీవితకాలంలో దాని కర్పరంపై ఏర్పడిన రోజువారీ పెరుగుదల వలయాలను (గ్రోత్ రింగ్స్) లెక్కించారు.

## ఎన్టీఆర్ జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్, రాధిక ఛారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహకారంతో...

# మైలవరంలో సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలు.



### క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరిక దారుఢ్యాన్ని పెంపొందించడానికి దోహదపడతాయి ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాదు

**విజయవాడ బ్యూరో చీఫ్ ఆగస్టు 14 నంది పత్రిక**ఎన్టీఆర్ జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్, రాధిక ఛారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహకారంతో మైలవరంలోని లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో జరుగుతున్న సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ టోర్నమెంట్‌ను మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులను కలిసి వారిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్రస్థాయి పోటీల్లో మొత్తం 24 జట్లు పాల్గొనగా, లీగ్ దశ ముగిసే సమయానికి నాలుగు జట్లు సెమీఫైనల్‌కు అర్హత సాధించాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యాన్ని పెంపొందించేందుకు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్రీడలకు ప్రోత్సాహం అందిస్తూ క్రీడాకారులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తోందని తెలిపారు.

యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు దాగి ఉందని, చిన్న వయసు నుంచే క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. ఏపీలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రీడా వేదికలను సద్వినియోగం చేసుకుని క్రీడాకారులు తమలోని ప్రతిభను మరింత మెరుగుపరుచుకోవాలని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

# సేంద్రియ వ్యవసాయంతో రైతులకు అధిక లాభాలు.





## మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు

**విజయవాడ బ్యూరో చీఫ్ ఆగస్టు 14 నంది పత్రిక** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలు, సబ్సిడీలు, సేంద్రియ వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో భారతీయ కిసాన్ మోర్చా ఎన్టీఆర్ జిల్లా, కృషి విజ్ఞాన కేంద్రంగరికపాడు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. మైలవరం నియోజకవర్గం, జి.కొండూరు మండలం వెలగలేరులోని చనమోలు వెంకట్రావు కళ్యాణ మండపంలో శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో మైలవరం ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు మాట్లాడుతూ రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులతో పాటు సేంద్రియ వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. భూమి సారాన్ని కాపాడుకోవడంతో పాటు, పర్యావరణ పరిరక్షణకు సేంద్రియ వ్యవసాయం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందుల వినియోగాన్ని క్రమంగా తగ్గించి, సహజ పద్ధతుల్లో పంటల సాగును ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. సేంద్రియ వ్యవసాయం ద్వారా ఉత్పత్తి అయ్యే ఆహార ఉత్పత్తులకు ప్రజల్లో ఆదరణ పెరుగుతోందని, రైతులు నాణ్యమైన పంటలను పండించడం ద్వారా మార్కెట్‌లో మెరుగైన ధరలు పొందే అవకాశాలు ఉన్నాయని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు తెలిపారు. రైతుల ఆదాయం పెరగడంతో పాటు, సేంద్రియ ఆహారం అందుబాటులోకి రావడం వల్ల ప్రజల ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుందని అన్నారు.కల్పించార కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల కోసం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, రాయితీలు, వ్యవసాయ పరికరాల సబ్సిడీలు తదితర ప్రయోజనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వ్యవసాయ రంగంలో వస్తున్న నూతన సాంకేతికత, శాస్త్రీయ పద్ధతులపై అవగాహన పెంచుకుని తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించే దిశగా రైతులు ముందుకు సాగాలని సూచించారు.రైతులకు నిపుణులు వ్యవసాయ సంబంధిత అంశాలపై సలహాలు, సూచనలు అందించారు. పంటల సాగులో నేల ఆరోగ్యం, ఎరువుల వినియోగం, తెగుళ్ల నివారణ, సేంద్రియ పద్ధతులు, ప్రభుత్వ సబ్సిడీలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ మోర్చా నాయకులు, బీజేపీ నాయకులు, టీడీపీ నాయకులు, వ్యవసాయ శాఖ, కృషి విజ్ఞాన కేంద్రం ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# విజయవాడ నుంచి కాశీకి నేరుగా!

## గన్నవరం నుంచి వారణాసికి ఇండిగో సర్వీసు ప్రారంభం

## వారానికి మూడు రోజులు.. కాశీ యాత్రికులకు మరింత సౌకర్యం



**విజయవాడ: బ్యూరో చీఫ్ ఆగస్టు 14 నంది పత్రిక** కాశీ వెళ్లే ఆంధ్రప్రదేశ్ ప్రజలకు శుభవార్త. విజయవాడ గన్నవరం విమానాశ్రయం నుంచి పవిత్ర పుణ్యక్షేత్రం వారణాసికి నేరుగా విమాన సర్వీసు అందుబాటులోకి వచ్చింది. ఇండిగో సంస్థ ఈ నూతన సర్వీసును ప్రారంభించింది. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు వర్చువల్‌గా సర్వీసును ప్రారంభించారు. వారణాసివిజయవాడ మధ్య విమానాలు మంగళవారం, గురువారం, శనివారం నడవనున్నాయి. దీంతో ఇప్పటివరకు ఇతర నగరాల్లో విమానాలు మార్చుకోవాల్సిన ప్రయాణికులకు నేరుగా కాశీ చేరుకునే అవకాశం లభించింది. ప్రయాణ సమయం తగ్గడంతో పాటు భక్తులకు మరింత సౌకర్యం కలగనుంది.

**ఆధ్యాత్మిక పర్యాటకానికి ఊతం**విజయవాడ నుంచి కాశీకి నేరుగా విమాన సర్వీసు అందుబాటులోకి రావడం ఆధ్యాత్మిక పర్యాటకానికి మరింత ఊతమిస్తుందని అధికారులు పేర్కొన్నారు. అమరావతి రాజధాని ప్రాంతంతో పాటు ఉమ్మడి కృష్ణా, గుంటూరు, గోదావరి జిల్లాల ప్రజలకు ఈ సర్వీసు ప్రయోజనకరంగా ఉండనుంది. ప్రాంతీయ విమాన కనెక్టివిటీని బలోపేతం చేయడంతో పాటు టైర్-2, టైర్-3 నగరాలను ప్రధాన విమానాశ్రయాలతో అనుసంధానించడమే లక్ష్యమని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు తెలిపారు.

# గొల్లపూడిలో ఇంటింటికీ తెలుగుదేశం.

## ప్రజలతో మమేకమైన ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు



**విజయవాడ బ్యూరో చీఫ్, ఆగస్టు 14: నంది పత్రిక** తెలుగుదేశం పార్టీ చేపట్టిన 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమంలో భాగంగా విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలో మైలవరం ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వసంత వెంకట కృష్ణప్రసాదు శుక్రవారం పాల్గొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ప్రజలతో నేరుగా మాట్లాడిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు.ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించడంతో పాటు, స్థానికంగా ఎదురవుతున్న సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు.కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతోందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయడంలో పార్టీ కార్యకర్తలు వారధిగా పనిచేయాలని సూచించారు.గొల్లపూడిలో ఇంటింటికీ వెళ్లిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు కు తెలిపారు స్థానిక ప్రజలు తమ సమస్యలను వివరించారు. ఆయా సమస్యలను సావధానంగా విన్న ఆయన, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, బూత్, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. 'ఇంటింటికీ తెలుగుదేశం' ద్వారా ప్రజలకు మరింత చేరువగా పనిచేస్తామని నాయకులు తెలిపారు.



# ప్రజలు నుండి స్వీకరించిన ప్రతి అర్జీని ఛాలెంజీగా తీసుకుని శాశ్వత పరిష్కారం చూపాలి.





## ఈ రోజు స్వీకరించిన అర్జీలు 57. మూడవ విడత "ఒక నెల - ఒక నియోజకవర్గం - నాలుగు పర్యటనలు" కార్యక్రమంలో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన గ్రామసభను నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, జిల్లా జాయింటు కలెక్టరు డా.యం. జె.అభిషేక్ గౌడ లు పాల్గొన్నారు.

**ఏలూరు బ్యూరో చీఫ్ ఆగస్టు 14: నంది పత్రిక** దెందులూరు నియోజకవర్గం దెందులూరు మండల ప్రజాపరిషత్తు కార్యాలయ సమావేశమందిరంలో శుక్రవారం దెందులూరు మండలానికి సంబంధించిన మూడవవిడత "ఒక నెల- ఒక నియోజకవర్గం- నాలుగు పర్యటనలు" కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన గ్రామసభను నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ లు సంయుక్తంగా పాల్గొని ప్రజలు నుండి అర్జీలను స్వీకరించారు. మొదటి, రెండవ విడతలు జరిగిన ప్రత్యేక పిజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీలు పరిష్కార ప్రగతిని శాఖలు వారీగా సమీక్షించి, పరిష్కారంలో వెనుకబడిన అధికారులుపై జిల్లా కలెక్టరు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రత్యేక పిజిఆర్ఎస్ కార్యక్రమానికి జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు అయ్యి, ప్రజలు సమస్యలు పరిష్కారానికి ప్రత్యేక దృష్టిపెట్టాలని అన్నారు. స్వీకరించిన అర్జీలుపై నిర్ణీత సమయంలోగా పరిష్కారం చేసి, నివేదికలు, ఫొటోస్ తో సహా వచ్చే సమావేశానికి హాజరు కావాలని అధికారులకు ఆదేశించారు. ప్రజా సమస్యలను పారదర్శకంగా పరిష్కరించి ప్రజలకు మరింత చేరువకావాలని, పరిష్కారం కాని సమస్యలుపై అర్జీదారులకు సరైన కారణాలను వివరించాలని పేర్కొన్నారు. స్వీకరించిన అర్జీలు పట్ల కాలయాపన, నిర్లక్ష్యం చేస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. రెండవసారి అదే అర్జీలు రాకుండా అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలని ఆదేశించారు.న క్షేత్రస్థాయిలో పరిశీలించి పూర్తిస్థాయిలో పరిశీలించి, ప్రజలకు సంతృప్తిస్థాయిని పెంచవలసిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజాసమస్యలు పరిష్కారానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి అర్జీకి నాణ్యమైన పరిష్కారం చూపాలని అన్నారు. సూపర్ ఎల్నినో కారణంగా రైతులకు అవగాహన కల్పిస్తూ, ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహిస్తున్నామన్నారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితులు దృష్ట్యా జిల్లాలోని అర్హులైన రైతులకు పంటలు భీమా పథకంలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. నియోజవర్గంలో ప్రత్యేక పిజిఆర్ఎస్ కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఇప్పటికీ మూడు పర్యాయములు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రజలు తమ వ్యక్తిగత సమస్యలతో పాటు గ్రామ సమస్యలను కూడా అర్జీలు సమర్పిస్తే అధికారులు వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. 22 (ఏ) భూసమస్యలు ఎక్కవగా అర్జీలు వస్తున్నాయని, అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టి పూర్తిస్థాయిలో పరిష్కారం చూపాలని కోరారు. అధికారులు సేవాభావంతో, సానుకూల దృక్పథంతో సమస్యలు పరిష్కారం చేసి, సమస్యలేని గ్రామాలుగా తీర్చిదిద్దాలని కోరారు.. దెందులూరు మండలం సోమవరప్పాడు శివారు ఉప్పుగూడెం చెందిన ములకాల జయలక్ష్మీ నా భూమిని 22(ఏ) నుండి తొలగించి నా పేరున ఆన్లైన్ లో నమోదు చెయ్యాలని కోరారు, దెందులూరు మండలం దెందులూరు గ్రామ నివాసి కత్తెర భార్గవరాజు దివ్యాంగులు పింఛను మంజూరు చెయ్యాలని కోరారు, పెదవేగి మండలం గార్లమడుగుకు చెందిన కొల్లి దుర్గాదేవి నా భూమిని నాపేరు మీద ఆన్లైన్ చేయించి, పట్టాదారు పాసుపుస్తకం ఇప్పించాలని అర్జీని ఇచ్చారు,

దెందులూరు మండలం సోమవరప్పాడు గ్రామానికి చెందిన మాయిరి అచ్యుత రామయ్య నా భూమిని 22 (ఏ) నుండి తొలగించి, ఆన్లైన్లో నమోదు చెయ్యాలని అర్జీని సమర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సిఈవో పి.జగదాంబ, ఆర్డీవో కె.లక్ష్మిప్రసన్న, జిల్లా, డివిజన్, మండల వివిధ శాఖలు అధికారులు, తహశీల్దారు బి.సుమతి, డిప్యూటీ యంపిడివో యం.భీమరాజు, ఏయంసి ఛైర్మన్ గారపాటి రామసీత, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, ఎక్కువ సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.

# 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పురస్కరించూ ఏలూరు జిల్లా కలెక్టరేటులో ప్రత్యేక విద్యుత్తు దీపాలు అలంకరణ.

## జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి



**ఏలూరు బ్యూరో చీఫ్,ఆగష్టు 14: నంది పత్రిక** భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని, ఏలూరు జిల్లా ప్రజల్లో దేశభక్తిని, జాతీయ స్ఫూర్తిని పెంపొందించేలా జిల్లా యంత్రాంగం ముందస్తు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఏలూరులోని జిల్లా కలెక్టరేటు భవనాన్ని త్రివర్ణ పతాక రంగులు విద్యుత్తు దీపాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ఆదేశాలు మేరకు చేపట్టిన ఈ విద్యుత్తు అలంకరణ కలెక్టరేటు పరిసర ప్రాంతాలకు ప్రత్యేక శోభను తెచ్చింది. జాతీయ పండుగ ప్రాముఖ్యతను తెలియజేసేలా రాత్రివేళల్లో వెలిగే ఈరంగురంగుల విద్యుత్తు కాంతులు ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ఈ సుందరమైన విద్యుత్తు దీపాలు అలంకరణను తిలక్షించేందుకు నగర ప్రజలు మరియు చుట్టుపక్కల ప్రాంతాల వారు పెద్దఎత్తున కలెక్టరేటు వద్దకు విచ్చేసి వీక్షిస్తున్నారు.



# హౌస్ సైట్స్ క్రమబద్ధీకరణ కు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా జాయింట్ కలెక్టర్ కె ఆర్ కల్పశ్రీ



**భీమవరం బ్యూరో చీఫ్ ఆగస్టు 14 నంది పత్రిక**భీమవరం మండలం గొల్లవానితిప్ప గ్రామం గొంది లో సర్కార్ అగ్రికల్చర్ డెవలప్మెంట్ కంపెనీ లిమిటెడ్ సంబంధించిన లేఅవుట్ లో ప్రభుత్వ జీవో ఎం ఎస్ నెంబర్ 30 ప్రకారం 21 మంది లబ్ధిదారులకు సంబంధించి పట్టాలు ఇవ్వడానికి అధికారులు గుర్తించ గా శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్ కల్పశ్రీ సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. లబ్ధిదారులను కలిసి స్వయంగా మాట్లాడారు. వాస్తవ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హత కలిగిన లబ్ధిదారులకు ప్రభుత్వ నిబంధనల మేరకు శాశ్వతంగా పట్టాలు ఇవ్వడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. భూములకు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా తదుపరి చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్ కల్పశ్రీ రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంలో ఆర్డిఓ కె .ప్రవీణ్ కుమార్ రెడ్డి, తాహసిల్దార్ రావి రాంబాబు, మండల సర్వే ప్రవీణ్, వీఆర్వో పుల్లయ్య తదితరులు ఉన్నారు.



# 80 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణ ఏర్పాట్లు పూర్తి..





**భీమవరం:, బ్యూరో చీఫ్ ఆగస్టు14 నంది పత్రిక** జిల్లా కలెక్టరేట్ పెరేడ్ గ్రౌండ్ లో ఆగస్టు 15న నిర్వహించే 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను శుక్రవారం సాయంత్రం జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్ కల్పశ్రీ పరిశీలించారు. ఏర్పాట్లలో భాగంగా మూడు పెద్ద డయాస్ లు, రెండు చిన్న డయాస్ లు, ఒక గ్యాలరీ, స్టాల్స్ ఏర్పాట్లు చేయడం జరుగుచున్నదన్నారు. స్వాతంత్ర దినోత్సవం వేడుకల్లో ప్రోటోకాల్ ను అనుసరించి సీటింగు ఏర్పాట్లను, స్టేజీ ఏర్పాట్లు, త్రాగునీటి సరఫరా, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాట్లను పటిష్టంగా ఏర్పాట్లు చేశామన్నారు. విద్యుత్తు సరఫరాలో ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలని, ప్రత్యామ్నాయంగా జనరేటరు కూడా ఏర్పాటు చెయ్యాలని విద్యుత్తు శాఖ అధికారులను ఆదేశించామన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం, ఓఅర్ యస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు, అంబులెన్స్ సేవలు సిద్ధం చేశామన్నారు. వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని కోరారు. వేడుకలలో భాగంగా నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలను ప్రేక్షకులు వీక్షించేలా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశామన్నారు. వేడుకల్లో వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొననున్న దృష్ట్యా తగిన విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వేడుకలను ఎక్కువ మంది ప్రత్యక్షంగా వీక్షించేందుకు ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేశామన్నారు. ఆకస్మికంగా వర్షాలు కురిసిన అందుకు అనుగుణంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా వేదికలు, స్టాల్స్, పకడ్బందీగా ఉండేటట్లు చర్యలు తీసుకోవడం జరిగిందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఏర్పాట్లు పరిశీలనలో డిఆర్ఓ పి. ప్రభాకర్, భీమవరం ఆర్డిఓ కె. ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఎమ్మార్వో ఆర్. రాంబాబు, మున్సిపల్ కమిషనర్ కే రామచంద్ర రెడ్డి, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ ఎ. రాంబాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు వున్నారు.





## మొక్క నాటడం అంటే.. భవిష్యత్తును కాపాడటమే..!

### 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పచ్చదనం పెంపొందింపునకు జిల్లా కలెక్టర్ పిలుపు



**కడప, బ్యూరో చీఫ్ ఆగస్టు 14: నంది పత్రిక** మనం ఒక మొక్క నాటితే.. భావితరాలకు ఒక మంచి భవిష్యత్తును అందించినట్లేనని.. పచ్చదనం పెంపొందించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పిలుపునిచ్చారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం జిల్లా అటవీశాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తోపాటు జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా, జిల్లా అటవీ అధికారి రాజశేఖర్ బాబు, డిఆర్వో మల్లికార్జునుడు తదితరులు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన జీవనం, భావితరాలకు సురక్షితమైన పర్యావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించడాన్ని సామాజిక బాధ్యతగా స్వీకరించాలన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ఆదేశాల మేరకు ఒకరోజు ముందే జిల్లాలో పచ్చదనం పెంపొందించే కార్యక్రమాలను విస్తృతంగా చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి కార్యాలయం, ప్రతి ఇంటి ఆవరణలో వీలైనన్ని మొక్కలు నాటి, వాటిని సంరక్షించే బాధ్యతను కూడా స్వీకరించాలని కలెక్టర్ సూచించారు. కేవలం మొక్కలు నాటడంతో కార్యక్రమం పూర్తికాదని, వాటి పెరుగుదలకు అవసరమైన సంరక్షణ అందించినప్పుడే ఆశించిన ఫలితం సాధ్యమవుతుందన్నారు. పచ్చదనం పెరిగితే వాతావరణ సమతుల్యత మెరుగుపడటంతో పాటు కాలుష్యం తగ్గుతుందని, ప్రజలకు ఆరోగ్యకరమైన జీవన వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణను ప్రభుత్వం చేపట్టే కార్యక్రమంగా మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి బాధ్యతగా భావించాలని ఆయన కోరారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ ఛాంబర్లో.. జిల్లాలో అటవీ శాఖ ఆధ్వర్యంలో అందుబాటులో ఉన్న నర్సరీల వివరాలను పొందుపరచిన కరపత్రాలను జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. జేసీ డా. నిధిమీనా, డిఎఫ్ఓ రాజశేఖర్ బాబు, డిఆర్వో మల్లికార్జునుడు, సంబంధిత ఫారెస్టు రేంజ్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో నాగేశ్వరరావు, ఫారెస్ట్ అధికారులు, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శించుకున్న మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి దంపతులు



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 14 నంది పత్రిక** సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అహోబిల లక్ష్మీ నరసింహ స్వామి ని దర్శించుకున్నారు మాజీ ఎమ్మెల్సీ కర్నూల్ పార్లమెంట్ పరిశీలకులు గంగుల ప్రభాకర్ రెడ్డి సతీమణి గంగుల ఇందిరమ్మ శుక్రవారం నాడు ఆలయానికి చేరుకున్న వారికి ఆలయ ప్రధాన అర్చకులు కిడాంబి వేణుగోపాలన్ స్వాగతం పలికారు ఈ సందర్భంగా గంగుల ప్రభాకర్ రెడ్డి దంపతులు స్వామివారిని అమ్మవారిని దర్శించుకున్నారు ఆలయ ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ నరసింహారెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాసారి వెంకటేశ్వర్లు నాసారి లక్ష్మీ నరసింహ ప్రసాద్ వైకాపా సీనియర్ నాయకులు వైకాపా కార్యకర్తలు గంగుల అభిమానులు పాల్గొన్నారు.



## నేటి విద్యార్థులు దేశ భవిష్యత్తుకు మార్గదర్శకులు.

### దేశ ప్రగతిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 14 నంది పత్రిక** : విద్యార్థులు దేశ భవిష్యత్తుకు మార్గదర్శకులని .. దేశ ప్రగతిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ అన్నారు. పట్టణంలోని వైపీపీయం ఉన్నత పాఠశాల నుంచి వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులతో 100 మీటర్ల జాతీయ జెండాతో భారీ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఊపి ర్యాలీని ప్రారంభించి జాతీయ జెండాను పట్టుకొని ర్యాలీలో పాల్గొని దేశభక్తి జాతీయ ఐక్యతను చాటిచెప్పారు. జాతీయ జెండాతో సాగిన ఈ భారీ ర్యాలీ పట్టణంలో దేశభక్తి స్ఫూర్తిని నింపింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో దేశభక్తి, జాతీయ ఐక్యతా భావాలు మరింత పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు దేశ భవిష్యత్తుకు మార్గదర్శకులని, దేశ ప్రగతిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని "హర్ ఘర్ తిరంగా" స్ఫూర్తిని ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పిలుపునిచ్చారు. కాగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే అఖిలప్రియ తన నివాసంలో జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జ్యోతి రత్నకుమారి, ఎంపీడీవో నూర్జహాన్, కమిషనర్ కిషోర్ , శానిటరీ ఇన్స్పెక్టర్ బాలస్వామి, ఎంఈఓ శోభా వివేకావతి, మాజీ కౌన్సిలర్ హుస్సేన్ భాష, అపుస్మ డివిజన్ అధ్యక్షులు అమిర్ భాష, ఇమామ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



## 'నా జిల్లా - నా బాధ్యత' అనే భావనతో.. సమిష్టిగా ముందుకెళదాం..!

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

### జిల్లా ప్రజలకు 80వ స్వతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు



**కడప, బ్యూరో చీఫ్ ఆగస్టు 14 నంది పత్రిక:** 'నా జిల్లానా బాధ్యత' అనే భావనతో ప్రజలంతా భాగస్వాములై జిల్లాను అభివృద్ధిలో రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపేందుకు సంకల్పంతో సమిష్టిగా ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పిలుపునిచ్చారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని వైఎస్ఆర్ కడప జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మన ఐక్యతే మన బలమని, మన సమష్టి కృషే భావితరాలకు బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితంగా సాధించుకున్న స్వాతంత్ర్య స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ దేశ, రాష్ట్ర, జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని జిల్లాను అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, యువత, మహిళలు, రైతులు, విద్యార్థులు అన్ని వర్గాల ప్రజలు సమిష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు. "అభివృద్ధి అనేది ప్రభుత్వం ఒక్కటే సాధించేది కాదు.. ప్రజల భాగస్వామ్యంతోనే అది సంపూర్ణమవుతుంది. పచ్చదనం, పరిశుభ్రత, విద్య, వైద్యం, ఉపాధి, పారిశ్రామిక ప్రగతి, మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ తమ హక్కులతో పాటు బాధ్యతలను గుర్తించి సమాజ శ్రేయస్సు కోసం పనిచేయాలని సూచించారు. స్వాతంత్ర్య స్ఫూర్తితో 'నా జిల్లా - నా బాధ్యత' అనే భావనతో ప్రజలంతా భాగస్వాములై జిల్లాను అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు సంకల్పం తీసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

## రాహుల్ వ్యాఖ్యలపై విదేశాంగశాఖ సీరియస్

### మోడీ విదేశాంగ విధానంపై రాహుల్ ఎద్దేవా

### తీవ్రంగా తప్పు పట్టిన బిజెపి

ఇటలీ ప్రధాని జార్జియా మెలోనిపై రాహుల్ గాంధీ సహా కాంగ్రెస్ నాయకులు చేసిన విమర్శలపై కేంద్రం తీవ్రంగా స్పందించింది. ఈ అంశంపై విదేశాంగ మంత్రిత్వశాఖ ఒక ప్రకటన చేసింది. 'భారత్.. ఇటలీతో బలమైన సంబంధాలు కలిగి ఉందని, దీనిని మరింత బలోపేతం చేయడానికి కట్టుబడి ఉన్నామని పేర్కొంది. రెండు దేశాల మధ్య స్నేహం, ద్వైపాక్షిక సంబంధాలకు పరస్పర గౌరవం, అవగాహన ముఖ్యమని వెల్లడించింది. మరోవైపు, ప్రధాని నరేంద్ర మోదీ ప్రపంచ నాయకులను కౌగిలించుకోవడంపై విమర్శలు చేస్తూ, ప్రధాని విదేశాంగ విధాన నిర్వహణను ఎగతాళి చేసినందుకు రాహుల్ గాంధీపై బీజేపీ విరుచుకుపడింది. ఆ కాంగ్రెస్ ఎంపీ 'సంస్కారహీనమైన, అసభ్యకరమైన' భాషను ఉపయోగించారని, ప్రతిపక్ష నాయకుడి పదవి గౌరవాన్ని తగ్గించారని దుయ్యబట్టింది. ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో రాహుల్ గాంధీ, సీనియర్ నేత సందీప్ దీక్షిత్‌ను నకిలీ కౌగిలింత (ఓనీఙో ఊబీణ)తో పలకరించారు. ప్రధాని మోదీ విదేశీ నాయకులను కౌగిలించుకునే వైఖరిని ఎద్దేవా చేస్తూ రాహుల్ గాంధీ ఈ చర్యలు చేశారు. రాజనీతిని కేవలం ఒక నటనగా మోదీ తగ్గిస్తున్నారని రాహుల్ విమర్శించగా, మధ్యలో సందీప్ దీక్షిత్ ఇటలీ ప్రధాని జార్జియా మెలోని ప్రస్తావన తీసుకువచ్చారు. దానికి రాహుల్ కూడా సరదాగా స్పందించడం రాజకీయ దుమారానికి దారితీసింది.

## జగన్ పర్యటనలో హల్‌చల్.. వైసీపీ నేతలపై కేసులు

వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కర్నూలు పర్యటన సందర్భంగా నిబంధనలు ఉల్లంఘించి ఆందోళనలు చేపట్టిన పలువురు వైసీపీ నేతలు, కార్యకర్తలపై పోలీసులు కేసులు నమోదు చేశారు. వీరిలో నంద్యాల జిల్లా వైసీపీ అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి కూడా ఉన్నారు. కర్నూలు నాలుగో పట్టణ పోలీసులు ఈ మేరకు చర్యలు చేపట్టారు.

## సోషల్ మీడియా పోస్టులపై జాగ్రత్త

సోషల్‌మీడియాలో విభిన్నమైన అంశాలపై మాట్లాడే సమయంలో, పోస్టులు పెట్టేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తమ పార్టీ శ్రేణులకు జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దిశానిర్దేశర చేశారు. అనవసర విషయాలపై ఇష్టానుసారం భాషను ఉపయోగించడం మంచిది కాదన్నారు. ప్రసార మాధ్యమాలు, సోషల్‌మీడియాలో మాట్లాడే సమయంలో పార్టీ నేతలు, జన సైనికులు, వీర మహిళలు కచ్చితంగా పార్టీ నిర్దేశిరచిన మార్గదర్శకాలు పాటించాలని సూచించారు. వ్యక్తిగత విషయాలు, వ్యక్తిగత దూషణల జోలికి వెళ్లొద్దు. పార్టీల సిద్ధాంతాలు, మార్గదర్శకాలకు అనుగుణంగానే స్పందించాలి. ఏదైనా విషయంపై మాట్లాడే సమయంలో ఆవేశాలకు గురికావొద్దు. అసభ్య పదజాలాన్ని వాడొద్దు.

# స్వాతంత్ర్య దినోత్సవం -- స్వేచ్ఛను కాపాడటం మనందరి బాధ్యత

**-ఆగస్టు 15 -- స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా..**

**-'ప్రభుత్వ ఉపాధ్యాయురాలు ఇచ్చే సందేశం'**



భారతదేశ చరిత్రలో ఆగస్టు 15వ తేదీకి ఎంతో విశిష్టమైన స్థానం ఉంది. వందల సంవత్సరాల విదేశీ పాలన నుంచి భారతదేశానికి స్వాతంత్ర్యం లభించిన పవిత్రమైన రోజు ఇది. ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, పోరాటాలు, జైలు జీవితం, ప్రాణత్యాగాల ఫలితంగా 1947 ఆగస్టు 15న మన దేశం స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంది. అందుకే ప్రతి భారతీయుడికి ఈ రోజు గర్వించదగిన రోజు. స్వాతంత్ర్యం అంటే కేవలం విదేశీ పాలన నుంచి విముక్తి పొందడం మాత్రమే కాదు. ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన హక్కులను అనుభవిస్తూ, తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించడం కూడా నిజమైన స్వాతంత్ర్యానికి అర్థం. మన దేశం అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వంపై మాత్రమే ఆధారపడకుండా ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను గుర్తించాలి. ముఖ్యంగా నేటి యువత దేశ భవిష్యత్తును నిర్మించే శక్తిగా ఎదగాలి. విద్య, విజ్ఞానం, సాంకేతికత, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత వంటి అంశాలను జీవితంలో భాగం చేసుకోవాలి. విద్యార్థులు కేవలం ఉద్యోగం కోసం చదవకుండా, మంచి పౌరులుగా ఎదగడానికి విద్యను ఉపయోగించుకోవాలి. దేశం పట్ల గౌరవం, రాజ్యాంగం పట్ల విశ్వాసం, సమాజం పట్ల బాధ్యత ప్రతి విద్యార్థిలో పెంపొందాలి. ఉపాధ్యాయులుగా మనపై మరింత బాధ్యత ఉంది. తరగతి గదిలో పాఠ్యాంశాలను బోధించడంతో పాటు విద్యార్థుల్లో మానవతా విలువలు, దేశభక్తి, నైతికత, క్రమశిక్షణ, పర్యావరణ పరిరక్షణ, సమానత్వ భావనలను పెంపొందించాలి. నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలు, వైద్యులు, ఇంజినీర్లు, ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు. కాబట్టి వారికి అందించే విద్య దేశ భవిష్యత్తును ప్రభావితం చేస్తుంది. మనకు స్వాతంత్ర్యం సాధించి దశాబ్దాలు గడిచినా పేదరికం, నిరక్షరాస్యత, నిరుద్యోగం, సామాజిక అసమానతలు, పర్యావరణ కాలుష్యం వంటి సమస్యలు ఇంకా మన ముందున్నాయి. వీటిని అధిగమించడానికి ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా అవసరం. ప్రతి ఒక్కరూ తన పరిధిలో నిజాయితీగా పనిచేస్తేనే బలమైన, అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించగలం. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడం అంటే వారి చిత్రపటాలకు పూలమాలలు వేయడం మాత్రమే కాదు. వారు కలలు కన్న సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం, స్వేచ్ఛతో కూడిన భారతదేశాన్ని నిర్మించేందుకు మన వంతు కృషి చేయడం. కుల, మత, ప్రాంత, భాషా భేదాలకు అతీతంగా భారతీయులుగా ఐక్యంగా ముందుకు సాగాలి. ఈ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతి విద్యార్థి ఒక మంచి లక్ష్యాన్ని ఏర్పరుచుకోవాలి. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు దేశభక్తి, బాధ్యత, క్రమశిక్షణ విలువలను నేర్పాలి. ప్రతి ఉపాధ్యాయుడు ఉత్తమ పౌరులను తీర్చిదిద్దేందుకు కృషి చేయాలి. ప్రతి పౌరుడు తన హక్కులతో పాటు బాధ్యతలను గుర్తించి దేశ అభివృద్ధిలో భాగస్వామి కావాలి. "స్వాతంత్ర్యం మనకు లభించిన హక్కు మాత్రమే కాదు.. భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత కూడా."స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ, సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేసినప్పుడే మన స్వాతంత్ర్యానికి నిజమైన అర్థం చేకూరుతుంది.

**జై హింద్..!! జై భారత్..!!**

శ్రీదేవి ఓడపల్లి
ఎస్జీ టీచర్ (హెచ్ఎం)
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,
రామతీర్థం,
మండలం: నల్లబెల్లి,
వరంగల్ జిల్లా.

## రామాలయంలో తొలి శ్రావణ శుక్రవార పూజలు



మంగపేట మండలం కమలాపురంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో తొలి శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు కన్నులపండువగా నిర్వహించారు. శ్రావణ మాసం ప్రారంభం కావడంతో ఆలయంలో ఉదయం నుంచే ఆధ్యాత్మిక శోభ విలసిల్లింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వంశీఆచార్యులు పర్యవేక్షణలో మహిళలతో ప్రత్యేక సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని, నిష్టతో స్వామివారికి అర్చనలు చేసి, తమ సౌభాగ్యం, కుటుంబ క్షేమం కలగాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు చేశారు. కాగా ?భక్తులకు, పూజలో పాల్గొన్న మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేశారు. పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన మహిళలు, భక్తులు, ఆలయ నిర్వాహకులు పాల్గొన్నారు.

# 22వ వార్డులో శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గమ్మ బోనాల వేడుకలలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్స్ పెండం లక్ష్మీ రామానంద్



నర్సంపేట పట్టణంలోని 22వ వార్డులో కనకదుర్గమ్మ అమ్మవారి బోనాల జాతర స్థానిక కౌన్సిలర్ బాణాల ప్రసన్న శ్రీనివాస్ గార్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినదిఈ యొక్క బోనాల వేడుకలలో నర్సంపేట మున్సిపాలిటీ చైర్ పర్సన్ పెండెం లక్ష్మీ రామానంద్ గారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గౌరవ చైర్పర్సన్ మాట్లాడుతూ చిలువేరు వంశ ఇలా వేల్పు అయినా శ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి బోనాల జాతర నిర్వహించడం చాలా సంతోషకరమని ఇలా ప్రతి సంవత్సరం అమ్మవారిని స్థానిక ప్రజలు కొలిచి కొంగుబంగారంగా భావించాలని అలాగే నర్సంపేట పట్టణంలోని అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకోవడం జరిగినది కనకదుర్గమ్మ అమ్మవారి బోనాల వేడుకలు ఇదివరకు ఎప్పుడు చేయనంత ఘనంగా నిర్వహించడం చాలా సంతోషకరమని ఈ ప్రాంత ప్రజలకు గౌరవ శ్రీ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి గారి సహాయ సహకారాలతో అభివృద్ధి చేస్తామని మొట్టమొదటగా నర్సంపేటలో వెలసిన కనకదుర్గమ్మ అమ్మవారి దేవాలయం అభివృద్ధి పరచుటలో తమ వంతు కృషి చేస్తామని తెలియజేసినారూ ఈ వేడుకలలో చిలువేరి వంశసు ధలు చిలువేరు రజిని భారతి రమేష్ దంపతులు, చిలువేరు సాయి శ్రీనివాస్ దంపతులుచిలువేరు వంశస్తులందరూ పాల్గొన్నారు కనకదుర్గమ్మ కాలనీ ప్రముఖులు గండి గిరి, జనగాం వీర కుమార్,తాళ్ల పెల్లి శ్రీనివాస్ బలగాని వీరన్న, శ్రీ కోదండరామ ట్రేడర్స్ శ్రీకాంత్, నాగేల్లి రాజు, అనిల్ మహేంద్ర, రామగిరి రాజు గాధగోని కుమార్, సుంకర నేని నరసయ్య కొయ్యేడి కిరణ్ కుమార్, కక్కర్ల శ్రీధర్, గండి విజయ్ కుమార్, తూములఅ శోక్, పాలడుగులసాంబయ్యయువజన నాయకులు ఎస్ కే యూసుఫ్, బేరి బన్ను, మార్త సన్నీ, పాలడుగుల బబ్బులు, రామగిరి త్రిలేష్ తదితరులు పాల్గొన్నారు

# కేజీబీవీ విద్యాలయం ఆకస్మిక తనిఖీ



బయ్యారం మండలం జగ్గుతండ గ్రామపంచా యతిలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంను బయ్యారం ఎంపిడివో దీపిక ఆకస్మికంగా సందర్శించారు.అనంతరం పాఠశాల బాలికలతో ముచ్చటించారు. విద్యార్థినీలతో కలసి ఎంపిడివో క్యూ లైన్లో నిలుచుని మధ్యాహ్న భోజనం చేశారు. పాఠశాలలోని కిచెన్,స్టోర్ రూమ్‌లను తనిఖీ చేసి పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని,మెనూ తప్పక పాటించాలని,మెనూ ప్రకారం విద్యార్థులకు భోజన సదుపాయం కల్పించాలని, ఆహారం నాణ్యత సరిగా ఉండాలనీ అన్నారు.సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కస్తూరిబా ప్రిన్సిపాల్ ను ఆదేశించారు.ఈ కార్యక్ర మంలో సర్పంచ్ బొల్లి జయంతి,పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# పైలాన్ ప్రత్యేక కథనం ఈ నెల 16న ఆవిష్కరించనున్న ముఖ్యమంత్రి



రాష్ట్ర గ్రామీణ రవాణా రంగంలో సరికొత్త అధ్యాయానికి ములుగు జిల్లా వేదిక కానుంది. గ్రామాలు, మండల కేంద్రాలు, ప్రధాన రహదారుల మధ్య మెరుగైన అనుసంధానం కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న భారీ రహదారి అభివృద్ధి కార్యక్రమానికి ఈ నెల 16న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ములుగు నుంచి శ్రీకారం చుట్టనున్నారు. సుమారు రూ. 16,007 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఈ కార్యక్రమానికి గుర్తుగా ములుగు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పైలాన్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించనున్నారు.

**ములుగు నుంచి తొలి అడుగు, కొత్త అధ్యాయానికి నాంది**

రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో రవాణా వ్యవస్థను బలోపేతం చేసేందుకు తొలి దశలో 2,145 రహదారులను సుమారు 7,448 కిలోమీటర్ల మేర అభివృద్ధి చేయనున్నారు. గ్రామ పంచాయతీల నుంచి మండల కేంద్రాలకు, అక్కడి నుంచి ప్రధాన రహదారులకు నిరంతర అనుసంధానం కల్పించేలా ఈ ప్రణాళికను రూపొందించారు. గ్రామీణ రవాణా వ్యవస్థను సమూలంగా మార్చడంతో పాటు పల్లెల నుంచి పట్టణ ప్రాంతాల వరకు మెరుగైన రహదారి అనుసంధానం కల్పించాలనే దూరదృష్టితో ప్రభుత్వం బృహత్తర కార్యాచరణకు రూపకల్పన చేసింది. ప్రతి గ్రామాన్ని మండల కేంద్రంతో రెండు వరుసల రహదారితో, మండల కేంద్రాన్ని జిల్లా కేంద్రంతో నాలుగు వరుసల రహదారితో, జిల్లా కేంద్రాన్ని రాష్ట్ర కేంద్రంతో ఆరు వరుసల రహదారితో అనుసంధానించాలన్నది ప్రభుత్వ లక్ష్యం.

**రాష్ట్ర గ్రామీణ రహదారుల అభివృద్ధికి జిల్లా వేదిక**

పంచాయతీరాజ్ పరిధిలోని రహదారులను పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసేలా ప్రణాళిక రూపొందించారు. ప్రభుత్వం, బ్యాంకులు, నిర్మాణ సంస్థల భాగస్వామ్యంతో ఆర్థిక వనరులను సమకూర్చుకొని ఈ భారీ రహదారి కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో కార్యరూపంలోకి తీసుకురానున్నారు. మెరుగైన రహదారులు గ్రామీణ ప్రజల జీవన విధానంలో ప్రత్యక్ష మార్పు తీసుకురానున్నాయి. రైతులు తమ పంటలను మార్కెట్లకు సులభంగా తరలించుకోవడం, విద్యార్థులు విద్యాసంస్థలకు సౌకర్యవంతంగా చేరుకోవడం, అత్యవసర పరిస్థితుల్లో వైద్య సేవలు వేగంగా అందుకోవడం, ఉపాధి అవకాశాలు విస్తరించడం వంటి అనేక ప్రయోజనాలు కలుగనున్నాయి.

**రూ.16,007 కోట్ల భారీ ప్రణాళికకు 16న శ్రీకారం**

ముఖ్యంగా అటవీ, గిరిజన ప్రాంతాలు అధికంగా ఉన్న ములుగు వంటి జిల్లాలకు మెరుగైన రహదారి అనుసంధానం అభివృద్ధికి కీలకంగా మారనుంది. రహదారుల నిర్మాణాన్ని హైబ్రిడ్ యాన్యుటీ విధానంలో చేపట్టనున్నారు. నిర్మాణ వ్యయంలో ప్రభుత్వం, నిర్మాణ సంస్థలు భాగస్వామ్యం కానుండగా, పనులు పూర్తయిన అనంతరం కూడా నాణ్యతకు ప్రాధాన్యం ఇచ్చేలా దీర్ఘకాలిక నిర్వహణ విధానాన్ని అమలు చేయనున్నారు. నిర్మాణం పూర్తయిన తర్వాత 15 సంవత్సరాల పాటు సంబంధిత నిర్మాణ సంస్థలే రహదారుల నిర్వహణ బాధ్యతలు చేపట్టేలా ప్రణాళిక రూపొందించారు. దీంతో రహదారుల నిర్మాణంతో పాటు వాటి నాణ్యత, మన్నికకు కూడా భరోసా కలగనుంది. ఈ బృహత్తర రహదారి అభివృద్ధి కార్యక్రమానికి ములుగు జిల్లా వేదిక కావడం ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకుంది. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ప్రాతినిధ్యం వహిస్తున్న ములుగు నియోజకవర్గం నుంచే, ఆమె శాఖకు సంబంధించిన రాష్ట్రస్థాయి ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుండటం విశేషం. అటవీ, గిరిజన, ఏజెన్సీ ప్రాంతాలు అధికంగా ఉన్న ములుగు జిల్లాను ప్రారంభ వేదికగా ఎంపిక చేయడం ద్వారా మారుమూల ప్రాంతాల రహదారి అనుసంధానానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యం స్పష్టమవుతోంది. గ్రామీణ, గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి మెరుగైన రహదారులే కీలకమన్న లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ఈ మహత్తర కార్యక్రమం ములుగు నుంచే ప్రారంభం కావడం జిల్లాకు గర్వకారణంగా నిలవడంతో పాటు, ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి మరింత ఊతమివ్వనుంది.



నంది పత్రిక
శనివారం 15 - 08 -2026

# బిల్ట్ పునరుద్ధరణపై స్పష్టత ఇవ్వాలి



ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే అతిపెద్ద పరిశ్రమల్లో ఒకటైన ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురంలోని 'బిల్ట్' (ఏపీ రేయాన్స్) కర్మాగారాన్ని తక్షణమే పునరుద్ధరించాలని, ఈ విషయమై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయాన్ని వెల్లడించాలని బీఆర్టీయు ములుగు జిల్లా అధ్యక్షుడు షేక్ ఖుర్బాన్ అలీ డిమాండ్ చేశారు. ఈ నెల 16న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ములుగు జిల్లాకు విచ్చేస్తున్న నేపథ్యంలో బిల్ట్ కార్మికుల భవిష్యత్తుపై ప్రభుత్వం వెంటనే ఒక ప్రకటన చేయాలని ఆయన కోరారు.

**పోరాటాల చరిత్ర**

అసంపూర్తిగా మిగిలిన ప్రయత్నాలు పల్ప్ గుజ్జుకు డిమాండ్ లేదనే సాకుతో 2014 ఏప్రిల్ 5న బిల్ట్ యాజమాన్యం కంపెనీని మూసివేసిందని, దాంతో గత 12 సంవత్సరాలుగా కార్మికులు తీవ్ర ఆవేదన అనుభవిస్తున్నారని ఆయన తెలిపారు. నాటి నుంచి నేటి వరకు కార్మికులు నిరాహార దీక్షలు, రాస్తారోకోలు, ఇందిరాపార్కు వద్ద ధర్నాలు చేస్తూనే ఉన్నారని గుర్తుచేశారు. నాటి టీఆర్ఎస్ ప్రభుత్వం కర్మాగారాన్ని మూసివేయడానికి వీల్లేదని తేల్చిచెప్పడమే కాక, బొగ్గు, కలప, కరెంట్ రాయితీ కింద దాదాపు ?450 కోట్ల రాయితీలను ప్రకటించింది. అయితే అప్పుల రికవరీ కోసం పిన్వెస్ట్ సంస్థ (నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్) ను ఆశ్రయించడం వల్ల చట్టపరమైన చిక్కులు ఏర్పడ్డాయి. దీంతో కోర్టు ఆదేశాల మేరకు బిల్ట్ గ్రూప్‌నకు చెందిన మూడు కంపెనీల (కమలాపురం, యమునా నగర్, చౌద్వార్) ఆస్తులను వేలం వేసి బకాయిలు చెల్లించాలని తీర్పు రావడంతో పునరుద్ధరణ ప్రక్రియ నిలిచిపోయింది. కాగా గత ఎన్నికల సమయంలో ప్రస్తుత పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) బిల్ట్ కార్మికులకు అనేక హామీలు ఇచ్చారని, కంపెనీ పునరుద్ధరణను ఎన్నికల మేనిఫెస్టోలో సైతం చేర్చారని షేక్ ఖుర్బాన్ అలీ విమర్శించారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజుల్లోనే పిన్వెస్ట్ సంస్థ పాత కంపెనీని పునాదిరాళ్లతో సహా పెకిలించి నామరూపాలు లేకుండా చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాక "ఐటీసీ సంస్థతో చర్చలు జరుగుతున్నాయి, కొత్త కంపెనీ వస్తుంది" అని నమ్మబలికి ఉన్న కంపెనీని తొలగించారని, కానీ ఇప్పటివరకు దానిపై ఎలాంటి పురోగతి లేదని స్పష్టం చేశారు. అలాగే 1977లో అప్పటి ప్రభుత్వం పరిశ్రమ అభివృద్ధి కోసం కేటాయించిన భూములు, ప్రస్తుతం పిసా యాక్ట్, 1/70 చట్టాల నెపంతో కోర్టు వివాదాల్లో చిక్కుకున్నాయని తెలిపారు. మొత్తంగా 15,000 కుటుంబాలు ఈ కర్మాగారంపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నాయని, అజామ్ జాహి మిల్స్ తర్వాత బిల్ట్



కూడా మూతపడటంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో వేలాది కుటుంబాలు రోడ్డున పడ్డాయని వారు కన్నీటి పర్యంతమయ్యారు."మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ తీసుకుని, ముఖ్యమంత్రితో మాట్లాడాలి. అలాగే ప్రభుత్వం వెంటనే ఫిన్వెస్ట్ మరియు ఐటీసీ సంస్థల ప్రతినిధులతో ఉన్నత స్థాయి చర్చలు జరిపి, చట్టపరమైన చిక్కులను పరిష్కరించి బిల్ట్ కర్మాగారాన్ని పునరుద్ధరించాలని షేక్ ఖుర్బాన్ అలీ విజ్ఞప్తి చేశారు.



# పరకాలను అమరవీరుల జిల్లాగా ప్రకటించాలి



పరకాల నియోజకవర్గ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు డిమాండ్ చేశారు. ఈనెల 16న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరకాల పర్యటనకు రానున్న నేపథ్యంలో బీజేపీ పరకాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశానికి పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ అధ్యక్షత వహించారు. పరకాలను విద్యా కేంద్రంగా అభివృద్ధి చేయాలని, మెడికల్, ఇంజనీరింగ్, నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు చేయాలని కాళీ ప్రసాద్‌రావు కోరారు. ప్రస్తుతం ఉన్న పాలిటెక్నిక్ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా అప్‌గ్రేడ్ చేయాలని సూచించారు. 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తిస్థాయి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని, అవసరమైన వైద్య పరికరాలు, మౌలిక వసతులు, రక్త పరీక్షలకు అవసరమైన రీఏజెంట్లు సమకూర్చాలని డిమాండ్ చేశారు. నడికూడ మండలానికి ప్రభుత్వ ఆసుపత్రి, పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని, ప్రొఫెసర్ జయశంకర్ సార్ స్వగ్రామమైన అక్కంపేటను రెవెన్యూ గ్రామంగా ఏర్పాటు చేయాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన జిల్లాల విభజనలో పరకాలకు అన్యాయం జరిగిందని, పరకాలను జిల్లాగా ఏర్పాటు చేయాలని అన్నారు. పరకాల అభివృద్ధిపై రాజకీయాలకు అతీతంగా మేధావులు, వైద్యులు, వ్యాపారులు, విద్యావేత్తలు, ప్రజా సంఘాలు, విలేకరులతో సమావేశం నిర్వహించి సూచనలు తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని కోరారు. బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ సిరంగి సంతోష్‌కుమార్ మాట్లాడుతూ.. పరకాల చారిత్రక ప్రాధాన్యత, అమరవీరుల త్యాగాలను గుర్తించి పరకాలను అమరవీరుల జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. గతంలో రేవంత్‌రెడ్డి టీడీపీలో ఉన్న సమయంలో పరకాల జిల్లా సాధన కోసం జేఏసీ నాయకులు వినతిపత్రం అందజేసిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి హోదాలో పరకాల ప్రజల చిరకాల కోరికను నెరవేర్చాలని కోరారు. ఈ



సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు ఆర్.పి. జయంత్ లాల్, దేవునూరి మేఘనాథ్, పరకాల కౌన్సిలర్లు కుక్కల విజయ్, పూర్ణాచారి, ఆకుల శ్రీధర్, జిల్లా కోశాధికారి ఎర్ర రామన్న, రాష్ట్ర నాయకులు కాచం గురు ప్రసాద్, మండల అధ్యక్షులు ఎరుకల దివాకర్, కాసగాని రాజ్ కుమార్, ఉప్పుల శ్రీకాంత్ రెడ్డి, జాగీరపు రాంప్రసాద్, దేవరుప్పుల చంద్రమోహన్, లాదెల ప్రభాకర్, కొంగ రవి, పరకాల పట్టణ ఉపాధ్యక్షులు మిడిదొడ్డి నరేష్, ప్రధాన కార్యదర్శులు సంగా పురుషోత్తం, పాలకుర్తి తిరుపతి, దంచనాదుల కిరణ్, జిల్లా నాయకులు ఉడుత చిరంజీవి, దుబాసి కృష్ణ ప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్మన్ మార్త రాజభద్రయ్య, మాజీ కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య, బాసాని సోమరాజు, దంచనాదుల సత్యనారాయణ, మెంతుల సురేష్, వెలిశెట్టి శారద, బూత్ అధ్యక్షులు పిట్ట కిషోర్, ముత్యాల దేవేందర్, బొచ్చు నరేందర్, రంతు, ప్రదీప్ రెడ్డి, శ్రవణ్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ను పరామర్శించిన బి ఆర్ పి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బుర్రి సాగర్‌లి

బహుజన ఉద్యమ నాయకుడు, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ను బహుజన్ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బుర్రి సాగర్ పార్టీ నాయకులతో కలిసి పరామర్శించారు. గత 30 సంవత్సరాలుగా నర్సంపేట నియోజకవర్గంలో మలిదశ తెలంగాణ ఉద్యమం, బీసీ ఉద్యమం, బహుజన ఉద్యమంలో అనునిత్యం పోరాడే నాయకుడు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ అని అన్నారు. ఇటీవల కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరులో జరిగిన బీసీ మహాసభ ల కార్యక్రమంలో ప్రమాదవశాత్తు కాలు జారి



పడిపోవడంతో శ్రీనివాస్ కు తలకు మరియు కాలుకు గాయాలు కావడం జరిగిందని ఇలా జరగడం చాలా బాధాకరం అని అన్నారు. ఏది ఏమైనా డ్యాగల శ్రీనివాస్ తొందరగా కోలుకుని మళ్లీ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన్ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తనుగుల శ్రీకాంత్, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, బీసీ సంఘం జిల్లా కార్యదర్శి కానుగుల కుమారస్వామి, జినుకల యాకయ్య ముదిరాజ్, తనుగుల సుధాకర్, మారపెల్లి రాజు, గొర్రె రాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి మండలంలో జాతీయ జెండా ఎగురాలి

**-బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ నాగజ్యోతి**



స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ములుగు జిల్లాలోని అన్ని మండలాల్లో ఘనంగా వేడుకలు నిర్వహించాలని బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి పిలుపునిచ్చారు. కాగా ప్రతి మండలంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించాలని సూచించారు. ఐతే దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించాలన్నారు. అంతేకాక బీఆరెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ జెండాకు గౌరవం ఇవ్వాలని నాగజ్యోతి పిలుపునిచ్చారు.

# సొంత నిధులతో పల్లె దావాఖానా రూపురేఖలు మార్చిన సీహెచ్ఓ శ్రావణ్!

**-వైద్యం మాత్రమే కాదు... మౌలిక వసతుల్లోనూ ఆదర్శం 'డాక్టర్ కాదతడు నడిచే దేవుడు' అంటున్న ప్రజలు**



నర్సంపేట ద్వారకాపేట్ పల్లె దావకాన ప్రభుత్వ వైద్యం అంటే కొందరిలో ఉన్న పాత భావజాలాన్ని చెరిపేస్తూ, పల్లె దావాఖానాను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దారు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సి హెచ్ ఓ శ్రావణ్. ప్రభుత్వం కల్పించే వసతుల కంటే అదనంగా తన సొంత డబ్బులతో రోగులకు అవసరమైన సదుపాయాలను సమకూర్చి ప్రజాదరణ పొందుతున్నారు. నిత్యం ప్రజల మధ్యే ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న శ్రావణ్ చొరవపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆయన కేవలం వైద్యుడు మాత్రమే కాదు, మా గ్రామానికి వచ్చిన దేవుడు" అనిగ్రామస్థులుమురిసిపోతున్నారు. ఇలాంటి సేవానిరతి కలిగిన అధికారి తమ పల్లె దావాఖానాలో ఉండటం తమ అదృష్టమని కొనియాడుతున్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com